# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, డిసెంబరు 12, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --1

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 21

## MONDAY, THE 12th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- IX No. - 1**

**21 - Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఐదవ సమావేశము : ఏడవరోజు )

**సోమవారము, డిసెంబరు 12, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షములో ఉంచిన పత్రములు
4. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను)(సవరణ) బిల్లు

2. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు

3. 2005, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకలిగించు (సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినవి)

5. ప్రకటన

6. జీరో అవర్

7. సభా కార్యక్రమము

8. జీరో అవర్ (కొనసాగింపు)

9. సభా కార్యక్రమము

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

గ్రామీణ ప్రాంతాలు, పురపాలక ప్రాంతలలో ఆదర్శవంత సమగ్ర నోడల్ అభివృద్ధిని (ఇందిరమ్మ) గురించి

11. ప్రకటన

శాసనసభ్యులు శ్రీ ఆర్.రవీంద్రకుమార్ అరెస్టు, విడుదల గురించి

12. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

గ్రామీణ ప్రాంతాలు, పురపాలక ప్రాంతలలో ఆదర్శవంత సమగ్ర నోడల్ అభివృద్ధిని (ఇందిరమ్మ) గురించి

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud Garu and others regarding murder of Sri Srinivasa Rao, Budampadu, T.D.P. President at Guntur is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding negligent attitude of the Government in construction of tail pond and left canal lifts under Nagarjuna Sagar Project is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding non payment of salaries regularly to the contract lecturers working in Degree and Junior Colleges is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding regularization of the services of the contract lecturers, working in Government Degree and Junior Colleges by conducting special qualifying test is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding non-implementation of self employment schemes and non-filling up of vacancies in Government Departments resulting in agitation among the unemployed youth is disallowed and the last

6. Adjournment Motion given notice of by Sri P. Shashidhar Reddy Garu regarding illegal demolition of petty shops around Municipal office in Medak on Friday, the 9th December, 2005 is also disallowed.

We will go on to the Question hour. Question No. 4141

(INTERRUPTIONS FROM ALL OPPOSITION PARTIES)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు 'టి.డి.పి. నాయకుడు శ్రీ శీనివాసరావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి' 'ఎన్కౌంటర్ నరమేధం కాంగ్రెస్ ప్రభుత్వంలో తీరదా రక్తదాహం' అన్న ప్లకార్డులు ప్రదర్శించారు.)

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు 'ఎడమ కాలువ లిఫ్ట్ నిర్వహణ ప్రభుత్వం చేపట్టాలి' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు.)

( కాంట్రాక్టు ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి అన్న ప్లకార్డులను సి.పి.ఐ(ఎమ్) పార్టీ శాసనసభ్యులు ప్రదర్శించారు.)

( కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును క్రమబద్ధీకరించాలి అన్న ప్లకార్డులను సి.పి.ఐ పార్టీ శాసనసభ్యులు ప్రదర్శించారు.)

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, మమ్మల్ని అర్థం చేసుకోండి. మా పార్టీ వారు హత్యలకు గురౌతున్నారు.

MR. SPEAKER : We have the issue law and order listed under Rule 304. The Government will be directed to club both these. Now, please take your seats.

(INTERRUPTIONS)

Chada Venkat Reddy Garu and Nomula Narsimhaiah Garu, you know the procedure. You kindly follow that. The same applies to all the Members also. Today's agenda is heavy. There is Question hour, Short Notice Questions and matters posted under Rule 304 and Short Discussion. You have to cooperate with the Chair now. Otherwise, we cannot finish the agenda.

శ్రీపి. శశిధర్ రెడ్డి (మెదక్):- మునిసిపల్ అధికారులు చాలా దారుణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేస్తున్నారు.

(INTERRUPTIONS FROM SRI P.SHASHIDHAR REDDY)

MR. SPEAKER : You meet me in the Chambers. మీరు సంబంధిత మంత్రి గార్ని కలవండి. From now on, Question hour. Nothing else. Shashidhar Reddy Garu, will you please listen to me ? You meet the Minister. He will sort it out. Yes, take your seat now.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARSIMHAIAH AND SRI CHADA VENKAT REDDY)

Have you seen today's agenda? If you do not cooperate, it will be practically impossible to complete it.

శ్రీనోముల నర్సింహయ్య (నకిరేకల్) :- అధ్యక్షా,కాంట్రాక్టు ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలి. వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

(అంతరాయం)

MR. SPEAKER : In some form or the other, the Adjournment Motions are coming. We will find a way out even to this. Unless you cooperate, this is not possible.

శ్రీపి. శశిధర్ రెడ్డి :- మునిసిపల్ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా చాలా దారుణంగా కూల్చేస్తున్నారు.

MR. SPEAKER : I have already found a way out. You meet the concerned Minister. He will sort it out. Please take your seat now. Now question No.4141.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

Now, we are going into the Question hour only. I am cautioning the Members that the question hour has to be closed at a certain point of time. I have to close it by 10.45 a.m. దయచేసి కూర్చోండి. The entire House is involved in the Question hour. I have already found a way out for the Adjournment Motions.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY CONTINUED)

Now, that is enough. We have lost 8-9 minutes.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘన్‌పూర్):- ఎడమ కాలువ లిఫ్ట్ లను ప్రభుత్వం చేపట్టాలి.

(INTERRUPTIONS FROM DR. G. VIJAYA RAMA RAO)

MR. SPEAKER : I am telling you Dr. Vijaya Rama Rao Garu, as the matter cannot be discussed, you have to use the other options. You meet me in my Chambers. I will advise you as to what to do.

(INTERRUPTIONS)

There will be no reply from the Government because I have categorically disallowed all the Adjournment Motions. You meet me in my Chambers. We will sort it out. I cannot allow a Discussion. మీరు సమయాన్ని వృధా చేస్తే సభ్యులందరు సమయాన్ని కోల్పోతారు. మీరు చెప్పే అంశంపై I will work it out. These are all important matters. Please take your seats now. You will not be allowed. Narsimhaiah Garu, I am sorry.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి.

MR.SPEAKER : After Question hour, it is Zero Hour. In Zero Hour, you can raise it. You can mention it in the Zero Hour. Now, it cannot be allowed. Please take your seats. That is enough. Question No. 4141.

(INTERRUPTIONS FROM SRI P. SHASHIDHAR REDDY)

MR. SPEAKER : I am telling you Shashidhar Reddy Garu, you can meet the Minister. He will sort it out.

(INTERRUPTIONS FROM SRI P. SHASHIDHAR REDDY CONTINUED)

MR. SPEAKER : You can meet me in the Chambers.
ఉ.8.40

(INTERRUPTIONS FROM SRI P. SASIDHAR REDDY)

MR. SPEAKER: Will you listen to my advise?నేను మాట్లాడుతున్నప్పుడు మీరు వినాలి. Kindly advise him. In the tea break, I will call the concern Minister. Now, on the Question hour.

(INTERRUPTIONS FROM SRI P. SASIDHAR REDDY CONTINUED)

MR. SPEAKER : I have said I will call సంబంధిత మంత్రి గారిని పిలిచి మాట్లాడిస్తాను. . Please take your seats.

(INTERRUPTIONS STILL CONTINUED FROM SRI P. SASIDHAR REDDY)

MR. SPEAKER : What is this? We will take up under Rule 304. It is also listed. I will work it out. Please take your seat. TEL I cannot explain the way, the agenda is to be taken up.

(INTERRUPTIONS)

MR. SPEAKER : What do you want? I do not understand. . The issue will be taken up. It will be taken up. You meet me. I will tell you at what time it can be taken up. Now, we are in the Question hour.

(SRI P. SASIDHAR REDDY, HON'BLE MEMBER RESUMED HIS SEAT.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మూడనమ్మకాల పేరుతో దళితులపై అకృత్యాలు

ప్రశ్న నెం .51( 4141)

సర్వశ్రీ ఎమ్.ఏ. గఫూర్, నోముల నరసింహయ్య , పాటూరు రామయ్య, సున్నం రాజయ్య, జె.రంగారెడ్డి, టి. వీరభద్రం, ఎమ్. నరసింహ, కె. వెంకట నరసయ్య, కె. లక్ష్మణ మూర్తి – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ. గ్రామాలలో దళిత, వెనుకబడిన కులాల వారిని బాణామతి, చేతబడి చేస్తున్నారని నిందిస్తూ హింసిస్తున్న, హత్య చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అట్టి సంఘటనలు ఎన్ని జరిగాయి? వాటిని అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఇ. గ్రామీణ ప్రాంతాలలో మూఢ నమ్మకాలను రూపు మాపడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలేమిటి?

**హోం శాఖా మంత్రి గారు ( శ్రీ కె. జానారెడ్డి ):**

అ. లేదండీ.

ఆ. ఇప్పటి వరకు 75 కేసులు నమోదయ్యాయి. ఇందులో వారి కులాలతో సంబంధం లేకుండా వ్యక్తులను హత్య చేయడం జరిగింది. నిందితులపై వెంటనే కేసులను నమోదు చేయడం ద్వారా వార్తా పత్రికలు, రేడియో, టి.వి. కార్యక్రమాలలో విస్తృతమైన ప్రచారం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ఈ మూఢ నమ్మకాలను రూపుమాపడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది.

ఇ. జిల్లాలలో, నిరక్షరాస్యులను, పేదవారిని చైతన్య పరచడానికి గాను గ్రామ అవగాహన సమావేశాలు, గోడల మీద వ్రాతలు, పాఠశాలలో మ్యాజిక్ షోలు, గ్రామాలలో మైత్రి సదస్సులు, బ్లడ్ క్యాంపులు, ఐ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా యూనిట్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

...........

( ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీకి సంబంధించిన సభ్యులందరూ నిలబడి సభకు అంతరాయం కల్పించారు. )

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : సంబంధిత మంత్రి గారిని పిలిపించి మాట్లాడిస్తాను. గఫూర్ గారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూల్): అధ్యక్షా, the House is not in Order.

MR. SPEAKER : I will bring it to Order. One moment Gaffoor Sab. Kindly take your seat. I have already made it clear. Your issue will also be taken up.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఎజెండాలో ఉంది. మీరు సీట్లలో కూర్చోండి. ఈ విధంగా చేస్తే ఏవీ రావు. ఆల్‌రెడీ మీరు ఇచ్చిన 304 నోటీసు ఉంది. దానిని టేకప్ చేస్తామని చెబుతున్నాను కదా? దయచేసి టేక్ యువర్ సీట్. మీరు ఒక ఇష్యూ లేవనెత్తారు. అది ఎజెండాలో ఉంది. దానిని టేకప్ చేద్దామని చెబుతున్నాను కదా? టేక్ యువర్ సీట్.

(ప్రధాన ప్రతి పక్షం తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వశ్రీ ఇ. దయాకర రావు, డి. నరేంద్ర కుమార్, శ్రీ డి. ఉమామహేశ్వర రావు, జి. సాయన్న, శ్రీమతి ఎల్. లలిత కుమారి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి బైఠాయించారు. సభకు అంతరాయం కలిగించారు. )

You cannot insist like that. మీరు 304 ఇచ్చారు. ఇస్తామని చెప్పాను. It will be taken up. There cannot be anything more than that. Kindly take your seats. You cannot get on like that. We will take up under Rule 304. Please take your seats.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY CONTINUED)

I have told him and I am telling you also. What is this? Dayakar Rao Garu, I have already told the Minister. Please take your seats. This is not proper. It is applicable to both. Nothing goes on record.

I have already told the Minister and I am telling you also. Please take your seats now. What is that you want ?

(INTERRUPTIONS CONTINUED)

మైకు లేదు. ఎవరు మాట్లాడినా రికార్డులోకి పోవు.

( అంతరాయం )

I am telling both the sides. I have already made it very clear. Now, please take your seats. Nothing goes on record. You cannot dictate to the Chair like this. If you do not want to take up the business, then I cannot do anything. What is that you are insisting for? You want a Short Discussion or what? Please take your seats. Yes, Gaffoor Sahab.

SRI T. DEVENDER GOUD (MEDCHAL): Being a Minister, he cannot provocate.

మిస్టర్ స్పీకర్ : మైకు లేదు ఎవరి మాట్లాడినా రికార్డులోకి పోవు .

( పోడియం నుండి వెళ్లి సభ్యులు తమ సీట్లలో కూర్చున్నారు. )

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, ఈ ఉద్రిక్తతను చూస్తే శాంతి భద్రతలకు బైట ఏమో గానీ ఇక్కడ శాంతి భద్రతల పరిస్థితి కాపాడవలసిన పరిస్థితి వచ్చేట్లుగా ఉంది.

ఉ.8.50

అధ్యక్షా, బాణామతి, చేతబడి వీటికి సంబంధించి ప్రభుత్వం ఆన్సర్ చూస్తే దళితుల మీద ప్రభుత్వానికి గల యాటిట్యూడ్ ఏరకంగా ఉందో తెలుస్తోంది. బలహీన వర్గాల వాళ్లను సజీవంగా దహిస్తున్నారు, లేదా కొంత మంది పండ్లు ఊడకొడుతున్నారు, కొంత మందిని కట్టివేసి కాలుస్తున్నారు, కొంతమందిని చాలా చిత్ర హింసలు పెడుతున్నారు అనేది పత్రికలు అన్నిటిలో చూస్తున్నాము. ప్రభుత్వ ఆన్సర్‌లో సీయిరియస్‌నెస్ లేదు. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో 75 కేసులు జరిగాయి అని చెబితే అవమానం కాదా? హైటెక్ యుగంలో ఉన్నాము. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఎన్నో జరిగాయి, నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమంటే భూస్వామ్య సంస్కృతి యొక్క అవశేషం . ఇది నివారించడం ప్రభుత్వం, సమాజం మొత్తం యొక్క బాధ్యత. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది. ఇప్పుడు ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ అంటున్నారు. ఇది , చేప్పేదే, చేసేదే కానీ ఆచరణ అయితే కనబడడం లేదు. ఈ నాడు టీ.వీ.ల్లో అడ్వర్‌టైజ్‌మెంటు, టి.వి.ల్లో నాగాస్త్రం, నాగమ్మ, మూఢ నమ్మకాలు, క్షుద్ర నమ్మకాలన్ని పెంచేటటువంటి టీవీ సీరియల్స్ కోకొల్లలుగా వస్తున్నాయి. ఆటీవి చానల్సు ఆ నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇటువంటి నమ్మకాలు సమాజంలో పెంచేటటువంటి ప్రయత్నం, ఒకవైపు జరుగుతున్నప్పుడు ఆ నమ్మకానికి బలైపోతున్నవాళ్లు దళితులు, బలహీనవర్గాలైనప్పుడు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే ఎట్లా? ఎన్ని కేసులు మీరు పెట్టినారు, ఎంతమందిని అరెస్టు చేసినారు. ఎంతమందిని శిక్షించినారు? పోలీసులు పెద్ద మనుష్యులు అవుతున్నారు, పంచాయితీ చేస్తున్నారు, గ్రామాల్లో ఇటువంటి క్రూరత్వం జరిగిన తరువాత అన్నీ కమ్యునిటిస్‌ను కూర్చొబెట్టి పోలీసులు పంచాయితీ చేసి నష్టపరిహారం కట్టిస్తున్నా రు. ఏమి న్యాయం ఇది, ప్రభుత్వం సీరియస్‌గా వుండి ఎంతమందిని అరెస్టు చేసినారు. ఎంతమందిని శిక్షించినారు? అరెస్టు చేయడమే కాదు కేసులు వీగిపోయేటట్లు చేస్తున్నారు.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రేడియోలు, టి.వి.ల ద్వారా వీటిని ప్రచారం చేసి కంట్రోల్ చేస్తామని చెబుతున్నారు. వీటిని చూసిన తరువాతనే గ్రామాల్లో ఎక్కువ అవుతున్నాయి. టీవీలో ఇటువంటి సీరియల్స్ చూస్తే అప్పటివరకు నమ్మకంలేని అటువంటి వాళ్లకి నమ్మకం కల్గేటటువంటి విధంగా ఆరకమైన సీరియల్స్ నమ్మకాలు ప్రకటలు రావడం అనేది జరిగితే వీటివల్ల ఉపయోగం లేదు. అలాంటవన్నీ బ్యాన్ చేస్తే చాలా వరకు కంట్రోల్ కావాడానికి అవకాశం వుంటుంది. ప్రత్యేకంగా డివిజన్ స్థాయిలో ఏదో ఒక కమిటి దీనికి ప్రత్యేకంగా ఉండాలి. ఇటువంటివి జరిగినప్పుడు వెంటనే స్పందించి వాళ్ల మీద చట్టవరపమైన చర్యలు తీసుకున్నట్లయితే మరొకమారు గ్రామాల్లో జరగడానికి అవకాశం ఉండదు. ఆ విధంగా చర్య తీసుకోవడంవల్లన దీనిపైన అదుపుచేయడం జరుగుతుంది. మామూలుగా పైపైన ప్రచారం చేస్తే జరగదు, ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం .నరసింహ (ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 75 కేసులు పెట్టడం జరిగిందని చెప్పారు. ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా 200 గ్రామాల్లో దళితులపైన, బలహీనవర్గాలపైన బాణామతి పేరుపైన దాడులు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైటక్ సిటికి దగ్గరలో ఉన్నటువంటి రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికి 20 గ్రామాల్లో దాడులు జరిగాయి. ప్రత్యేకంగా జనవిజ్ఞాన వేదిక, ప్రజానాట్యమండలి కళాకారులు కొంత ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి మాస్ ఎవేర్‌నెస్ తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నిరక్షరాస్యత వల్ల మానసుసికంగాను ఆర్థికంగా చితికిపోయారు. కాబట్టి ఖచ్చితంగా ప్రతి ఒక్క మండల హెడ్‌క్వార్టరులో మానిసిక డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రతి మండలానికి ఉపాధ్యాయులు, స్వచ్ఛంధ సంస్థలతో కమిటి వేసి గ్రామాల్లో కూడా కళాజాతరలతో ప్రజలను చైతన్యవంతం చేయవలసిన అవసరం వున్నది. గ్రామాల్లో ఇప్పటికి కొంతమంది పెత్తందారులు ప్రజల మధ్య చీలికలు తెచ్చి బాణమతి పేరిట దళుతులపైన దాడులు చేస్తున్నారు. ఉదాహరణకు చేవెళ నియోజకవర్గంలో మీర్జాగుడా గ్రామంలో భయానక వాతావరణ సృష్టిస్తున్నారు. ఇప్పటికే 75 గ్రామాల్లో ఆ రకంగా చేయడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకొని పోలీసులు చిత్తశుద్ధితోటి ఎవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం వుందని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, 2004-05సంవత్సరంలో 75 కేసులు రిపోర్టు అయినాయి. ఎస్.సి.లు 22 మంది మీద, ఎస్.టిలు 22 మంది మీద, బిసిలు మీద 62 మంది మీద ఇతరులు 7 , 113 మంది మీద నిందుతులుగా కేసులు నమోదు చేయబడ్డాయి. హత్యలు కాని అత్యాచారలు కానీ జరిగాయి అందులో 175 మంది ఎస్.సిలు, 123 మంది ఎస్.టి.లు, 428 బిసిలు, 8 మంది ఇతరులు, వీళ్లు ఎక్యూజ్డు. అంటే సుమారు 734 మంది వీళ్లు నిందుతులుగా పేర్కొన్నారు. దీంట్లో అన్ని కులాలు ఉన్నాయి, ఆ కులం, ఈ కులం అనే సమస్య లేకుండా పరిస్థితి జరుగుతున్నది. ఈ సంవత్సరం 2005లో 17 మంది హత్యకావింపబడ్డారు. గతంలో 61 మంది ఎస్.సి.లు, 51 మంది ఎస్.టి.లు 184 మంది బిసిలు, 13 మంది ఇతరులు ఉన్నారు. అదేవిధంగా అన్ని సంవత్సరాలయొక్క డేటా ఉన్నది. ఈ మూఢ నమ్మకాలలో మూర్ఖత్వం అనేదాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తుంది. కఠినంగా శిక్షించి దాంట్లో ఆ కులం ఈ కులం అనే సమస్య లేకుండా ఏ కులమైనా సరే ఇటువంటి దానికి పాల్పడకుండా వారిని వెంటనే అరెస్టు చేస్తున్నాము. ఏ మాత్రం టైమ్ లేకుండా సమాచారం వస్తే పోలీసు వాళ్లు ముందు జాగ్రర్తగా అరెస్టు చేస్తున్నారు.కౌన్సిలింగ్ చేస్తున్నారు. దానితోబాటు ప్రజలందరికి అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతోటు గోడల మీద వ్రాతలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియచేయడం వివిధ రకాలుగా తెలియచేస్తున్నాము. వాళ్ల నిరక్షరాస్యత పేదతనంతోబాటు అవగాహనలేక అక్కడక్కడ జరుగుతున్నటువంటి సంఘటనల మీద చట్ట పరంగా తీవ్రంగా చర్యతీసుకుంటున్నాము. ఇంకొక ప్రక్క సభ్యులు సూచించినట్లుగా కళాజాతర, ఇతర పద్ధతుల ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాము. ఆ కులం, ఈ కులం అనేది ప్రత్యేకం లేకుండా అందరిని కఠినంగా శిక్షిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెదవుల సానుభూతి సరైనదికాదు. ప్రభుత్వం పెదవుల సానుభూతి చూపిస్తే ఇక ఎవరండీ , తల్లికి విషం పెట్టినట్లు కాకుంటే, మీకు 42 సూచనలు 832 పిటీషన్సు జస్టిస్ పున్నయ్య కమీషన్ ఇస్తే 105 నుంచి 160 జిఒలు ఇచ్చారు. ప్రత్యేకంగా 105 జిఒలు ఒకసారి మీరు తెప్పించుకొని చూడండి. దాంట్లో ఏమి ఉన్నదో, ప్రతి మండలానికి సంబంధించిన ఎంఆర్ఒ, ఎస్.ఐ. ఆ మండలంలో తిరగాలి. ఈ రకమైన అభిప్రాయం వుంటే దానిని పసిగట్టి తగిన విధంగా వ్యవహరించాలి. ఇందులో ప్రతి ఒక్కరు చెప్పినారు మూఢ నమ్మకాలు బాణామతి, పోతురాజు, మరొకటి అన్నిటి మీద చర్య తీసుతోవాలి. ఈ విధమైన రిపోర్టు కలెక్టరుకు పంపాలి, కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలి. ప్రభుత్వం కంటిన్యూస్ ప్రాసెస్ కదండి, మీకు ముందర వున్న ప్రభుత్వం కమీషన్ వేసింది. జి.ఒ.లు మీరు వచ్చే ముందు వచ్చాయి. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలు పట్టకపోతే, మీ పోలీసులు ఎందకండీ, నెలకు 5 పైసలు జీతం తక్కువ ఇస్తే వారు తీసుకుంటారా?
ఉ.9.00

జి.ఓ.106 చాలా క్లియర్ కట్‌గా ఉన్నది. సాంఘిక దురాచారాలను, దారిద్ర్య నిర్మూలనకు కృషిచేయాలని, నిజాయితీగా పనిచేసే దళిత కులాలకు ప్రోత్సాహకాలు ఇచ్చి పనిచేయించాలని ఉన్నది. మంత్రిగారు చెబుతున్నారు. నల్గొండ జిల్లా, చింతపలిలోని నసర్లపల్లిలో చంద్రకళ అనే ఒక దళిత మహిళను సెప్టెంబర్ నెలలో వివస్త్రనుచేసి తిప్పారు. అక్టోబర్ నెలలో మార్యాపురానికి సంబంధించిన రాజమ్మను అమానుషంగా చేశారు. మేము అడిగేది ఒక్కటే. దళితులు, వెనుకబడిన వర్గాలవారే నేరస్తులుగా మరియు చంపబడినవారుగా ఉన్నారు. ఇదెవరో చేసింది కాదు. ఇది భూస్వామిక సంస్కృతి, కిరాతకమైన సంస్కృతి. అందుకనే తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే జస్టిస్ పున్నయ్యగారు ఈ విషయాలను పరిశీలించి సూచనలు ఇస్తే ప్రభుత్వం జి.ఓ. ఇచ్చింది. ఆవిధంగా జి.ఓ.లు ఇచ్చిన ప్రభుత్వానికే స్పృహ లేకపోతే ఎవరికి ఉంటుంది? డాక్టర్ అంబేద్కర్ చెప్పారు, "మేకలను బలిస్తారు, పెద్దపులులను బలివ్వరు." పెత్తందారీవర్గాలే ఈ పెద్దపులులు. కిరాతకమైన పెత్తందారీవర్గాలు ఈ రాష్ట్రాన్ని విభజించి పాలిస్తున్నాయి. అందుకే దళితులు నాశనమవుతున్నారు. దళితులు కేసులలో చిక్కుతున్నారు. ఈ ప్రశ్నపై పోలీసు, సాంఘిక సంక్షేమశాఖకు కంబైన్డ్ రెస్పాన్సిబిలిటి ఉన్నది. బాధ్యతారహితంగా ఉన్నది ప్రభుత్వం అవుతుందా?

శ్రీ కె. జానారెడ్డి: పోలీస్‌వారు విజట్ చేస్తూనే ఉన్నారు. ప్రతిరోజు విజిట్స్ జరుగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా ఇటువంటి దురాగతాలను అరికట్టేందుకై ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడనుండైనా ఇన్ఫర్మేషన్ వస్తే అక్కడకు ఇమ్మీడియెట్‌గా వెళ్లటం, సమాచారాన్ని సేకరించటం జరుగుతోంది. అందువలననే గత కొన్ని సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం ఇటువంటి సంఘటనలు తక్కువగా నమోదయ్యాయి. 2001లో 21, 2002లో 19, 2003లో 21, 2004లో 21 హత్యలు జరుగగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 17 సంఘటనలు మాత్రమే జరిగాయి. విజిట్స్, పోలీసింగ్ ఎక్కువ చేయటంవలననే దీనిని కొంతవరకు తగ్గించగలిగాము. అదేవిధంగా సభ్యులు సూచించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని పోలీసుల విజిటింగ్ ఎక్కువ చేయించటం, సమాచారం సేకరించటం, గతంలో ఇచ్చిన జి.ఓ.లను సక్రమంగా అమలుచేయించటంవంటి ప్రయత్నాలను చేస్తాము.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, జి.ఓ.లు అమలుచేసే బాధ్యత ఎవరిది? మంత్రిగారు సంవత్సరాలవారీగా హత్యల వివరాలను తెలియచేశారు. 2001 నుండి నేటివరకు హత్యానేరంపై ఎంతమంది శిక్షింపబడ్డారు? అరెస్ట్‌చేయటం వేరు, శిక్షించబడటం వేరు. పోలీసులు పెద్దమనుష్యులై కాంప్రమైజ్ చేస్తున్నారు. కనుకనే శిక్షలు పడటంలేదు. ఎన్ని కేసులలో ఎంతమందిని శిక్షించారో వివరాలను తెలియచేయాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఆ డేటా ఇమ్మీడియెట్‌గా నావద్ద లేదు. ఎంతమందికి శిక్షలు పడినాయి, ఎన్ని కేసులు కొట్టివేయబడినాయనే విషయం తెలియచేస్తాను. ఇటువంటి కేసుల్లో దోషులకు శిక్షపడేందుకై సాక్షులకు అవగాహనా సదస్సులు

ఏర్పాటుచేస్తున్నాము. సాక్షులను సక్రమంగా ట్రైనప్‌చేసి, భయపడేటువంటి సాక్షులకు రక్షణ కల్పించి కోర్టులలో hostile కాకుండా ఉండటానికి ప్రయత్నం చేస్తున్నాము.

MR. SPEAKER: Question No. 4034 is postponed at the request of the member. Now, Question No.4199, Minister for Information & Public Relations.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రొటెస్ట్ చేయనీయండి.

మిస్టర్ స్పీకర్: మీరడిగిన ఇన్ఫర్మేషన్ వారి వద్ద వెంటనే లేదు కనుక లేదని చెప్పారు. Do you want to register your protest?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రభుత్వం పెదవి విప్పకపోతే నోరు మూసుకుని ఉండమంటారా? 105, 106 జి.ఓ.లు మాత్రమే కాదు. జి.ఓ. 108 ప్రకారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్.పి.లు హత్యాచారాలు జరిగే ఏరియాస్‌ను ఫోర్‌కాస్ట్‌చేసి ఖచ్చితంగా ప్రతి మాసంలో సమీక్షించాలి. డి.ఎస్.పి., ఆర్.డి.ఓ.లను ఆయా ప్రాంతాల్లో విజిట్‌చేయించాలి. అందుకొరకు అవసరమైన చర్యలు తీసుకుంటారా, లేదా? ఎప్పటిలోగా అమలుచేస్తారు? జి.ఓ.106కు సంబంధించి ఎమ్.ఆర్.ఓ., ఎస్సైలను మండలాలవారీగా తిప్పుతారా, లేదా? ఎస్సైలకు భయం ఉంటే ఎమ్.ఆర్.ఓ., పంచాయితీరాజ్‌వారిని తోలండి. అది చేస్తారా, లేదా? చేయకపోతే అప్పుడు నేను ప్రొటెస్ట్ చేస్తాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినవన్నీ ఇప్పటికే జరుగుతున్నాయి. ఆయా కార్యక్రమాలను ఇంకా ముమ్మరంగా జరపటానికి ప్రయత్నిస్తాము.

మిస్టర్ స్పీకర్: క్వ.నెం.52(4034-Q)వాయిదా వేస్తున్నాను.

## సమాచార హక్కును అమలు చేయుట

ప్రశ్న నెం.53 (4199)

శ్రీ కె. రాములు – గౌరవనీయులైన సమాచార, పౌరసంబంధాలశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) సమాచార హక్కును సమర్థవంతంగా అమలుపర్చేందుకు రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతున్నదా?

ఆ) లేనట్లయితే, ఎప్పటిలోగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది?

**సమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి (మహ్మద్ అలీ షబ్బీర్) :**

అ) అవునండీ. Right to Information Act, 2005 అనే యాక్ట్ జూన్ 24, 2005 నుండి అమలులోకి వచ్చింది. అదేవిధంగా సెప్టెంబర్ 23, 2005లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్ అపాయింట్‌మెంట్ జరిగింది. అక్టోబర్ 12నుండి ఇది ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయటం జరుగుతోంది. అలాగే మన రాష్ట్రంలో వైట్ పేపర్‌మీద అప్లికేషన్ ఇస్తే దానికి సమాచారం ఇచ్చే హక్కు కూడా ఏర్పాటుచేసుకున్నాము. ఈ యాక్ట్ భారతదేశంలో ఒక్క జమ్ము అండ్ కాశ్మీర్‌లోతప్ప అన్ని రాష్ట్రాలలో అమలులోకి వచ్చింది. మన రాష్ట్రానికి వస్తే విలేజ్ లెవెల్లో ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇన్ఫర్మేషన్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాము.

మండల లెవెల్లో కేవలం రూ.5 ఇస్తే ప్రభుత్వం మనకు కావలసిన ఇన్ఫర్మేషన్ ఇస్తుంది. అదే డివిజన్, జిల్లా మరియు స్టేట్ లెవెల్లో రూ.10తో అప్లికేషన్ ఒకటి పెట్టుకోవాలి. అదేవిధంగా below the poverty line ఉన్నవారికి ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇన్ఫర్మేషన్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాము. ఈ ఇన్ఫర్మేషన్ 30 రోజుల లోపల అధికారి ఇవ్వాలి. ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోతే లేక ఆ సమాచారం సరిగా లేకపోతే అప్పీలు చేసుకునే అధికారం ఇచ్చాము. ఈ రాష్ట్రంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్, ముగ్గురు సభ్యులను Hon'ble Governorగారు అపాయింట్‌చేశారు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, శ్రీమతి సోనియాగాంధీగారి అధ్యక్షతన నడుస్తోన్న యు.పి.ఎ. గవర్నమెంట్ సమాచార హక్కును తీసుకువచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. అదేవిధంగా మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌ను అమలుచేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారిని, షబ్బీర్ అలీగారిని అభినందిస్తున్నాను. విలేజ్ లెవెల్లో దీనిపై ప్రచారం ఇంతవరకు పూర్తిగా జరగలేదు. కనుక సామాన్యుడు ఇన్ఫర్మేషన్ తీసుకోగలిగే స్థితి ఇంకా రాలేదని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. అన్ని స్కూల్స్ మరియు కాలేజెస్‌లోనేకాక ఎన్.జి.ఓ.లద్వారా కూడా సమాచారాన్ని పొందటానికి ఈవిధమైన హక్కు ఉన్నదనే ప్రచారం ఎక్కువ కావాలి. ప్రస్తుతం నిర్ణయించిన ఫీజును ఎబాలిష్‌చేసి లేక తగ్గించి 30 రోజుల్లో సమాచారం అందచేసేట్లు చూస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ సమాచార హక్కును తీసుకురావాలని చాలా సంవత్సరాలనుండి ప్రయత్నిస్తున్నప్పటికీ దీనిని గతంలోవారు తీసుకురాలేకపోయారు. ఎన్నో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ హక్కును తీసుకువస్తామన్నారు. అన్ని అవరోధాలను అధిగమించి ఈ ప్రభుత్వం ఈ హక్కును సాధించింది కనుక దీనిని స్ట్రిక్ట్‌గా ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ఈ రైట్ టు ఇన్ఫర్మేషన్ బిల్ అనేది అత్యంత ప్రధానమైనది. అక్టోబర్ 12వ తేదీనుండి దేశవ్యాప్తంగా అమలుజరుగుతున్నదని మంత్రిగారు చెప్పారు. అయితే గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో దీనికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేయలేకపోవటం జరుగుతున్నది. దీనికి సంబంధిత అధికారులు ఎవరు, బాధ్యత ఎవరు వహిస్తారు, ఎవరికి అప్లికేషన్ ఇవ్వాలివంటి విషయాలు గ్రామస్థాయిలో, జిల్లా స్థాయిలలో ఉన్న ప్రజానీకానికి తెలియటంలేదు. ఎవరిని అడిగి సమాచారం తీసుకోవాలనేదానిపై క్రింది స్థాయిలో ప్రజలకు తెలియచేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఉ.9.10

అధ్యక్షా, దానికి కావలసిన అధికారుల్ని ఇంకా డిసిగ్నేట్ చేయాల్సిన అవసరముంది. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి గారు చెప్పారు కాని ఈవాల్టికి కూడా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఎవరెవరికి ఈ అధికారాల్ని అప్పజెప్పారన్న విషయం ఇంకా సరిగా తెలియదు. కాబట్టి క్రింది స్థాయిలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన ఆ వివరాలన్ని చెప్పాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, ఎ న్ డి ఎ గవర్నమెంటులోనే అప్పటి పరిస్థితులను అంచనా వేసుకొని రైట్ టు ఇన్‌ఫర్మేషన్ చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నాలు చేశారు. అయితే ఇప్పటికైనా ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. చాలా సంతోషం. అయితే ఈ చట్టం వచ్చి కొన్ని నెలలైంది. రాష్ట్ర స్థాయిలో కమీషనర్లను అపాయింట్ చేసినప్పటికీ ఇంకా జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో అసిస్టెంట్ కమీషనర్లను కాని, పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్లను అపాయింట్ చేసి దానికి పూర్తి స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

ఇంకా కల్పించారా లేదా అన్నది ఇ ంకా తెలియవలసివుంది. పూర్తి స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించినట్లయితేనే దానినుంచి ప్రయోజనాలు కలిగే అవకాశముంటుంది. ఆ విధంగా కల్పించారా లేదా అనేది ఒకటి. రెండవది..... ఈ చట్టానికి సంబంధించి వున్న ప్రొవిజన్స్‌ను కూడా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనేఅనుమానాలున్నాయి.ఎందుకంటే ఫైల్స్‌కు సంబంధించిన ఇండివిడ్యువల్ నోటింగ్స్ కూడా పెట్టాలని ప్రొవిజన్ వున్నప్పటికి దానిని పెట్టకుండా రూల్స్‌ను అమెండ్ చేస్తున్నట్లు పేపర్లలో పబ్లిసిటీ వచ్చింది. ఆ విధంగా చేయాలంటే పార్లమెంటులో చట్టాన్ని అమెండ్ చేయాల్సివుంటుంది కాని రూల్స్‌ను అమెండ్ చేయకూడదు. ఆ విధంగా రూల్స్‌ను అమెండ్ చేయడం వల్ల ఈ చట్టం వల్ల ఆశించిన ప్రయోజనాలు నెరవేరకుండా డైల్యూట్ అయ్యే అవకాశముంది. దానివల్ల ఉపయోగం వుండదు కాబట్టి ఇది ఎంతవరకు నిజమని, ఈ విషయంలో రాష్ట్రానికి కేంద్రం నుండి ఏమైనా సమాచారం వుంటే తెలపాలని, రాష్ట్రం కూడా కేంద్రం విధానాలను ఫాలో అవుతుందా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను. రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో మండల పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్లతో సహా, డివిజనల్ స్థాయిలో అసిస్టెంట్ పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్లతో సహా మండల్ లెవెల్, డివిజనల్ లెవెల్, డిస్ట్రిక్ట్ లెవెల్ ఆఫీసర్లనునియమించడం జరిగింది. ఏ రాష్ట్రంలోనూ చేయనివిధంగా ప్రజలు తెలుగు, ఉర్దూ మరియు ఇంగ్లీష్ మూడు భాషల్లోనూ ఇన్‌ఫర్మేషన్ తీసుకోవాలనే ఉద్దేశంతో అప్లికేషన్ లేకున్నా కేవలం ఒక వైట్ పేపర్ మీద సమాచారం కోరినా అనుమతి ఇవ్వాలని ఆదేశాలివ్వడం జరిగింది.ఈ విషయంలో అధికారులకు ట్రెయినింగ్ కూడా ఇవ్వడం జరిగింది. అందరి సభ్యుల సౌకర్యం కోసం తమరి అనుమతితో అక్కడ కౌంటర్లో ఈ సమాచారం వుంచడం జరిగింది. ఇక గౌరవ సభ్యులు కొమిరెడ్డి రాములు గారు అడిగినట్లు ఏదైనా ఒక చట్టం రాగానే కొన్ని గంటల్లోనే దానిని ఇంప్లిమెంట్ చేయలేము. దానిపై ప్రజలకు అవగాహన రావడానికి కొంత సమయం పడుతుంది. అవగాహన కల్పించే విషయంలో కేవలం ప్రభుత్వమే చేసినంత మాత్రాన ఎఫెక్టివ్‌గా వుండదన్న వుద్దేశంతో ఇతర ఎన్ జి ఓస్‌కు కూడా అపీల్ చేస్తున్నాము. ఇక్కడున్న అందరు శాసనసభ్యులకు కూడా అపీల్ చేస్తున్నాము. అందరం కలిసి ఈ చట్టం గురించి ప్రజలకు అర్థమయ్యే వరకు, వారికి అవగాహన కల్పించడానికి అందరం పబ్లిసిటీ చేయాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి సంబంధించిన విషయంలో కొన్ని శాఖలకు సంబంధించిన ఇండివిడ్యువల్ ఫైల్స్ నోటింగ్స్‌ను ఈ చట్టం క్రింద ఇవ్వనక్కర లేదని చెప్పి రూల్స్‌కు అమెండ్‌మెంట్ తీసుకొస్తున్నట్లు కేటగెరికల్‌గా కొన్ని పేపర్లలో పబ్లిష్ అయ్యింది. అట్లా చెయ్యాలంటే ఈ చట్టానికి పార్లమెంటులో అమెండ్ చెయ్యాలి తప్ప రూల్స్‌ను అమెండ్ చెయ్యకూడదు ఆ విధంగా చేసినట్లయితే ఇకఈ చట్టం తీసుకురావడంలో వుపయోగం వుండదు. ఆ విధంగా రూల్స్‌ను అమెండ్ చేసి దీనిని నిర్వీర్యం చేయడానికి కేంద్రం పాల్పడుతున్నది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, చట్టంలో పేర్కొన్న విధంగా ఏయే అంశాలపై సమాచారం ఇవ్వవచ్చు ఏయే అంశాలపై ఇవ్వకూడదన్న అంశాలకు సంబంధించిన సమాచారంతో కూడిన పుస్తకాలున్నాయి. వాటిని గౌరవ సభ్యులందరికీ ఇవ్వడం జరుగుతుంది. అందులో తెలియజేసిన ప్రకారం డిఫెన్స్‌కు సంబంధించి, కేబినెట్‌కు సంబంధించి, రా ఇంటలిజెన్స్‌కు సంబంధించిన సమాచారం తప్ప మిగతా అన్ని డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన సమాచారం గురించి వున్నది. ఆ వివరాలకు సంబంధించిన పుస్తకాలను గౌరవ సభ్యులందరూ తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

## ఉదయగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయి పెంపు

ప్రశ్న సం. 54(నం.4169 )

శ్రీ ఎమ్ చంద్రశేఖర రెడ్డి – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు ఈ క్రిందా సమాచారం తెలియజేస్తారా:

అ. ఉదయగిరిలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని వందపడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ. అయితే, ప్రస్తుతం ఆ ప్రతిపాదన ఏ దశలో వుంది?

ఇ. ఎప్పటిలోగా ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తారు?

**ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి ( శ్రీ కె.రోశయ్య):**

అ. అవునండీ.

ఆ. ఈ ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతుంది.

ఇ. ఈ ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి): అధ్యక్షా, మా జిల్లాలో ఉదయగిరి చాలా వెనుకబడిన ప్రాంతం. మాకు సరియైన వైద్య సదుపాయాలు లేవు.1890వ సంవత్సరంలో మూడెకరాల స్థలంలో బ్రిటీష్‌వారు కట్టిన పాత బిల్డింగ్‌లో ఆసుపత్రి వుంది. దీని 19 14లో 12 పడకల ఆసుపత్రిగానూ, 1980లో 18 పడకల ఆసుపత్రి గానూ, 1994లో 30 పడకల ఆసుపత్రిగాను చేయడం జరిగింది. జిల్లాలో నుంచే కాక పక్క జిల్లాల నుంచి మండలాల నుంచి ఆసుపత్రికి ప్రజలు వస్తున్నారు. కాని అక్కడ వున్న మెషినరీ చాలా పాతది. ఎక్స్‌రే ప్లాంటు కూడా చాలా పాతదే కాక సరిగా పనిచేయనందువల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితుల్లో వచ్చే పేషంట్లు దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో వున్న హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రికి వెళ్లాల్సివస్తుంది. ఈ లోగా పేషంట్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదకర పరిస్థితులన్నాయి. అలాగే ఆసుపత్రిలో దాదాపు తొమ్మిది, పది పోస్టులు భర్తీగాకుండా వున్నాయి కాబట్టి వాటిని భర్తీ చేయవలసిన అవసరముంది.

డెప్యూటీ సివిల్ సర్జన్ పోస్ట్ ఒకటి, మేల్ అసిస్టెంట్ సర్జన్ పోస్ట్ ఒకటి, ఫిమేల్ అసిస్టెంట్ సర్జన్ పోస్ట్ ఒకటి, హెడ్ నర్స్ పోస్ట్ ఒకటి, డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్ట్ ఒకటి, స్టాఫ్ నర్సు పోస్టులు రెండు భర్తీ చేయవలసిన అవసరముంది. అలాగే డాక్టర్లకు మరియు స్టాఫ్‌కు కూడా క్వార్టర్లు లేవు. ఈ సదుపాయాలన్నీ కల్పించాల్సిన అవసరముంది. పెద్దలు రోశయ్య గారు ఆరోగ్య శాఖ మంత్రి గారే కాక ఆర్థిక శాఖ మంత్రిగారు కూడా కాబట్టి తప్పకుండా మా ఇబ్బందులను గమనించి ఈ సదుపాయాలు కల్పించి మా జిల్లా ప్రజలకు సహాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులు ఎమ్. చంద్రశేఖర రెడ్డి గారి మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. అక్కడున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించింది. వారు చెప్పినవన్నీ అక్షర సత్యాలే. ఆ వెనుకబడిన ప్రాంతంలోని ఆసుపత్రిని30 పడకల నుండి 50 పడకలకు, 50 పడకల నుండి వంద పడకలకు చేయాలనేది వుంది. ఎక్విప్‌మెంట్స్ కోసం రు 46 లక్షల 66 వేలు, సివిల్ వర్క్స్ కోసం రు. రు 562 లక్షలు కలిపి మొత్తం రు. ఆరు కోట్ల 8 లక్షల 66 వేలతో అంచనాలు వేసిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. కాని 1994 నుండి దఫదఫాలుగా అనేక ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తూ వచ్చాం . పది నుండి 30, 30 నుండి 50, 50 నుండి వంద పడకల చొప్పున అప్‌గ్రేడ్ చేస్తున్న మాట కాగితాల మీదే అభివృద్ధి కనపడుతుంది కాని వాటికి కావలసిన ఎక్విప్‌మెంట్ కాని, మిగిలిన సదుపాయాలు కాని ఏర్పాటు చేయలేకుండా వున్నాం. వీటి పట్ల తటపటాయిస్తున్నామన్న మాటే కాని జస్టిఫికేషన్ లేదన్న మాటే లేదు. వారు చెప్పినట్లు ప్రక్కనున్న కడప, ప్రకాశం లాంటి జిల్లాల ప్రజల వైద్య అవసరాలను కూడా తీరుస్తున్న

ప్రదేశమే. అధ్యక్షా ఆసుపత్రుల పరిస్థితి గురించి దీనికి సంబంధించింది కాకపోయినా చెప్పవలసివస్తున్నది. గాంధీ ఆసుపత్రి గురించి తమకు తెలుసు. వంద కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన మోస్ట్ ప్రెస్టీజియస్ హాస్పిటల్ అది. అందులో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశాం . అయితే అందులో పది లిఫ్టుల్ని ఏర్పాటు చేస్తే..... తొమ్మిది లిఫ్టులు పనిచేయకుండా వున్నాయని ఇప్పుడే ముఖ్యమంత్రి గారు చెబుతుంటే నేను ఆశ్చర్యపోయాను. ఇంతదారుణమైన పరిస్థితులున్నాయని తెలిసింది. అలాగే హైకాస్ట్ ఎక్విప్‌మెంట్స్, క్యాథ్‌ల్యాబ్ కానివ్వండి, స్కానింగ్ మెషీన్స్ కానివ్వండి చాలా చోట్ల పెడితే పెట్టిన కొన్ని రోజులకే అవి ఔటాఫ్ సర్వీస్ అవుతున్నాయి.

ఎక్స్‌రే చాలా కాలంగా పని చేయడం లేదు. మరో మంత్రిగారు కూడా వారి పిహెచ్‌సిలలో సరిగా పని చేయడం లేదని చెప్పారు. ఇప్పటికే అప్‌గ్రేడ్ చేయడం కోసం కాగితాల మీద ఫైనలైజ్ అయి ఉన్న వాటి కోసం డిఎఫ్ఐడి నుండి కాని, వేరే సోర్సు నుండి కాని సాయం వస్తే వాటిని చేస్తాము. అప్‌గ్రేడ్ అయి సౌకర్యాలకు నోచుకోని హాస్పిటల్సును ప్రియారిటీ ప్రకారం 1994-95 నుండి క్రమ క్రమంగా తీసుకుంటాము. ఆ విధంగా ఉదయగిరిని కూడా 100 పడకల అసుపత్రిగా చేయడానికి సీరియస్‌గా ఆలోచన చేస్తున్నాము. త్వరలో సర్దుబాటు చేసుకొని నిర్ణయం తీసుకుంటాము.

## రైతు బజార్ల విక్రయం

ప్రశ్న నెం .55(4287)

సర్వశ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు, శ్రీమతి పడాల అరుణ, శ్రీ ఇ.దయాకర్ రావు, శ్రీ జి.ఎస్. ఎస్. శివాజి, శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి – గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. ప్రభుత్వం రైతు బజార్లను అమ్మివేయాలని నిర్ణయించిందా?

ఆ. అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ. ప్రస్తుత వ్యవస్థలోని లొసుగులను సరిదిద్దడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేశారా?

ఈ. ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిన నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మార్కెటింగ్‌శాఖామాత్యులు(శ్రీ బొత్సా సత్యనారాయణ)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. రైతు బజార్లలో జరుగుతున్న ఏవేని నిర్దిష్ట అవకతవకలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినవే తప్ప ప్రస్తుత వ్యవస్థలో లోపాలు ఏవైనా ఉన్నవా అనే విషయం గురించి తెలియకపోవచ్చు. అయితె ఏవేని అవకతవకలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లయితే అవసరమైన చర్య తీసుకోవడమవుతుంది.

ఈ. నిత్యావసర సరుకులు అంటే సోనా మసూరి బియ్యం, ఉల్లిపాయలు, కందిపప్పు, గింజతీసిన చింతపండు, వంట నూనెలు మొదలైన వాటిని ప్రభుత్వం సేకరించి బహిరంగ మార్కెటు ధరల కంటే తక్కువ ధరలకు పంపిణీ చేస్తున్నది. మార్కెటు ప్రమేయ కార్యకలాపాల క్రింద చౌక ధరలు, రైతు బజార్లు, సంచార కేంద్రాల ద్వారా నిర్వహించబడుతున్నది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ)ః అధ్యక్షా, 1999 మే 3వ తేదిని ఒక మంచి ఉద్దేశ్యముతో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు గారి నాయకత్వంలో 107 రైతు బజార్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రి నుండి స్థాయి నుండి మంత్రుల స్థాయి వరకు ప్రతి రోజు మానిటర్ చేసి కూరగాయల ధరలను కంట్రోల్ చేయడమే కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా చేయడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో ఎన్ని రైతుబజార్లు పని చేస్తున్నాయి? 12 రైతుబజార్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని అంటున్నారు. గతంలో రు.1.50 కోట్లు ఖర్చు పెట్టి ఇ.ఒ.లకు, విద్యుత్ ఛార్జీలు ఇచ్చి, ధరలు నియంత్రించే వారము. ఈ రోజు కాంగ్రెసు ప్రభుత్వంలో ఇ.ఒ.లు వినియోగ దారుల వద్ద యూజర్ ఛార్జీలు, కూరగాయలు అమ్మే వారి వద్ద నుండి రు.10 నుండి రు.20లు, డ్వాక్రా మహిళలకు రెండు ఐటెమ్స్ ఇచ్చి వారి వద్ద నుండి రు.1500లు వసూలు చేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల ధరలు నియంత్రించలేకపోతున్నారు. బోర్డు మీద ఒక రేటు, వినియోగ దారుడికి ఒక రేటు ఇస్తున్నారు. టమాటాలు రేటు పెరిగినప్పుడు మదన పల్లి నుండి, బయటి ప్రాంతాల నుండి కూరగాయలు తెప్పించి ధరలో కంట్రోలు చేశాము. ఈ శాఖకు 15 నెలలుగా మంత్రిగారు లేరు. వోక్స్ వ్యాగన్ పుణ్యమా అని ఈ శాఖకు మంత్రిగారు వచ్చారు. దీని మీద రైతుబజార్లు ఎలా పని చేస్తున్నాయి, ఏ విధంగా నిర్వీర్యం అవుతున్నాయి, అనే వాటి మీద అన్ని రాజకీయ పార్టీలతో ఒక హౌస్ కమిటీ వేయండి. రైతుబజార్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరల కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా ఎంత ఖర్చు పెట్టారు? రైతుబజార్లు నిర్వీర్యం కావడానికి మీరు కారణం కాదా? ఈ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో మీ ఇష్టా రాజ్యంగా ముఖ్యమంత్రి పేషి నుండి, మంత్రుల పేషీ నుండి మీరు వారినే పెట్టుకోండని అంటున్నారు. దళారులు దోపిడీ చేస్తున్నారు. ధరలు కంట్రోల్ లేకపోవడం వల్ల మహిళలు చాలా బాధ పడుతున్నారు. బయట మార్కెట్‌లో ఇంకా తక్కువ రేటు ఉన్నాయి. మా మీద , మా పార్టీ మీద కోపం ఉంటే చంద్రబాబుగారిని, తెలుగుదేశం పార్టీని మమ్ములను ఏమైనా అనండి, తిట్టండి కాని రైతు బజార్లను నిర్వీర్యం చేయ వద్దని చేతులెత్తి ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం)ః అధ్యక్షా, ఇది మహిళలకు సంబంధించిన ప్రశ్న. ఈ రోజు మీ వద్ద నుండి, ప్రధాన మంత్రిగారి వద్ద నుండి సామాన్యుడి వరకు కూరగాయలు, నిత్యావసర సరుకులు ప్రతి మనిషికి అవసరం . ఈ రోజు ఆకాశంలో చుక్కలు దొరుకుతాయేమో కాని కూరగాయలు కొనాలంటే దొరకడం లేదు. కేజి వంకాయలు రు.50లు అమ్మారు. అంత రేటు జీవితంలో ఎప్పుడూ చూడలేదు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రకంగా ధరలు పెరిగే పరిస్థితికి తెచ్చారు. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కాని పట్టించుకోకపోవడం వల్ల ఈ విధంగా జరిగింది. రైతుబజార్లు చాలా మంచి కార్యక్రమం . చంద్రబాబు గారి నాయకత్వంలో రైతులు పండించిన వాటిని దళారుల భారిన పడకుండా ఉండాలని రైతులను ఏకం చేసి రైతుబజార్లు ఏర్పాటు చేశారు. వారికి కావలసిన ఫెసిలిటీస్, ఐడెంటిటి కార్డ్స్ ఇచ్చి సరిగా వారు అమ్ముకునేలా చేశారు. రైతుల వద్ద నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా రైతుబజార్లు స్టార్ట్ చేయడం జరిగింది. ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా వారి ఇష్టారాజ్యంగా అమ్ముకుంటున్నారు. వాటికి ఏమైనా ఫండ్సు రిలీజ్ చేశారా? గత ప్రభుత్వంలో ధరల స్థిరీకరణకు ఫండ్సు రిలీజ్ చేశారు. ఈ ప్రభుత్వంలో అటువంటిది ఏమైనా ఉందా? కూరగాయలు, నిత్యావసర సరుకులు, గ్యాస్ , చింతపండు, పప్పులు, ఉప్పులు రైతుబజార్లలో అమ్మే పరిస్థితి ఉందా? చింతపండు కోల్డ్ స్టోరేజ్‌లలో పెట్టి అమ్మే పరిస్థితి ఉందా? ధరల స్థిరీకరణకు నిధులు ఏర్పాటు చేశారా? ఏ ఏ జిల్లాలకు ఎంత ఇచ్చారు? ఎన్ని వేల మందికి ఐడి కార్డులు ఇచ్చారు? ఐడి కార్డులు ఇంకా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? సరుకులన్నీ హైరేట్సులో ఉన్నాయి. రేషన్ షాపులలో పంచదార దొరకడం లేదు. అది రైతు బజార్లలో అమ్మే పరిస్థితి ఉందా? 12 రైతుబజార్లు అమ్మాలనే యోచన ఉందా? పత్రికలలో వచ్చింది. రైతుబజార్లు అమ్మకుండా సామాన్య రైతులకు అందుబాటులో తీసుకురావాలి. ఆనాటి ముఖ్యమంత్రిగారు చంద్రబాబుగారు కలెక్టర్లతో, జాయింట్ కలెక్టర్లతో ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించి పర్యవేక్షణ చేసేవారు. ఇప్పుడు రైతుబజార్ల మీద అధికారుల పర్యవేక్షణ లేదు. ప్రభుత్వం తన ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తుంది.

శ్రీ బొత్సా సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ రైతులకు మా పరిపాలనలోనే న్యాయం జరిగింది, మేమే న్యాయం చేశాం అని చెప్పడం చూస్తే హాస్యాస్పదంగా ఉంది. వ్యవసాయం శుద్ధదండగని వారే చెప్పారు. ఇప్పుడు ఈ విధంగా మాట్లాడడం సమంజసంగా లేదు. 1999లో రైతుబజార్ల కాన్సెప్ట్ పెట్టినప్పుడు 107 రైతుబజార్లు ఉన్నాయి. కాని రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగారు అయినప్పుడు 97 రైతుబజార్లు ఉన్నాయి. ఇప్పుడు 11 రైతు బజార్లు పెట్టాలని ఒక ఆలోచన చేశాము. ఇప్పటికే మదనపల్లి, రామచంద్రాపురం, వనపర్తిలలో రైతుబజార్లు కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఇంకా 8 రైతుబజార్లు ఇవ్వడానికి ఆలోచనలో ఉన్నాము.

ఉ.9.30

అధ్యక్షా, రైత బజార్లలో రైతుల వద్ద నుండి యూజర్ ఛార్జెస్ మా ప్రభుత్వంలో వసూలు చెయ్యలేదు, మీ ప్రభుత్వంలో వసూలు చేస్తున్నారని అంటున్నారు. అది వాస్తవం కాదు. ఇప్పటి వరకు ఎంత మందికి గుర్తింపు కార్డులిచ్చారని అడిగారు. 20,630 మంది రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. రైతు బజార్లలో టీ స్టాల్స్, చిన్న చిన్న హోటల్స్, పార్కింగ్ ఎవరైతే పెట్టుకున్నారో వారి వద్ద నుండే యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నాము తప్ప రైతుల దగ్గర నుండి ఏ విధమైన రుసుము వసూలు చెయ్యడంలేదని మనవి చేస్తున్నాను. ధరల స్థిరీకరణకు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఏదైనా చేసారా అని సభ్యులు అడిగారు. వారికి కూడా తెలుసు, రాష్ట్రంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు బాగా పడినందువల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల కూరగాయ పంటలకు నష్టం వాటిల్లింది. మన రాష్ట్రంలోనే కాదు. పక్క రాష్ట్రాలైన కర్నాటక, మహరాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో కూడా వర్షాలు బాగా పడడంవల్ల పంటలు దెబ్బతినడం, కూరగాయల ధరలు పెరిగాయి. అది వాస్తవం. ఉల్లిపాయాల రేటు ఇరవై రూపాయల దాకా పెరగడం వల్ల దానిని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఏడు రూపాయలకు కేజి ఉల్లిపాయలను అమ్మిన పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అయిదున్నర కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చాము. పై నుండి ఎక్కువ ధరకు తీసుకొచ్చి ఏడురూపాయలకు అమ్మామని మనవి చేస్తున్నాను. ఎలక్షన్స్ ఉన్నప్పుడు కోటి వరాలు పెట్టి, ఇంకొకటి పెట్టి కార్యక్రమాలు చేయడం వాళ్లకి అలవాటు. అది మంచిది కాదు. ఎలక్షన్స్ తరువాత ఈరోజుకి ఉల్లిపాయలు మార్కెట్‌లో ఇస్తున్నామని గౌరవసభ్యులకి ముఖ్యంగా అరుణమ్మ గారికి చెబుతున్నాను. అదే విధంగా ఇంకొకటి అడిగారు. ఏది వచ్చినా డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి గారి కార్యలయం అని చెప్పడం వారికి అలవాటు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం జిల్లాలో జాయింట్ కలెక్టర్స్ చేసేవారని చెబుతున్నారు. ఇప్పుడు కూడా జాయింట్ కలెక్టర్ అక్కడున్న ఏ.డిలు దీని గురించి ఆలోచన చేస్తున్నారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కి ప్రతి జిల్లాలో ఒక లక్ష రూపాయలు వారి దగ్గర పెట్టాము. ఏ ప్రాంతాలోబాగా కూరగాయలు పండుతాయో అవి తీసుకొచ్చి ఎక్కడ డిమాండ్ ఎక్కువగా ఉందో అక్కడ నుండి తెచ్చి అమ్మించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, సత్యనారాయణ గారు చాలా ఈజీగా చెబుతున్నారు. ఎందుకంటే ఆ పోర్ట్‌ఫోలియో ఆయనకు పెద్దగా ఇష్టం లేదు. వోక్స్‌వేగన్ వల్ల ఆయనకు ఇది వచ్చింది. రైతు బజార్ల గురించి పూర్తిగా ఆయనకు అవగాహన లేదు. దయచేసి మంత్రి గారు ఫీల్ కావొద్దని అంటున్నాను. రాష్ట్రంలో రైతుబజార్లన్నీ కుంటుపడ్డాయి. హైదరాబాద్ సిటీలో ఎక్కడికైనా వెళ్లి చూపిస్తాను. ప్రజలను అడగండి, గృహిణులను అడగండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. పూర్తిగా రైతులు ఎక్కడా లేరు. రైతుల పరిస్థితి ఘోరంగా ఉంది కాబట్టి దయచేసి ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఉల్లిపాయల రేటు గురించి మంత్రి గారు చెప్పారు. వర్షాలు పడి దెబ్బతినింది అని అంటున్నారు. వర్షాలు పడక ముందు, మున్సిపల్ ఎన్నికల ముందు పదిహేను, పదహారు రూపాయలుంటే బయట నుండి తీసుకొచ్చి ఏడు రూపాయలు, ఎనిమిది రూపాయలకు అమ్మించారు. ఎన్నికలు అయిన తరువాత మళ్లీ పదిహేను, పదహారు, ఇరవై రూపాయలకు అమ్మించారు. అది గుర్తుపెట్టుకోండి. ఇక్కడ వారు అంటున్న మాటలు ప్రజలు వింటున్నారు. వారు నవ్వే రోజు వస్తుంది. ఈనాడు గ్యాస్ విషయంలో మన ముఖ్యమంత్రి గారు ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: రైతు బజార్లపైన మీరు ప్రశ్న అడగండి.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, డ్వాక్రా మహిళలకు లెటర్స్ రాసారు. రు. 260/-కి చంద్రబాబు నాయుడు గారు గ్యాస్ సిలెండర్ ఇస్తునారు, నేను వచ్చిన తరువాత వంద రూపాయలు తగ్గించి నూట ఇరవై రూపాయలకు ఇస్తానని చెప్పారు రాజశేఖర రెడ్డి గారు. మరి ఈరోజు మూడు వందల నలభై, నాలుగు వందలు పెట్టినా గ్యాస్ సిలెండెర్ దొరకడం లేదు. కేంద్ర మంత్రి గారు మళ్లీ యాభై రూపాయలు పెంచుతాము, వంద రూపాయలు పెంచుతామని చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ ఏ రూపంలో అందించగలుగుతారు? ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంటి గొళ్లెం తట్టి సిలెండర్ కావాలా అని గ్యాస్ కంపెనీ వాళ్లు అడిగారు. ఇప్పుడు నెల రోజులకు గాని గ్యాస్ రావడం లేదు. ఇది దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, దయాకర్ రావు గారు ఉల్లిపాయల రేటు ఎన్నికల ముందు తగ్గించారని చెబుతున్నారు. ఎన్నికలు అయిపోయి ఇప్పటికి రెండు నెలలు అయ్యింది. ఇప్పటికీ ఉల్లి పాయలు మార్కెట్‌లో తక్కువకు అమ్ముతున్నారనే విషయం వారు తెలుసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. టి.వి.లలో కూడా అందరూ చూస్తున్నారు. అది వారికి కూడా తెలుసు. గ్యాస్ విషయం గురించి మాట్లాడుతున్నారు. ఆ విషయాన్ని నా ముందు ఉన్న మంత్రి గారిని అడగమనండి, వాస్తవ విషయాలు అన్ని చెబుతాము. ఎన్నికల ముందు ఏవైతే వాగ్దానాలు చేసామో అవన్నీ జరుగుతున్నాయి. రైతు బజార్ల కాన్సెప్ట్ గురించి మాట్లాడుతున్నారు. రైతు బజార్లలో కొన్ని లోపాలు ఉన్న మాట వాస్తవం. నేను ఛార్జ్ తీసుకున్నప్పుడే, అధికారులతో సంప్రదింపులు కూడా చేసాను. ప్రత్యక్షంగా నేను రైతు బజార్లకి కూడా వెళ్లాను. నేను హైదరాబాద్ సెక్రటరేయేట్‌లో కూర్చొని మాట్లాడుతున్నట్లు, వారేమో ప్రత్యక్షంగా రైతు బజార్లు చూసినట్లు సభ్యులు మాట్లాడుతున్నారు. నేను కూడా ప్రత్యక్షంగా రైతు బజార్లకు వెళ్లాను. 1999 నుండి ఇప్పటి వరకు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాము. రైతులు చాలా మంది వ్యాపారుల క్రింద మారిపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఎప్పుడైతే ధరలు పెరిగాయో, నేను నాలుగైదు రైతుబజార్లకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పండించిన పంటను తిన్నగా రైతుబజారుకు తీసుకొచ్చిన వారు ఎవరైనా ఉంటే, వారి దగ్గర ధృవీకరణ పత్రం ఉంటే ప్రతి రైతుబజార్లలో వారికి ¼ వంతు స్థలాన్ని కెటాయించాలని చెప్పి కేటాయించమని ఉత్తర్వులు ఇచ్చాము. దానిని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. మేమే రైతుబజార్ల గురించి ఏదో చేసామని అంటున్నారు. ఆ కాన్సెప్ట్ పెట్టడం కాదు, దానిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఆ విధంగా మేము చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

ఉ.9.40

## కల్తీ పెట్రోలు, డీజెల్ సరఫరా

**ప్రశ్న నెం.56(3985)**

**శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి** – గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు నగరంలో అనేక పెట్రోలు బంకులు కల్తీ పెట్రోలు, డీజిల్ సరఫరా చేస్తూ పెద్ద ఎత్తున కాలుష్యానికి కారణమవు తున్న విషయం వాస్తవమేనా?
ఆ) పెట్రోలు బంకులలోని మీటరు రీడింగు సరిగా లేకపోవడం వలన పెట్రోలు బంకుల యజమానులు కష్టమర్లను దోచుకుంటున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వ్యవసాయ, ఉద్యానవన, ఆహార, పౌరసరఫరాల, లీగల్ మెట్రోలజీ శాఖా మంత్రి( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇంటరప్షన్)

(ప్రశ్న నెం . 4287కి సంబంధించి ..... రైతు బజార్లు, నిత్యావసర వస్తువులతోబాటుగా పెరుగుతున్న వంట గ్యాసు ధరల గురించి కూడా మంత్రి సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సందర్భంగా కోరసాగారు)

MR. SPEAKER : This question belongs to Essential Commodities related to Rythu Bazars. You have to understand the point. ఇంకా చాలా బిజినెస్ కావాలి. దయచేసి కూర్చోండి. గ్యాస్ సిలండర్స్ విషయంఈక్వశ్చన్ క్రిందకు రాదు. This is Essential Commodities related to Rythu Bazars. Let us close this issue. There is a lot of Agenda to be transacted.

శ్రీ ఇ .దయాకర్ రావు : సార్, రైతు బజార్లు చాలా పకడ్బందీగా పని చేస్తున్నాయని ఇప్పుడు మంత్రిగారు ఒక స్టేటు మెంటు ఇచ్చారు. ఉల్లిగడ్డలు కిలో రూ. 7 లకు అమ్ముతున్నట్లు ఇంత పెద్ద సభకు వారు సమాచారం ఇచ్చారు. మరి దాన్ని అబ ద్ధమంటారో ఏమంటారో నాకు తెలియదు. మంత్రిగారితో కలిసి ఐదుగురు శాసనసభ్యులం, ఫ్లోర్ లీడర్స్ అందరూ కలిసి ఏదైనా ఒక మార్కెటుకు పోదామని చెప్పండి, కిలో ఉల్లిగడ్డలు ఏడురూపాయలకు అమ్ముతున్నట్లు చూపించమనండి . ఏదైనా ఒక రైతు బజారును సెలెక్ట్ చేయమనండి, ఇవి బాగా నడుస్తున్నాయని చెప్పి అక్కడ ఉన్న మహిళలు చెప్పినట్లయితే నేను రిజైన్ చేయడా నికి సిద్ధంగా ఉన్నాను, మరి మంత్రిగారు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పమనండి. ఎందుకు వారు తప్పుడు మాటలు చెబుతున్నారు ఈ సభలో . గ్యాస్ సిలిండర్ కూడా నిత్యావసర వస్తువు క్రిందకే వస్తుంది. దాని గురించి వారు ఎన్నిల మేనిఫెస్టోలో కూడా చెప్పారు వాళ్లు .

MR. SPEAKER : Gas cylinder does not fall under Rythu Bazars. రైతు బజార్ల గురించి వేరే ప్రశ్న అడ గండి మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ ఇ. దయాకర్ రావు : సరే, రైతు బజార్ల గురించి చెప్పమనండి సార్.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, లాస్ట్ టైము వాళ్లు రేట్లు పెరిగాయని చెప్పి సూపర్ మార్కెట్ నుంచి ప్యాకెట్లు తీసు కొచ్చినపుడే నేను దయాకర్‌రావుగారి చెప్పాను. నేను ఆరోజే చెప్పాను, రైతు బజారుకు వస్తే వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడా

నికి వీలవుతుందని నేను ఆరోజే వాళ్లను రిక్వెస్ట్ చేశాను, ఈరోజు వాళ్లు చెప్పడం కాదు. దయాకర్‌రావు గారిని ముందే రిక్వెస్ట్ చేశాను. వాళ్లు ఎప్పుడు వచ్చినా నేను సిద్ధంగా ఉంటాను, వాళ్లు మేము కలిసే వెళదాం, మాకెటువంటి అభ్యంతరం లేదు.

MR. SPEAKER : Dayakar Rao garu, the Minister has come forward. You and him, work out a convenient time and visit a Rythu Bazar.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు ఆవేదన అర్థం చేసుకోవాలి, ఈరోజు ధరలు విపరీతంగా పెరిగాయి. 2004-05 కు కంపేర్ చేసుకుంటే, శనగ పప్పు కిలో రూ. 19 లుంటే అది రూ. 28 లు అయింది. మినప పప్పు రూ. కిలో 23లుంటే రూ. 44 లు అయింది. పెసరపప్పు కిలో రూ. 23 ల నుంచి రూ. 60.87 పైసలైంది. బియ్యం బస్తా రూ. 1140 ల నుంచి రూ. 1600 లు అయింది. చిక్కుడుకాయ కిలో రూ. 8 నుంచి రూ. 20లకు పెరిగింది, అంటే 150 శాతం పెరిగింది. ఉల్లిపాయలు రూ. 6 ల నుంచి రూ. 14 లు అయింది, 133శాతం పెరిగింది. బంగాళాదుంపలు కిలో రూ. 8 నుంచి రూ. 20లు అయింది, అంటే 150 శాతం పెరిగింది. బీన్స్ రూ. 10 ల నుంచి రూ. 20 లకు పెరిగింది, అంటే నూరు శాతం పెరిగింది. వంకాయలు కిలో రూ. 4 లుంటే రూ. 12లు అయింది, 200 శాతం పెరిగింది. పచ్చిమిర్చి కిలో రూ. 6 ల నుంచి రూ. 12 లైంది, 100 శాతం పెరిగింది. బీట్‌రూట్ కిలో రూ. 8 ల నుంచి రూ. 20లైంది, అంటే 150 శాతం పెరిగింది.

అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. రైతు బజార్లను స్ట్రీమ్‌లైన్ చేసి నిత్యావసర వస్తువులు, కూరగాయలకు సంబంధించి అటు రైతుకు మెరుగైన ధరలు కల్పిస్తూ, అదే విధంగా వినియోగదార్లకు కూడా తక్కువ ధరలతో క్వాలిటీ ప్రొడక్ట్స్ అందించాలనే ఉద్దేశ్యంతో ఈ రైతు బజార్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రతి ఇంట్లో చాలా బాధ పడుతున్నారు. ముఖ్యంగా మధ్య తరగతి వారు, పేద వాళ్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర వస్తువుల గురించి ఇక్కడ క్వశ్చన్ చాలా స్పష్టంగా ఉంది. ధరలను తగ్గిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిన్న కూడా నేను చూశాను, ఒక మంత్రిగారు మాట్లాడుతూ – ఒక వేళ ధరలు పెరిగితే ఢిల్లీకి వెళ్లి ఫైట్ చేస్తామని చెప్పారు. కాని ధరలు మాత్రం ఇప్పటికే చాలా పెరిగిపోయాయి. రేట్లను పెంచడానికి కేంద్రం మళ్లీ ప్రిపేర్ అవుతోంది, వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి గ్యాసు ధర సిలిండరుకు రూ. 50 ల చొప్పున పెంచబోతున్నట్లు, ఆ తర్వాత మళ్లీ పెంచవచ్చని కూడా చెప్పారు. ఈవిధంగా దశల వారీగా రేట్లను పెంచుతున్నారు. ఈ హౌస్‌లో ఈ క్వశ్చన్ ఇంకొక విధంగా వచ్చే అవకాశం లేదు. ముఖ్యమంత్రిగారు, మంత్రులు హౌస్‌లో ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఏవిధంగా మీరు వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచుతారు? ఆ విషయాలు చెబితే బాగుంటుంది అన్నింటి ధరలు పెరుగుతున్నాయి కాబట్టి ధరల నియంత్రణకు ఏమి చేస్తారో చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, కూరగాయల ధరలు పెరిగాయనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇంతకు ముందే నేను చెప్పాను, రాష్ట్రంలో గత నాలుగు మాసాలుగా వర్షాలు పడడం వల్ల పంట తగ్గిపోవడం జరిగింది. వాస్తవ పరిస్థితులను చూస్తే, మన రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో 1.51లక్షల హెక్టార్లలలో మనం కూరగాయలను పండించే వాళ్లం . దాని నుంచి 22 మెట్రిక్ టన్నుల కూరగాయల ఉత్పత్తి ఖరీఫ్‌లో అయ్యేది. ఈ సంవత్సరం దురదృష్టవశాత్తు అధిక వర్షాల వల్ల పంట దెబ్బతిని ఖరీఫ్‌లో 15 లక్షల మెట్రిక్ టన్నుల కూరగాయలు ఉత్పత్తి మాత్రమే ఖరీఫ్‌లో వచ్చింది. 7 లక్షల మెట్రిక్ టన్నుల పంటను మనం నష్టపోయాం , అంటే 35 శాతం పంట తగ్గిపోయింది. అందుకే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నాం . ఈరోజు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రబీలో కూరగాయల పంటలు పండించాలనే ఉద్దేశ్యంతో, ఎప్పుడూ కూడా మనం రబీలో లక్ష హెక్టార్లలో మాత్రమే పండించే వాళ్లం, ఈసారి దాన్ని 1.20 లక్షల హెక్టార్లలలో పండించాలనే ఆలోచన చేస్తున్నాం . దానికి సంబంధించి యాభై శాతం సబ్సిడీతో రైతులకు ఇప్పటికే విత్తనాలు కూడా ఇవ్వడం

జరిగింది. దాని గురించి హార్టికల్చర్ డిపార్టుమెంటు చాలా ఎఫెక్టివ్‌గా పని చేస్తోందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ధరల విషయానికి వస్తే, కూరగాయాల ధరలు కొంతవరకు పెరిగిన మాట వాస్తవమే. కాని ఈరోజున్న పరిస్థితులను చూస్తే, గత నెలకు ఈ నెలకు చాలా వ్యత్యాసం ఉంది. గత నెలలో మార్కెటులో ఉల్లిగడ్డ కిలో రూ. 15లుంటే ఈనాడు రూ. 9లకు లభ్యమవుతోంది. వంకాయలు గత నెల లో దగ్గర దగ్గర కిలో రూ. 12, 15లుండేది. ఎందుకంటే పంట బాగా నష్టపోయింది, వాస్తవ పరిస్థితలవి. పై రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుని, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేద్దామన్నా, ఆ రాష్ట్రాలలో కూడా పంట నష్టపోవడం జరిగింది. మన రాష్ట్రంలో వంకాయలు ఈరోజు కిలో రూ. 6 నుంచి 7 లుంది. ఇది వాస్తవం, ఇది అందరికీ తెలిసిందే, అందరూ టి.వి.లలో చూస్తున్నారు. బెండకాయలు గతంలో రూ. 16లుంటే ఇప్పుడు రూ. 12, 13 లకు వచ్చింది. పచ్చిమిర్చి గత నెలలో రూ. 13లుంటే, ఇప్పుడు రూ. 9 లకే దొరుకుతోంది. క్యాబేజీ గతంలో రూ. 9, 10, 12 లుండేది, ఇప్పుడు రూ. 7 లకు వచ్చింది. క్యారెట్ రూ. 20 ల నుంచి రూ. 14 లకు వచ్చింది. బంగళా దుంప అయితే రూ. 11, 13లుంటే రూ. 15 లవరకు వెళ్లే పరిస్థితి వస్తుంటే మార్క్‌ఫెడ్ ద్వారా కర్నాటక నుంచి, కలకత్తా నుంచి తెచ్చి నో లాస్ నో ప్రాఫిట్ బేసిస్ మీద రైతు బజారులలో వినియోగదారులకు అందించడం జరుగుతోంది. ఈ కూరగాయల పంటలను తీసుకుంటే కొత్త పంట రావడానికి ప్రతి సైక్లింగ్ రెండు నుంచి మూడు నెలలు ఉంటుంది. ఇప్పటికే రెండు నెలలు అయిపోయింది, మూడవ నెల వచ్చింది, డిసెంబర్ లాస్ట్ వీక్ అంటే 25 తేదీ నుంచి అంతా కూడా నార్మల్ పరిస్థితికి వస్తుంది. ఈ నెలాఖరుకు అన్ని ధరలు స్థిరీకరణకు వస్తాయి. మళ్లీ రైతులకు ఏవిధంగా మద్దతు ధర ఇవ్వాలని ఆలోచించే పరిస్థితి ఉత్పన్నం అవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, అదే విధంగా సిపిఎం సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య తదితరులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరుతున్నారు. )

MR. SPEAKER : Question No. 56(3985) has been replied. All Questions are important. Next Question is also important. It is already 9.50 a.m. Please, come in another form. Already 40 minutes is over. This Question can not be converted into debate. మల్‌రెడ్డి రంగారెడ్డిగారు మీరు ప్రశ్న నెం . 3985 కు సంబంధించి మాట్లాడండి.

ఉ.9.50

(అంతరాయం)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):– కల్తీ లేదు. కాలుష్యం లేదు, మోసం లేదు అంటున్నారు. హైదరాబాదులో కానీ, రంగారెడ్డి లో కాని రెండు జిల్లాల్లో ఇతర ప్రాంతాలలో ఎన్ని పెట్రోలు బంకులు ఉన్నాయి అన్నది, ఎన్ని ఐడెంటిఫై చేశారు అన్నది లెక్కలు ఉన్నాయా? ఒకవేళ ఉంటే ఈ గవర్నమెంట్ ––––

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– వారు అడిగారు. I am sorry. I cannot allow you.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:– కొన్ని రోజుల నుంచి ఎన్ని పెట్రోలు బంక్స్ చెక్ చేశారు? ఎంతమంది మీద కేసులు పెట్టారు? కేసులు పెడితే వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రజల అవసరాలు ఆసరాగా తీసుకుని, వినియోగ దారుల అవసరాలు ఆసరాగా తీసుకుని ప్రజలను దగా చేస్తున్నారు. పెట్రోలు బంకులలో కల్తీని నిలవరించాలి. లేకపోతే వారు ప్రజలను మోసం చేస్తున్నారు. దగా చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:-రంగారెడ్డి గారు ఒక్క నిముషం. I appeal all the Members. ప్రశ్నోత్తరాల సమయంలో you should not go on asking supplementaries. మీరు 3, 4 సార్లు సప్లమెంటరీస్ అడిగారు. సమస్య తీవ్రత ఇంకా ఎక్కువగా ఉందీ అనుకుంటే షార్ట్ డిస్కషన్‌కు వేరే రూలు క్రింద రండి. ఎక్కువ సమయం ఇవ్వడానికి వీలు ఉంటుంది. షార్ట్ డిస్కషన్ ఎలో చేస్తాను. మీరు ఇదే సబ్జెక్ట్ కావాలంటే షార్ట్ డిస్కషన్ చేద్దాము.

(అంతరాయం)

రెండు, మూడు సార్లు మీరు సప్లిమెంటరీస్ అడిగారు. గవర్నమెంట్ వారు సమాధానం చెప్పారు. I have to close the debate on this quetion. ఈ రోజు 14 ప్రశ్నలు ఉన్నాయి. ఇది వారి ప్రశ్న. మూడు సార్లు అడిగారు. మొదటి ప్రశ్న మీది ఉంది.

(అంతరాయం)

ఔనండీ. మీరు అర్థం చేసుకోవాలి. కో అపరేట్ చేయాలి. నేను మాట్లాడితేనే మాట్లాడినట్లు అని ప్రతి ఒక్కరు భావిస్తే ఎలా? ఒక్కొక్కరు ఒక్కో విషయం మీద ఒక్కొక్కప్పుడు సందర్భాన్ని బట్టి మాట్లాడుతుంటారు. If you still feel that debate is necessary....దానిని షార్ట్ డిస్కషన్ క్రింద కన్వర్ట్ చేద్దాము. But, ఈ క్వశ్చన్ అవర్ ఎండ్ కావాలి.

(Interruptions)

వారు నాలుగు సప్లిమెంటరీస్ అడిగారు. దీనిని బట్టి మిగతా వారికి కూడా అవకాశం ఇస్తున్నాను. ఇప్పుడు ఫైవ్ టు టెన్ అయింది. The question hour has to be closed.

ఇంకా షార్ట్ డిస్కషన్ ఉంది. 304 ఉంది.

శ్రీ ఇ. దయాకర రావు:- సర్.---

మిస్టర్ స్పీకర్:- దయాకరరావు గారు No more ఇంకా మీరు ఈ ప్రశ్న పైన అడగాలనుకుంటే .. you come in another form. But,ప్రశ్నోత్తరాల సమయం డిబేట్‌గా మారిస్తే ఎట్లా ఉంటుంది? This is not correct.ఒక్కో ప్రశ్నకు 5, 10 నిముషాలు ఉంటుంది. But, we are taking more than the required time. If this is the case, రోజుకు మూడు ప్రశ్నలే తీసుకోండి. Then let us close the debate.

శ్రీ ఇ. దయాకర రావు:- సర్,

మిస్టర్ స్పీకర్:- ఔనండీ మీరు అడిగారు ఇప్పుడు. Certain time frame ఉంటుంది ప్రతి ఇష్యూకు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు:- ఒక్కటే ప్రశ్నకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, చాలా స్పష్టంగా ఉంది. ఈ ప్రశ్నకు మినిస్టర్ గారు సమాధానం చెప్పారు. కానీ అసంపూర్ణంగా ఉంది. రైతు బజార్లు పెట్టిన ముఖ్య ఉద్దేశ్యం మధ్యదళారీలు పోవాలని, వారు ఉండకూడదని. లాభం వస్తే నేరుగా రైతులకే రావాలి. అలాగే వినియోగ దారులకు ధరలు తక్కువగా ఉండాలని పెట్టాము. అక్కడక్కడా మిడిల్ మ్యాన్ వచ్చారు. ఆ విధంగా రైతు బజార్లలో మధ్యదళారీలు మొత్తం వచ్చే అవకాశం ఉంది. దానిపైన మంత్రి గారు సమాధానం చెప్పి

యాక్షన్ తీసుకోవాలని చెప్పి డిమాండ్ చేస్తే సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. అదే మాదరిగా ఈ రోజు మనం చూస్తుంటే యూజర్ ఛార్జెస్ క్రింద రైతు బజార్లలో కూరగాయల కౌంటర్ కొరకు డ్వాక్రా మహిళల దగ్గర రు.800 లు వసూలు చేస్తున్నారు. అదే విధంగా బియ్యం అమ్ముకోవాలంటే రు.1000 లు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా మిడిల్ మ్యాన్‌ను ప్రోత్సహించే విధానాలు ఉన్నాయి. దాని పైన స్పష్టంగా నిర్ణయం తీసుకోండి. రైతు బజార్లను కాపాడండి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి అని స్పష్టంగా అడిగితే కూరగాయల ధరలు పెరుగుతున్నాయి మిగతా వాటి ధరలు పెరగడం లేదు అన్నారు. వాస్తవం కాదు. ఈరోజు మనం చూస్తే అనేక విధాలుగా ధరలు పెరిగాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్ల డీజల్, పెట్రోలు ధరలు పెరగడం ఆ విధంగా చూస్తే 5 సార్లు పెట్రోలు ధరలు, 5 సార్లు డీజిల్ ధరలు, రెండు సార్లు గ్యాస్ ధరలు పెరగడం ---

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న రైతు బజారు పైన ఉంది. డీజిల్, పెట్రోలు ధరలు అంటే వేరే రూపంలో రండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇ ప్రశ్న చూడండి. ఇటీవలి కాలంలో అత్యధిక స్థాయిలో పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? అని. అది కూడా ఉంది. అంతే కాకుండా ఇదే హౌస్‌లో మీరు చూస్తే మేమంతా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఈ రోజు ప్రజలలో చాలా వ్యతిరేకత ఉంది. ఆందోళన ఉంది. ఆ ఉద్దేశ్యంతోనే రిపీటెడ్‌గా విజ్ఞప్తి చేశాము. ఈ రోజు చూస్తే కేంద్రం కానీ, రాష్ట్రం కానీ ధరలు నియంత్రించడానికి ఆలోచన లేకుండా పోతున్నది. ప్రజలు చాలా ఆందోళన చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- Let me complete.ఈ ప్రశ్న రైతు బజారుకు సంబంధం ఉన్న ప్రశ్న. మీరు ఇప్పుడు వేసిన గ్యాస్ కానీ, ఇంకా వేరే ఇష్యూస్ relates to four to five ministers. If you are more particular about raising these things, you come in another form. Now, kindly confine to Rythu Bazar only.

శ్రీ ఇ. దయాకర రావు:- వాయిదా తీర్మానం ఇచ్చినప్పుడు క్వశ్చన్ వస్తుంది. అప్పుడు మాట్లాడమన్నారు. అందుకని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- రైతు బజారుకు రిలేటెడ్ ఇష్యూ పైన అడగండి. ప్రశ్నోత్తరాల సమయంలో నలుగురు అయిదుగురు మినిస్టర్స్ ఎలా రిప్లయ్ ఇస్తారు? వేరే రూపంలో రండి.

శ్రీ ఇ. దయాకర రావు:- మీరు హామీ ఇచ్చారు.

SPEAKER : You have to follow certain norms. Now, this is question hour and you can not convert it into a debate. I will sharply close the Question Hour by 10-45 AM.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- రైతు బజారులు నేరుగా రైతులు తీసుకువచ్చి కూరగాయలు అమ్మే దానికి లేకపోతే నిత్యావసర వస్తువులు అమ్ముకునే దానికి మనం రైతు బజార్లు పెట్టుకున్నాము. ఈ రోజు బస్‌లు కూడా ---

ఉ.10.00

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, రైతు బజార్లకు కొన్ని కన్సెషన్స్ యిచ్చి ఆ విధంగా వినియోగదార్లకు, రైతులకు లాభదాయకంగా వుండే విధంగా గతంలో మేము నిర్ణయం తీసుకున్నాము. ఈనాడు ట్రాన్స్‌పోర్టు బస్సులను నిలిపివేశారు. ఈనాడు రైతు బజార్లలో రైతులు

కాకుండా దళారులు, మధ్యవర్తులు షాప్స్ పెట్టుకొనే పరిస్థితికి వచ్చారు. దీనిపైన ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఇంత కుముందు మార్కెట్ ఫండ్ నుండి డబ్బు యిచ్చి తద్వారా రైతు బజార్లు మెయిన్‌టెయిన్ చేసేవారు. నేడు యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేసి, ఆవిధంగా వచ్చిన డబ్బుతో రైతు బజార్లు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు తప్ప నేరుగా చేయలేకపోతున్నారు. ఎస్టేట్ ఆఫీసర్స్ రైతు బజార్లను ఎప్పటికప్పుడు రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. ఇటీవలి కాలంలో రెవ్యూ చేయడం వొదిలిపెట్టి రైతు బజార్లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెబుతామని అంటున్నారు. అది వాస్తవమా? మార్కెట్ యింటర్‌వెన్షన్ ఫండ్‌కు సంబంధించి ఆనాడు రు. 100 కోట్లు ఖర్చు చేసి , ధరలు తక్కువగా వుంటే రైతుల దగ్గర కొని అవే వస్తువులను రైతు బజార్ల ద్వారా అమ్మిస్తే వినియోగదార్లకు వినియోగపడుతుందనే వుద్దేశంతో ఆనాడు ఆ రకంగా చేయడం జరిగింది. ఆ స్కీమ్ ద్వారా ఏవేవి ఎంత ధరకు కొన్నారు? ఎంత సప్లయ్ చేస్తున్నారు? జవాబు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రైతు రాజ్యంలో రైతు బజారు పేరిట రైతుకు కుచ్చుటోపీ పడుతోందనేది నా ఆందోళన, నా బాధ . ఉదాహరణకు నిమ్మకాయ పది పైసలకు కొని వినియోగదారునికి ఒక్క రూపాయకు అమ్మడం జరుగుతోంది. ఇంతకంటే దగా ఏమి వుంటుంది? కూరగాయల ధరలు 20 శాతం నుండి 50 శాతం వరకు పెరిగాయి. కానీ ఆ ఫలితం ఉత్పత్తి చేసే రైతులకు పోవడం లేదు. రైతు బజార్లకు సంబంధించి ప్రభుత్వ యింటర్‌వెన్షన్ సరిగా లేదు. భుజాలు తడుముకుంటే, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటే అవుతుందా? అందరికీ కావలసిన నిత్యావసర వస్తువులకు సంబంధించి ప్రభుత్వాన్ని ప్రాపర్‌గా రియాక్ట్ అయి తగిన చర్యలు తీసుకోమనండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, .............

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ కోఆపరేట్ చేయకపోతే , క్వశ్చన్ అవర్ శాంక్టిటీ పోతుంది. ఫ్లోర్ లీడర్స్ కోఆపరేట్ చేయాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మనం బిఏసిలో ఏమనుకున్నామో రికార్డులు తిరగవేసి మీరే పునరాలోచించండి. ప్రశ్న ప్రాముఖ్యతను బట్టి మీ డిస్క్రిషనరీ పవర్స్ ఉపయోగించి కొంత టైమ్ యివ్వవచ్చు.

మిస్టర్ స్పీకర్: 10. 45 నిముషాలకు షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ , ఎవ్విరీ థింగ్ షుడ్ బీ క్లోజ్డ్ .

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఇంపార్టెంట్ ప్రశ్న వచ్చినప్పుడు మేము రియాక్ట్ అవుతున్నాము. రైతు బజార్లకు సంబంధించిన అంశం మీద చర్చ జరుగుతోంది. ఒక రకంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లుగా మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. వాస్తవంగా కూరగాయలు, పప్పుల ధరలు పెరగడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతోందా? కేవలం మధ్య దళారులు బాగుపడుతున్నారు. రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేసి రైతాంగానికి ధర వచ్చేటట్లు , వినియోగదారునికి సరసమైన ధరకు వస్తువులు లభించేటట్లు చేస్తే బాగుంటుంది.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట): అధ్యక్షా, రైతు బజారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తీవ్రంగా వుంది. మెదక్ జిల్లాలో ఐదు రైతు బజార్లు వుంటే అందులో నాలుగు మూతబడ్డాయి. ఒకే ఒక రైతు బజారు నా నియోజకవర్గంలోని సిద్దిపేటలో నడుస్తోంది.

( ' షేమ్, షేమ్' అంటూ ప్రతిపక్షాల నుండి కేకలు )

రైతు బజార్ల నిర్వహణలో సమస్యలు తీవ్రంగా వుంటున్నాయి. ఇప్పటికి రెండు మూడు సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. రైతు బజారుకు కాంపౌండ్ వాల్ లేదు. మంచి నీటి వసతి, మరుగు దొడ్లు లేవు. వర్షం పడితే లోపల నడవలేని పరిస్థితి వుంది. రైతు బజార్లు సక్రమంగా నడుస్తే సామాన్య ప్రజానీకానికి ఉపయోగంగా వుంటుంది. అందువల్ల రైతు బజార్ల మీద ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుతున్నాను. గ్యాస్ సిలిండర్స్‌కు సంబంధించి .......

మిస్టర్ స్పీకర్: గ్యాస్ సిలిండర్స్‌కు ఈ ప్రశ్నకు సంబంధం లేదు. సపరేట్ క్వశ్చన్ వేయండి. ఇది రైతు బజార్లకు సంబంధించిన ప్రశ్న. సమాధానం కావాలంటే డిఫరెంట్ ఫార్మ్‌లో రండి.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇంత సేపు డిబేట్ చేసినా రైతు పరిస్థితి విచారించడం లేదు. ముఖ్యమంత్రి కూరగాయలు, ధాన్యాలకు సంబంధించి రైతులకు సపోర్ట్ ప్రైస్ వచ్చే విధంగా చూడాలి. ప్రస్తుతం రైతుకు ఏమీ లాభం చేకూరడం లేదు. మార్కెటింగ్ శాఖా మంత్రి రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ప్రయత్నం చేయాలి. కంజూమర్ రేట్ పెరుగుతోందని చెబుతున్నాను. పాలు లీటర్ ధర రు. 5 లేక రు.6కి అమ్ముతూ వుంటే నీరు లీటర్ రు.12 వుంది. యన్‌డిఎ సర్కార్ కాలం నుండి రేట్లు పెరుగుతున్నాయి. ఈ ధరలను అదుపులోకి తేవాలి.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ధరల పట్ల తమ అభిప్రాయాలు తెలియజేశారు. వాస్తవాలు పరిశీలించాము. ప్రభుత్వం వీటికి సంబంధించి ఏవిధంగా యింటర్‌వీన్ అయి ధరలను సిరీకరించాలనే ఆలోచనతో, చిత్తశుద్ధితో ప్రభుత్వం వుంది. గౌరవ చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ రైతుబజార్లలో డ్వాక్రా, సియంఇవై గ్రూప్స్, మధ్యదళారీలు యింటర్‌వీన్ అవుతున్నారని చెప్పారు. వారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను. డ్వాక్రా, సియంఇవై గ్రూప్స్ షాప్స్ పెట్టడం వాస్తవం . లోకల్‌గా రైతులు పండించలేని పంటలను హోల్‌సేల్ మార్కెట్ నుండి తెచ్చి డ్వాక్రా గ్రూప్స్ మినిమం కిలోకి ఒక్క రూపాయి లాభం వుండే విధంగా అమ్మాలనే ఆలోచనతో వారిని పెట్టడం జరిగింది. ఉదాహరణకు ఆలుగడ్డ మన ప్రాంతంలో పండదు. మొత్తం రైతు బజార్లలో మిడిల్‌మెన్‌ను పెట్టలేదు. 20,600 మంది రైతులకు గుర్తింపు కార్డులు యిచ్చాము. రైతులకు స్థలం ప్రత్యక్షంగా యిచ్చే విషయం ఇందాక తెలియజేశాను. రైతు బజార్లను ప్రైవేట్‌పరం చేసే ఆలోచన వుందని అన్నారు. రైతు బజార్లను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. బస్సులను క్యాన్సిల్ చేస్తున్నారని అన్నారు. నేను పత్రికల్లో చూశాను. అదే విషయం చంద్రబాబు నాయుడు గారు చెప్పి వుంటారు. బస్సులను రద్దు చేస్తున్నట్లు తెలుస్తున్నది అని పత్రికల్లో వచ్చింది. గతంలో నేను పార్లమెంట్ సభ్యునిగా వున్నప్పుడు అప్పుడు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా వున్న రాజశేఖరరెడ్డి గారు మాట్లాడింది మరునాడు పత్రికల్లో వచ్చేది. దురదృష్టం ఏమంటే ప్రస్తుతం పత్రికల్లో వచ్చింది సబ్జెక్ట్‌గా ప్రతిపక్షాల వారు తీసుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో వాస్తవాలు మాట్లాడాలి. వారి సలహాలు, సూచనలు తీసుకొని బస్సుల విషయం అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి ఆ కార్యక్రమం జరగకుండా చేసే కార్యక్రమం చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, దేనికీ సమాధానం చెప్పడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరుగుతున్నాయి. రైతు బజార్లను ఉపయోగించుకొని నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయవలసిందిగా అడిగాను. మా కాలంలోనే సియంఇవై, డ్వాక్రా గ్రూప్స్ రైతు బజార్లలో పని చేస్తున్నాయి. నేను యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చాను. ఈనాడు మీరు మాట్లాడుతున్నారు.

ఉ.10.10

అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్నది ఏమిటంటే, రైతులే కాకుండా, మధ్యదళారీలు కూడా ఉన్నారు. వీరివల్ల రైతులు రైతుబజారుకు వచ్చి అమ్ముకోలేకపోతున్నారు. రైతులు వచ్చినా బజారులో ప్లేస్ కూడా దొరకని పరిస్థితి వస్తోంది. రైతుబజార్లోని ఎస్టేట్ ఆఫీసర్లు సక్రమంగా పనిచేయడం లేదు. అదొక్కటి. రెండవది, ఈ రోజు రైతుబజార్లు నీరుగారిపోయే పరిస్థితి వస్తోంది. వీటి నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. మీరు రెవ్యూ చేయడం లేదు. దీని వల్ల కొంత వరకు రైతుబజార్లు ఉపయోగపడటం లేదు. ఒకప్పుడయితే, నెట్‌వర్కింగ్ కూడా చేసుకోమన్నాము. ఏదైనా ఒక రైతుబజారులో తక్కువ ధరలుండి, వేరే రైతు బజారులో ఎక్కువ ధరలు ఉంటే, తక్కువ ధరలు ఉన్న రైతుబజార్ల నుండి కూరగాయలు పంపించడానికి నెట్‌వర్కింగ్ పెట్టమని కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగానే గతంలో మదనపల్లి నుండి తక్కువ ధరలకు టమాటాలు కొని, రైతుబజార్లకు పంపించిన సంఘటనలున్నాయి. ఈరోజు మిమ్మల్ని అడుగుతున్నాను– మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌కు చెందిన 100 కోట్లరూ.ల ఖర్చుతో రైతులకు గిట్టుబాటు ధర లేనప్పుడు, వారి దగ్గర నుండి కొనుగోలు చేసి,ధరలు పెరిగినపుడు ఆ సరుకుల్ని రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు వినియోగదార్లకు అమ్మి, ఆ విధంగా కొంతవరకు ధరల మీద నియంత్రణ తీసుకుని రాగలిగాము. దానికి మంత్రిగారు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. పేపర్లో వచ్చినవే మేము అడుగుతున్నామని అంటున్నారు. మేము పేపర్లో వచ్చిన వాటిని ఆధారంగా చేసుకుని మాట్లాడటం లేదు. ఈరోజున రాష్ట్ర వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపుతోంది. అదే విధంగా ఇంతకు ముందు వాయిదా తీర్మానాలు ఇచ్చాము. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు కూడా మేము చేపట్టాము. నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం దీనిపైన శ్రద్ధ చూపించడం లేదు. మధ్యతరగతి, పేద కుటుంబాలు చాలా ఎక్కువగా బాధపడుతున్నారు. మేము ఎన్నోసార్లు చెప్పాము. ఒక పద్ధతి ప్రకారం పెరిగిన ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. కాబట్టి దానికి నిరశన తెలుపుతూ, మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, దురదృష్టం, ప్రధాన ప్రతిపక్షనాయకులు సమస్య పరిష్కారం కంటే, సమస్య నుండి రాజకీయ లబ్ధిపొందడానికే ప్రయత్నిస్తున్నారు. వారే ప్రజల కొరకు ఆవేదన చెందుతున్నట్లుగా ప్రజల దృష్టిని ఆకర్షించాలనే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. వారు మాట్లాడుతూ అన్నారు––డ్వాక్రా, సిఎంఇవై గ్రూపులను తామే పెట్టామన్నారు. అది అవాస్తవం. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు మహిళా గ్రూపులకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆలోచన చేశారు. వారి యొక్క ఆర్థిక పరిపుష్టత పెంచాలనే ఆలోచన చేశారు. అదే విధంగా ఇందిరా క్రాంతి పథం (ఐకెపి) గ్రూపులను పెట్టడం జరిగింది. అంతేకాకుండా, యువతీయువకులను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో సిఎంఇవై గ్రూపులను ఏర్పాటు చేశారు.

అధ్యక్షా, ఇకపోతే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. అది వాస్తవ విరుద్ధము. ఈమధ్యనే కొన్ని వస్తువుల ధరలు తగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. వారు అధికారంలో ఉన్నప్పుడు కందిపప్పు ధర రూ.28 ఉంటే, ఇప్పుడు 27 రూ.లయింది. అదే విధంగా చింతపండు 48 రూ.లు ఉంటే, ఈ రోజు రూ.31, మిరపకాయలు రూ.32 ఉంటే, ఈరోజు రూ.30 లకు తగ్గింది. అదే విధంగా పామ్‌ఆయిల్ ధర గతంలో రూ.43 ఉంటే, ఈరోజు 39 రూ.లు. అయితే అన్ని వస్తువుల ధరలు తగ్గాయని చెప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కాని, అప్పుడప్పుడు జరిగే పరిణామాల వల్ల కొన్ని వస్తువుల ధరలు పెరగడం వాస్తవమే అని ఒప్పుకుంటున్నాము. అయితే ఆ ధరల్ని స్థిరీకరించాలనే ఆలోచనతో 200 టన్నుల కందిపప్పును సేకరించి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నాము. తరువాత వారు మాట్లాడుతూ, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ద్వారా మీరు ఏమి చేశారని అడిగారు. ఇంతకు ముందే నాలుగుసార్లు చెప్పాను సభ్యులు అడిగినపుడు. ఉల్లిపాయ ధర పెరగ్గానే, దాని ధరను స్థిరీకరించాలనే ఉద్దేశ్యంతో ఇతర రాష్ట్రాల్లో

14 రూ.లు ఉన్నప్పటికీ, అక్కడ నుండి కొనుగోలు చేసి, ఇక్కడకు తీసుకుని వచ్చి రూ.7 లకే అమ్మే ప్రయత్నం చేశాము. దీనికి గాను ప్రభుత్వం రూ.46 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఈ సందర్భంగా వారికి చెపుతున్నాను. అయితే వీటన్నింటి కంటే, రాజకీయ లబ్దిని ఏ విధంగా పొందాలో ఆలోచిస్తున్నది ప్రధాన ప్రతిపక్షం. రైతుబజార్లో దళారీలను తీసుకుని వచ్చామని అంటున్నారు. వారిని ప్రోత్సహించింది, దళారీ వ్యవస్థను రైతుబజారులో ప్రవేశపెట్టింది వారే అన్న విషయం అందరికీ తెలుసు. నేను ఇటీవల రైతుబజార్లను ప్రత్యక్షంగా చూసినపుడు, అక్కడి వ్యవస్థలో కొన్ని లోపాలు కనిపించాయి. వాటిని తొలగించడానికి అక్కడికక్కడే ఉత్తర్వులిచ్చాను. అవి అమలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇంతకు ముందే చెప్పాను రైతు బజారులో 1/4 వంతు స్థలంలో రైతులే ప్రత్యక్షంగా అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వాలని, అందుకుగాను రైతుల దగ్గర ధృ వీకరణపత్రం గాని, పాస్‌బుక్ గాని, అడంగల్ కాని, ఎంఆర్ఓ ఇచ్చిన సర్టిఫికేట్ గాని వీటిలో ఏ ఒక్కటి రైతు దగ్గర ఉన్నా, అనుమతించమని చెప్పడం జరిగింది. ఏదేమైనప్పటికీ ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలియచేస్తున్నాను--ధరలను స్థిరీకరించి, ధరలను తగ్గించడానికి అవసరమైతే ఎంత డబ్బు అయినా వెచ్చించి, ప్రజలకు తక్కువ ధరలో నిత్యావసర వస్తువులను అందించాలనే ధ్యేయంతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తమరి ద్వారా గౌ.సభ్యులందరికీ తెలియచేస్తున్నాను.
ప్రశ్న నంబరు 56 కం

Mr.Speaker : This question has already been answered. Now only supplementaries.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేసి గంట అయింది. ఇదేమి అన్యాయం? సభలో మేము కూడా సభ్యులమే. మా హక్కుల్ని కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉంది. ఎంతసేపు ప్రధాన ప్రతిపక్షపార్టీ రాజకీయ దురుద్దేశ్యంతో హౌజ్ సమయాన్ని వృధా చేసుకుంటూ ఇతర సభ్యుల హక్కుల్ని కాలరాస్తోంది. కాబట్టి మా హక్కుల్ని కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉంది. లేదంటే, సభలో సంఖ్యాబలాన్ని బట్టి మాకు అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, ఇక ప్రశ్న విషయానికి వస్తే, పెట్రో బంకుల్లో కల్తీ లేదని, దాని వల్ల కాలుష్యం రావడం లేదని, బంకుల్లోని మీటర్లల్లో మోసాలు లేవని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు.

అధ్యక్షా, అసలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎన్ని పెట్రోల్ బంకులు ఉన్నాయి, ఈ బంకుల ద్వారా సరఫరా చేస్తున్న పెట్రోల్, డీజీల్‌లో కల్తీ లేదని, కొలతల్లో మోసాలు లేవంటూ ఎన్ని బంకులను మీరు నిర్ధారించారు? ఇప్పటి వరకు ఎన్ని పెట్రోలు బంకుల్ని అధికారులు తనిఖీ చేశారు? తనిఖీలో ఎంత మందిపై మీరు యాక్షన్ తీసుకున్నారు? ఎన్ని కేసులు పెట్టారు? ఈరోజున పెట్రోలు బంకుల్లో పోసే లీటర్ పెట్రోలులో 20,30 శాతం తక్కువ పోయడమే కాకుండా, 20 నుండి 30 శాతం వరకు కల్తీ కూడా ఉంటోంది. దీనిని నిరోధించే పరిస్థితి లేదు. హైదరాబాదులో విపరీతమైన కాలుష్యం ఏర్పడానికి కారణం కల్తీ పెట్రోలు, డీజిలే. యంత్రాంగంతో తనిఖీలు చేయించామని చెపుతున్నారు. నేను కాదనడం లేదు. అయితే తప్పుడు కొలతల వల్ల, కల్తీ పెట్రోల్ వల్ల వినియోగదార్లు తీవ్రంగా నష్టపోతున్నారు. వినియోగదార్ల అవసరాల్ని ఆసరాగా చేసుకుని పెట్రోల్‌బంకు యజమానులు విపరీతంగా మోసాలకు పాల్పడుతున్నారు. వీటిని కనుక అరికట్టలేకపోతే, అటు వినియోగదారుడు, ఇటు ప్రభుత్వం కూడా నష్టపోతుంది. ఎందుకంటే, కల్తీ లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉండవు. ఎంత మొత్తంలో పెట్రోలు, డీజిల్ అమ్మకాలు జరిగాయో, ఆ లెక్కలే ఉంటాయి. కాబట్టి కల్తీ మొత్తాల లెక్కలు ఉండవు, ఆ మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. వీటి మీద మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినటువంటి విషయాలను ప్రభుత్వం తీవ్రంగానే పరిగణిస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్ వరకు, ఛీఫ్ రేషనింగ్ ఆఫీసర్ యొక్క ఆధ్వర్యంలో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉ.10.20

అదే విధంగా అన్ని జిల్లాలలో జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో లీగల్ మెట్రాలజీ, డిఎస్‌పి, ఆయిల్ కంపెనీల వాళ్లందరితో కలిపి టాస్కుఫోర్సు ఉంది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో 312 పెట్రోలు పంపులు ఉన్నాయి. అందులో ఇంతవరకూ 17 కేసులు బుక్ చేయడం జరిగింది. రాష్ట్రం మొత్తంగా 2,265 పెట్రోలు పంపులు ఉన్నాయి. ఈ 7,455 సందర్భాలలో తనిఖీలు చేయడం జరిగింది. 262 శాంపిల్సు తీశాము. అదే విధంగా డెన్సిటీ టెస్టు 1178 శాంపిల్సు తీసుకున్నాం. 969 కేసులు నమోదు చేశాము. 39,171 లీటర్ల పెట్రోలు సీజ్ చేశాము. 1,05,034 లీటర్ల డీసిల్‌ను సీజ్ చేశాము. కాంపౌండింగ్ ఫీజు రూ. 34,68,200 విధించడం జరిగింది. ఇంతవరకూ 6 అడల్ట్రేషను కేసులు ఉంటే వాటి లైసెన్సులను రద్దు చేయడం జరిగింది. ఈ వేళ ఈ క్వాలిటీ అండ్ అడల్ట్రేషను అన్న దానికి దురదృష్టవశాత్తు ఫోరెన్సిక్ ల్యాబరేటరీస్‌కు పంపించిన 2-3 నెలలకు కూడా రిపోర్టులు రావడం లేదు. కోర్టులకు వెడితే ధ్రువీకరణ చేసింది 2-3 నెలల క్రితం శాంపిల్సు కదా అంటున్నారు. What is best mechanism available అని ఆలోచిస్తే, ఆస్ట్రేలియాలో ఐరాక్స్ అనే ఒక మెషిన్ ఉంది. దాని ద్వారా 2 నిమిషాల్లో ఆయిల్ కల్తీ ఉందా లేదా అన్నది నిర్ధారించే అవకాశం ఉంది. 38 మొబైల్ లేబరేటరీస్ మా ప్రభుత్వం వచ్చేక ఏర్పాటు చేయడం జరిగింది. మరో 24 మొబైల్ లేబరేటరీస్‌ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, కంపెనీలను కోరడం జరిగింది. ఐరాక్స్ మెషిన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే, మరి ఇప్పటికే దీనిని స్టడీ చేయడానికి ఉన్నత స్థాయిలో ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేశారు. అది నిర్ధారణ అయితే ఈ పొల్యూషను, అడల్ట్రేషను కంట్రోల్ చేయడానికి బాగుంటుంది.

సిటీలో పొల్యూషను గురించి చెప్పారు. సిటీలో 63,414 ఆటోలు ఉన్నాయి. అందులో ఇప్పటికే ఈ ఎల్‌పిజి ద్వారా 10,200 ఆటోలను కన్వర్టు చేయడం జరిగింది. 13 ఎల్‌పిజి పంపింగ్ స్టేషన్సు ఉన్నాయి. మరో 12 కొత్త స్టేషన్సు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నాము. కొలతలలో గాని, అడల్ట్రేషను గాని లేకుండా నాణ్యమైన ఆయిల్‌ను సరఫరా చేసి, పొల్యూషను లేకుండా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, నేను స్ట్రెయిట్‌గా క్వశ్చన్ అడుగుతున్నాను. మంత్రి గారు ముందు చెప్పారు, అసలు కల్తీ లేదని, మోసం లేదని అన్నారు. మరి కేసులు దీని మీద బుక్ అయ్యాయి? మరి కేసులు బుక్ చెయ్యడానికి కారణం ఏమిటి? కొలతలలో మోసం లేనపుడు కేసులు వేల కొద్ది ఎందుకు పెట్టారు? ఎంత మంది మీద యాక్షను తీసుకున్నారు? ఎన్ని సంవత్సరాల నుంచి ఈ కేసులు బుక్ చేశారు? కొలతలలో కేసులు పెట్టారా? మోసాల మీద కేసులు పెట్టారా? ఇది లక్షలాది మంది వినియోగదారులకు సంబంధించిన విషయం. దీని మీద చాలా కుంభకోణాలు ఉన్నాయి. కాబట్టి దీని మీద మొత్తం అవకతవకల మీద ఒక హౌస్ కమిటీని వేస్తే తప్ప న్యాయం జరగదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : బ్లాంకెట్‌గా మొత్తం అడల్ట్రేషను ఉందా, మొత్తం పొల్యూషను ఉందా, మొత్తం కల్తీలలో మోసం ఉందా అంటే నేను అవును అని ఎట్లా చెబుతాను? లేదని చెబుతాను. ఎక్కడ ఉన్నాయో స్పష్టంగా చెప్పాను. 6 అడల్ట్రేషను కేసులు ప్రూవ్‌అయితే లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని చెప్పేను. కొలతలులో 969 కేసులు నమోదు చేయడమే కాకుండా రూ.34,68,000 పెనాల్టీ వేయడం కూడా జరిగింది. లక్ష లీటర్ల డీసిలు, 39 వేల లీటర్ల పెట్రోలును సీజ్ చేయడం జరిగిందని చెప్పేను. ఎవరినీ ఉపేక్షించే సమస్య లేదు. ఈ రోజు ఇబ్బందులు ఉన్నాయి. అడల్ట్రేషను నిర్ధారణ 2-3 మాసాలకు కూడా కావడం లేదు. అందువల్ల ఐరాక్స్ మెషిన్ ద్వారా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

## రాష్ట్రంలో పంచాయతీల పునర్విభజన

ప్రశ్న నెం.57(4186)

సర్వశ్రీ ఎన్. జనార్దన రెడ్డి, పి. కేశవ్, సిహెచ్. రాజేశ్వర రావు, కె. కళా వెంకటరావు, ఎన్. అమరనాథరెడ్డి, జిఎస్ఎస్ శివాజి–గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో పంచాయతీల విభజనను ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందా?

ఆ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ. విభజనను చేపట్టడం కోసం ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు, కార్య విధానాల వివరాలు ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకర రెడ్డి ) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, ప్రభుత్వం వద్ద విభజన కోరుతూ ఎన్ని గ్రామ పంచాయతీలు ఇంతవరకూ దరఖాస్తు చేసుకున్నాయి? లేక ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా, గ్రామాలను రీగ్రూపింగు చేసి, గ్రామ పంచాయతీలను కుదించాలని ప్రభుత్వం ఏమైనా ప్రతిపాదన చేసే ఆలోచన చేస్తోందా? మేము ఒకవేళ గ్రామ పంచాయతీలను రీగ్రూపింగు చేసి, ఎక్కువ ఉన్న వాటిని తగ్గించాలని అనుకుంటే మార్గదర్శక సూత్రాలు ఏమైనా ఇష్యూ చేశారా? దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదీ లేదు కానీ, కొంత డిస్కషను మాత్రం వివిధ సంఘాల నుంచి వచ్చింది. ఈ మధ్య 73–74 ఎమెండుమెంటు జరిగేక డివల్యూషన్ ఆఫ్ పవర్సు మీకు తెలియంది కాదు. పవర్సు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ సందర్భంగా పంచాయతీ ప్రెసిడెంట్సు, కొన్ని జడ్‌పి ప్రెసిడెంట్సు, జడ్‌పి మెంబర్సు పంచాయతీరాజ్ సిస్టంలో కేరళలోను, బెంగాల్‌లోను, కర్ణాటకలోను బాగా జరుగుతున్నదన్నారు. అక్కడకు మేము వెళ్లి చూడటం జరిగింది. ఆ సందర్భంగా ఒక ఆలోచన మాత్రం వచ్చింది తప్ప ఇదేదో అక్కడ ప్రభుత్వం వైపు నుంచి ప్రభుత్వం ఏదో చేయబోతోందని కాదు. వివిధ సంఘాలు, వివిధ పథకాలు, వ్యక్తులు డిస్కషను చేస్తున్నారు. ఈవేళ రాష్ట్రంలో 21,943 పంచాయతీలు ఉన్నాయి. వీటి జనాభా 300 నుంచి 30 వేల వరకు ఉంది. అయితే ఈ మధ్య కొత్తగా మునిసిపాలిటీలు ఏర్పడిన సందర్భంగా 118 పంచాయతీలు తగ్గాయి. ఈ రోజుకి 21,825 పంచాయతీలు ఉన్నాయి. డివల్యూషన్ ఆఫ్ పవర్సు వచ్చినపుడు కొంతమంది అధికారులను కొత్తగా నియమించవలసి వస్తుంది. పవర్సును, విధులను సక్రమంగా నిర్వహించడానికి ఇది జరుగుతుంది. ఇది ఏ ఒక్క పార్టీకో, ప్రభుత్వానికో, ప్రతిష్టకో సంబంధించింది కాదు. సంఘానికి సంబంధించింది. ఒక కార్యక్రమం ఏదైనా చేస్తే, అందరి సమ్మతితో చేయాలనే తప్ప ప్రభుత్వం ఏకపక్షంగా చేయాలనే ఉద్దేశ్యం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మిగతా ప్రతిపక్షాలు కూడా ఈ రకంగా చేస్తే మంచిదేమో. ఎందుకంటే, బెంగాల్‌లో పంచాయతీలు మినిమం 10 వేలు ఉంది. కేరళలో 30 వేలు పైగా ఉంది. దీనిని ఆలోచన చేసినపుడు ఏ రకంగా చేస్తే బాగుంటుందో తర్జనభర్జన జరుగుతోంది తప్ప, నిర్ణయం తీసుకోలేము.

ఉ.10.30

డా ఎన్ . జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రీసెంట్‌గా జరిగిన క్యాబినెట్ మీటింగ్ తరువాత పత్రికలలో వచ్చింది . గ్రామపంచాయతీలను కుదించడంలేదు . ఉన్నది ఉన్నట్లుగా ఉంచుతున్నాము అని వచ్చింది . మంత్రిగారు ఢిల్లీవెళ్లి నపుడు పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు , మేము ఆలోచిస్తున్నాము అని చెప్పారు . వారు కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు కానీ మాకు ఏమీ లేదు . ఒకవేళ గ్రామపంచాయతీలను కుదించాలని అనుకుంటే మార్గదర్శక సూత్రాలను తెలియజేస్తే బాగుంటుందని మాయొక్క కోరిక . అన్ని పక్షాలతో సంప్రదించుతామని చెబుతున్నారు . అటువంటి ఆలోచన ఉంటే, ఎప్పటిలోగా అమలుచేస్తారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ జె . సి దివాకర రెడ్డి : అధ్యక్షా, మళ్లీ చెబుతున్నాను . అందరి అభిప్రాయం తీసుకుని, అందరికీ సమ్మతమైన పద్ధతిలో చేయాలి తప్ప ఏకపక్షంగా చేయాలని లేదు . లోక్‌సత్తా ఇప్పటికే ఆ ప్రయత్నం ప్రారంభించింది . చాలామంది అపోజిషన్ సభ్యులు, అధికారపార్టీ సభ్యులు, ఇతరరాజకీయపార్టీ నాయకులతో మాట్లాడినట్లు చెబుతున్నారు . మీటింగ్ కూడా ఏర్పాటుచేసి అందరినీ పిలుస్తామని చెబుతున్నారు . ఈ రోజు మీ అభిప్రాయం చెప్పగలిగితే మంచిది . అందరికీ సమ్మతమైన విధంగా చేయాలనేది ప్రభుత్వం ఆలోచన తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, వారి ప్రతిపాదన చెప్పమని అడిగితే, మమ్ములను మా ప్రతిపాదన అడుగుతున్నారు . ముందుగా ప్రభుత్వం వద్ద ఉన్న ప్రతిపాదన మా ముందుంచితే దానిపై మా అభిప్రాయం చెబుతాము .

శ్రీ జె . సి దివాకర రెడ్డి : అధ్యక్షా, ఆల్‌పార్టీ మీటింగ్ జరిగినపుడు, ప్రభుత్వం తన అభిప్రాయం చెప్పడం జరుగుతుంది . వారి అభిప్రాయం వారు ఇస్తే మంచిది . ఎన్నికలకు ముందే మీటింగ్ పెట్టుకుందాము .

## బంగారం వ్యాపారులకు హాల్‌మార్కు లైసెన్సు

ప్రశ్న నెం .58(4315)

సర్వశ్రీ టి . గోపాలకృష్ణ, ఎస్ . ఉదయభాను, బి . కృష్ణార్జున చౌదరి, టి . నరసింహం – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన, ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ . హాల్‌మార్క్ బంగారాన్ని స్వచ్ఛమైనదిగా , మంచి నాణ్యత కల బంగారంగా గుర్తించిన విషయం వాస్తవమేనా ?

ఆ . మన రాష్ట్రం నుండి చాలా తక్కువ మంది బంగారం వ్యాపారం దుకాణాల వారు భారత ప్రమాణాల సంస్థ నుండి హాల్‌మార్క్ లైసెన్సును పొందిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ . బి . ఎ . ఎస్ నుండి హాల్‌మార్క్ లైసెన్సును పొందవలసిందిగా మన రాష్ట్రంలోని వ్యాపారస్థులను ప్రభుత్వం పట్టుబడుతున్న విషయం వాస్తవమేనా ?

**వ్యవసాయ, ఉద్యానవన, లీగల్ మెట్రాలజీ వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి):**

అ. అవునండీ .

ఆ. అవునండీ .

ఇ. భారత ప్రమాణాల సంస్థ నుండి హాల్‌మార్క్ లైసెన్సును పొందవలసిందిగా రాష్ట్రప్రభుత్వం బంగారం వ్యాపారస్థులకు సలహా ఇవ్వడం జరుగుతుంది. హాల్‌మార్క్ సర్టిఫికేషన్ పొందడం ఇప్పటివరకు ఐచ్ఛికం. లైసెన్సు పొందాలని ఆసక్తి ఉన్నవారు పొందవచ్చు.

శ్రీ టి. గోపాలకృష్ణ (పెద్దాపురం): అధ్యక్షా, చాలా సంతోషం. మూడు ప్రశ్నలు పోయిన తరువాత నాలుగవ ప్రశ్నకు నాకు ఇప్పించారు. సాధారణంగా ప్రశ్న అసెంబ్లీలో వస్తుంది అంటే, మా నియోజకవర్గాలలో, నా ఇంట్లో చెప్పుకుంటాము. మా క్వశ్చన్ వస్తుంది టివి దగ్గర వుండి చూడండి అని చెబుతాము. ఇప్పటికి మూడు క్వశ్చన్స్ పోయిన తరువాత ఈ క్వశ్చన్ వస్తుంది అని చెబితే మా వాళ్ల ఎవరూ నమ్మరు, ఎవరూ టివి చూడరు. అందువలన గొడవ వచ్చే క్వశ్చన్స్‌ను వెనక్కు తెమ్మని మా అందరి తరఫున కోరుతున్నాను. బంగారం వాడకం పురుషులు వాడుతారు, స్త్రీలు వాడుతారు, దేవుళ్ల కూడా వాడుతారు. పురుషులు కేవలం చెవిపోగులు, బ్రాస్‌లెట్స్ వంటి వాటికి వాడితే, దేవుళ్లకు బంగారం రేకులు, ఆభరణాలు పెడుతున్నారు. బంగారం కొనేవారిని మోసం చేస్తున్నారు. ఇంకొక లోహం అందులో కలిపి 22 క్యారెట్ బంగారం కొనుగోలుచేస్తే, అది 18 క్యారెట్‌కు వస్తుంది. ఇంకొక విషయం, 935 లైసెన్సులకు మన ఆంధ్రప్రదేశ్‌లో 55 లైసెన్సులు మాత్రమే తీసుకున్నారు చాలా తక్కువగా తీసుకున్నారు. తమిళనాడులో 127, కేరళలో 127 షాపులకు ఉంటే మనకు ఏమీ లేదు. మీ ద్వారా కోరేది లైసెన్సు తప్పనిసరిగా చేయాలి. మరొక విషయం దేశవ్యాప్తంగా 18 నగరాలలో శాంపుల్స్ ఇస్తే 12 శాతం మాత్రమే నాణ్యత వచ్చింది. మన రాష్ట్రంలో, హైదరాబాదులో ఒక్కటి కూడా నాణ్యత రాలేదు. బంగారంలో చాలా మోసం జరుగుతున్నది కాబట్టి దీనిని గుర్తించాలని మంత్రివర్యులను కోరుతున్నాను. బి.ఐ.ఎస్ వారి హాల్ మార్కెటింగ్ మనకు లేదు. బాంబేలో 4, చెన్నైలో 3 ఉన్నాయి. అందువలన మంత్రిగారిని కోరేది బి.ఐ.ఎస్ తరఫున హాల్ మార్కెటింగ్ పెడితే బాగుంటుందని కోరుతున్నాను. మోసం ఎక్కువగా జరుగుతున్నది. 22 క్యారెట్ అని బంగారం కొన్న కొన్ని రోజులకే నల్లబడిపోతున్నది. దేవుడు కాబట్టి ఏమీచేయలేక శపించి వేస్తుంటే తరువాత మనకు ఏదో జరుగుతున్నది. మానవులం ఏదన్నా గొడవకు వెళితే పోలీసు కేసులు పెడుతున్నారు. అందువలన బి.ఐ.ఎస్ మార్కెటింగ్ సెంటర్లను పెట్టాలనీ, గొడవ వచ్చే క్వశ్చన్స్‌ను వెనక్కువేసి, ముందు మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో 25 వేల బంగారం షాపులు ఉన్నాయి. వాటిలో హైదరాబాదులో 2300 ఉన్నాయి. ఇంతవరకు లీగల్ మెట్రాలజి డిపార్ట్‌మెంట్ 3374 షాపులను తనిఖీ చేశారు. వారికి కేవలం తూకం వరకే అధికారం ఉంటుంది. నాణ్యత పరిశీలించే అధికారం మాత్రం లేదు. ఏది ఏమైనా హాల్‌మార్క్ లైసన్సు పొందినవారు 49 షాపులు మాత్రమే వున్నారు. వారి ఇష్టం ఉంటే తీసుకోవచ్చు, లేకుంటే లేదు. ఇది కంపల్సరీ కాదు. హైదరాబాద్‌లో కూడా బి. ఐ. ఎస్ సెంటరు, హాల్ మార్క్ బంగారానికి లైసెన్సు ఇచ్చేది ఉంది. త్వరలోనే సంబంధిత అధికారులతో, బి. ఐ. ఎస్ వారితోను, గోల్డ్ మర్చెంట్స్ అసోసియేషన్ వారిని పిలిపించి, సమావేశం ఏర్పాటుచేసి, వినియోగదారులకు మోసం జరగకుండా, నాణ్యమైన 24 క్యారెట్ స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేయడానికి అవకాశం ఉండేవిధంగా అన్ని జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ టి గోపాలకృష్ణ: అధ్యక్షా, మనం టివి, ఫ్రిజ్ వంటివి కొంటే 5 సంవత్సరాల గ్యారంటి ఉంటుంది. కారు కొంటే 2 సంవత్సరాల వారంటీ ఇస్తున్నారు. బంగారానికి ఇవ్వకపోతే ఎట్లా ? అది దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గోపాలకృష్ణ గారిని అభినందిస్తున్నాను. వారికి రాష్ట్రంలో వున్న మహిళా లోకం జేజేలు పలుకుతుంది. అసెంబ్లీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఈ సభలో ఈ సబ్జక్టు, బంగారం నాణ్యత గురించి మాట్లాడిన సందర్భం లేదు. గోపాలకృష్ణగారు చాలా సున్నితమైన అంశం మన రాష్ట్ర గోల్డెన్ జూబిలీ సందర్భంగా

మాట్లాడారు .  దీనిని ఆషామాషీగా తీసుకోవలసిన అవసరం లేదు .  ఖచ్చితంగా దీనికి త్వరలోనే ఒక ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటుచేసి అపారమైన నాలెడ్జి కలిగిన గోపాలకృష్ణగారిని కూడా ఆహ్వానించి వినియోగదారులకు నాణ్యమైన బంగారం మోసం జరగకుండా చేసే విధానాన్ని రూపొందించడం జరుగుతుంది .

## సిమెంట్ కర్మాగారాలకు అమ్మకపు పన్ను ప్రోత్సావాకాలు

ప్రశ్న నెం . 59(4269)

శ్రీ జి ముకుంద రెడ్డి – గౌరవనీయులైన వాణిజ్యపన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. ఆంధ్రప్రదేశ్‌లో 30 . 9 .2005 తేదీ నాటికి మినహాయింపు లేదా వాయిదా రూపంలో అమ్మకం పన్ను ప్రోత్సాహకాలను పొందుతున్న సిమెంటు ప్లాంట్ల వివరాలేమిటి ?

ఆ. ఆధారంతో పాటు అర్హత గల సిమెంటు ప్లాంట్ల వారీగా ఇవ్వబడిన అమ్మకంపన్ను మినహాయింపు/ వాయిదా మొత్తం ఎంత ?

ఇ. ఆ సిమెంటు ప్లాంట్లు ఎంత కాలం వరకు అట్టి మినహాయింపు/వాయిదాకు అర్హత కలిగివుంటాయి ?

**వాణిజ్యపన్నుల శాఖమంత్రి (శ్రీ కొణతాల రామకృష్ణ)ః**

అ 1 . అమ్మకం పన్ను మినహాయింపు పొందుతున్న సిమెంటుప్లాంట్లు .... 53

2 . అమ్మకంపన్ను వాయిదా పొందుతున్న సిమెంటు ప్లాంట్లు .... 18

ఆ 1 . మంజూరు చేసిన అమ్మకంపన్ను మినహాయింపు మొత్తం రు .311,74,87,241–00

2 .మంజూరుచేసిన అమ్మకం పన్ను వాయిదా రు.1303,83,58,190–00

ఇ. 1. 3 . 10 .1997 వరకు ప్రోత్సాహకాలు మంజూరు చేయబడిన, అమ్మకం పన్ను హాలిడేను వినియోగించుకుంటున్న పారిశ్రామిక యూనిట్లు 5 సంవత్సరాల పాటు మినహాయింపుకు అర్హత కలిగివుంటాయి . పన్ను వాయిదాను వినియోగించుకుంటున్న పరిశ్రమలు తమ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిన తేదీ నుండి 10 సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలకు అర్హత కలిగవుంటాయి .

2 . 15 .11 .1995 నుండి 31 .3 .2000 రకు ప్రోత్సాహకాలు మంజూరు చేయబడిన, అమ్మకం పన్ను హాలిడేను వినియోగించుకుంటున్న పారిశ్రామిక యూనిట్లు 7 సంవత్సరాల పాటు మినహాయింపుకు అర్హత కలిగవుంటాయి . పన్ను వాయిదాను వినియోగించుకుంటున్న యూనిట్లు తమ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిన తేదీ నుండి 14 సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలకు అర్హత కలిగివుంటాయి .

ఉ.10.40

శ్రీ జి.ముకుంద రెడ్డి (పెద్దపల్లి)ః అధ్యక్షా, ‘ వాట్ ’ ప్రవేశపెట్టిన తరువాత గతంలో అమ్మకం పన్ను మినహాయింపు ఇవ్వడం కాని, లేక పన్ను వాయిదా పొందిన సిమెంట్ పరిశ్రమలు ఏవైతే వున్నాయో, వాటికి ఈ పథకం వర్తింపజేసి అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ? అదే విధంగా సేల్స్ టాక్స్ మినహాయింపు కాని, లేక సేల్స్ టాక్స్ వాయిదా పొందిన పరిశ్రమలు, కేంద్ర ‘ వాట్ ’ కమిటీ నిర్దేశించిన గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా వున్నాయా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ కె.రామకృష్ణ ః అధ్యక్షా, సిమెంట్ పరిశ్రమ కాని, ఇతర పరిశ్రమలకు కాని, ‘ వాట్ ’ అమలులోకి వచ్చిన తరువాత ఎటువంటి ఎగ్జెంప్షన్స్ ఇచ్చే అవకాశమే లేదు. గతంలో 2000 సంవత్సరంలో ఇవ్వకూడదనే నిర్ణయం యూనిఫాం ఫ్లోర్ రేట్స్

ఎంపవర్‌మెంట్ కమిటీ యొక్క దేశ వ్యాప్తంగా జరిగిన మీటింగ్‌లో రాష్ట్రాలన్నీ కలసి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం ఎటువంటి ఎగ్జెంప్షన్స్ లేవు. 31-3-2002 కు ముందర నిర్మాణంలో వుండి పూర్తి కాని పరిశ్రమలకు 2002 వరకూ మినహాయింపులు ఇవ్వడం జరిగింది. సిమెంట్ పరిశ్రమకు గతంలో 16 శాతం టాక్స్ వుండేది. ఇప్పుడు ' వాట్ ' వచ్చిన తరువాత 12.5 శాతానికి దానిని తగ్గించడం జరిగింది. ఇందువల్ల రాష్ట్రం రు.75 కోట్ల ఆదాయాన్ని కోల్పోవడం జరిగింది.

అయితే ఈ నూతన పారిశ్రామిక విధానంలో కొత్తగా పరిశ్రమలను పెట్టిన కొన్ని క్యాటగిరీల వారికి కట్టిన సేల్స్ టాక్స్‌లో 25 శాతం తిరిగి రిఫండ్ ఇచ్చే మెకానిజమ్ ను కొత్తగా పెట్టడం జరిగింది. అంతే తప్ప, ' వాట్ ' విషయంలో, సిమెంట్‌కు సంబంధించి అన్ని రాష్ట్రాలకూ యునిఫామ్‌గా ఒకే రేటు వుంటుంది.

## హోం గార్డుల వేతనాలు

ప్రశ్న నెం.60(4045)

శ్రీ ఆర్ సూర్య ప్రకాశ రావు, శ్రీ పి.జనార్ధన రెడ్డి - గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) పోలీసుల విధుల నిర్వహణలో సహకరిస్తూ, వారితోపాటు పని చేస్తున్న హోం గార్డుల సంఖ్య ఎంత, ఈ హోం గార్డులలో మహిళలు కూడా వున్నారా ?

ఆ) ఆ హోం గార్డుల వేతనాలు చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా ?

ఇ) పోలీసు రిక్రూట్‌మెంట్‌లో హోం గార్డులకు ప్రాధాన్యం ఇవ్వడమవుతున్నదా ? అయితే వారికి కేటాయించిన శాతం ఎంత ?

**గౌరవనీయ హోమ్ శాఖా మంత్రి (శ్రీ కె.జానా రెడ్డి ):**

అ) నేరాలకు సంబంధించిన పని పెట్రోలింగ్, వి.ఐ.పి. బందోబస్తు విధులు, శాంతి భద్రతల నిర్వహణ, రహస్య సమాచార సేకరణ మొదలైన విధుల నిర్వహణలో 20,792 మంది హోం గార్డులు పోలీసు సిబ్బందితో పని చేస్తున్నారు. స్థానిక పోలీసులతో సుమారు 1100 మంది మహిళా హోం గార్డులు పని చేస్తున్నారు.

ఆ) హోం గార్డులు వాలంటీర్లు, వారు రెగ్యులరు ప్రభుత్వ ఉద్యోగులు కారు. అందువలన వారికి వేతనాలను చెల్లించడం లేదు. వారికి రోజుకు రు.75/- డ్యూటీ అలవెన్సును చెల్లించడ మవుతున్నది.

ఇ) హోం గార్డుల కోటా నుండి పోలీసు కానిస్టేబుళ్ల ఎంపికలో 5 సంవత్సరాల వయోపరిమితి సడలింపును, స్థానిక పోలీసు కానిస్టేబుళ్ల ఎంపికలో 10 శాతం రిజర్వేషనును, ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీసు ఎంపికలో 20 శాతం రిజర్వేషనును సమకూర్చడమవుతున్నది.

శ్రీ ఆర్.సూర్య ప్రకాశ రావు (రాజమండ్రి) ః అధ్యక్షా, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతోపాటు హోం గార్డులు చాలా ప్రధానమైన పాత్రను పోషిస్తున్నారు. ఒకప్పుడు అవసరానికి వాహనాలను వాడితే, కార్ల కంపెనీలు ఇచ్చే రాయితీలకు ఆకర్షింపబడి కాని, బ్యాంకులు ఇచ్చే రాయితీలకు ఆకర్షింపబడి కాని, విలాసాలకు కాని కార్ల వినియోగం ఎక్కువ కావడం వల్ల, ఒకసారి బయటకు వస్తే, తిరిగి ఇంటికి ఎప్పుడు చేరతామో తెలియని పరిస్థితులు వున్నాయి. మంత్రిగారి

సమాధానంలో 20,792 మంది హోం గార్డులు వున్నారని పేర్కొన్నప్పటికీ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఆ సంఖ్యను పెంచిన విషయం వాస్తవమా, కాదా ?

అట్లాగే, హోం గార్డులకు ఇచ్చే వేతనాలకు సంబంధించి, మనం రు.75/- చెల్లిస్తూ వుంటే, కేంద్రంలో రు.189 చెల్లిస్తుండగా, మన తూర్పుగోదావరి జిల్లాకు ప్రక్కనున్న యానాంలో హోమ్ గార్డులకు రు.240 ఇవ్వడం జరుగుతోంది. అట్లాగే వారికి ఇస్తున్న అలవెన్సులు కూడా చాలా స్వల్పంగా వుంటున్నాయి.

వారు చేస్తున్న సేవలకు వున్న ప్రాముఖ్యత దృష్ట్యా వారికిస్తున్న అలవెన్సులను పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. చనిపోయిన వారికి రు.20,000 ఇస్తున్నారు. పెళ్లిళ్లు, చదువుల విషయంలో చాలా స్వల్పమైన మొత్తాలను ఇస్తున్నారు. వారు చేస్తున్న సేవలకు గాను వారి అలెవెన్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా వున్నదా ? వి.వి.ఐ.పి.లు వచ్చినపుడు వేసే బందోబస్తు డ్యూటీలకు హాజరయ్యేందుకు గాను, వారికి బస్సు పాస్ రాయితీ ఇచ్చే ఆలోచన ప్రభుత్వం వద్ద వున్నదా ?

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, 2004 సంవత్సరంలోనే వారికిచ్చే అలవెన్స్‌లను రు.50 నుంచి 75 కు పెంచడం జరిగింది. ఇంకా పెంచాలని వారి యొక్క అభ్యర్థన వున్నది. అది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. తప్పకుండా వచ్చే సంవత్సరంలో దానిని పరిశీలించడం జరుగుతుంది. అట్లాగే, వారికి ఇచ్చే ఇతర సౌకర్యాల విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది. రిజర్వేషన్ మాత్రం సఫీషియంట్‌గా వారు కోరిన విధంగా ఇస్తున్నాము.

శ్రీ ఆర్. సూర్య ప్రకాశ రావు : అధ్యక్షా, గతంలో బడ్జెట్‌ను విడుదల చేయకపోవడం వల్ల వారికి రావలసిన మొత్తాలు అలాగే వుండిపోయాయి. మరి వారికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించేందుకు గాను, బడ్జెట్‌ను ఎప్పుడు రిలీజ్ చేస్తారు ?

శ్రీ కె.జానా రెడ్డి : వారికిచ్చే మొత్తం అలవెన్సుల బకాయిలను ఈ నెలాఖరులోగా రిలీజ్ చేయడం జరుగుతుంది.

MR. SPEAKER : Now, the question hour is over. The first postponed question (no.4247) has again been postponed at the request of the member. Now, the second postponed question No.4180, Minister for Health, Medical and Family Welfare.

## ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు

ప్రశ్న నెం.38(4180)

శ్రీ డి.శ్రీధర్ బాబు – గౌరవనీయులైన ఆర్థిక, ఎస్ ఎస్ అండ్ ఎల్, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందా ?

ఆ) అయితే, ఈ నిర్ణయం ఎప్పటి నుండి అమలులోకి వస్తుంది ?

ఇ) ప్రైవేటు ప్రాక్టీసు చేయని అట్టి ప్రభుత్వ డాక్టర్లకు ప్రత్యేక అలవెన్సును ఇచ్చే ప్రతిపాదన ఏమైనా వున్నదా ?

**ఆర్థిక, ఎస్ ఎస్ అండ్ ఎల్, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు (శ్రీ కె.రోశయ్య):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) లేదండీ

శ్రీ డి.శ్రీధర్ బాబు (మంథని) : అధ్యక్షా, వైద్య రంగంలో వున్న డాక్టర్ల కొరతను దృష్టిలో పెట్టుకుని గౌరవ మంత్రిగారు పేదలకు వైద్యుల సేవలను చేరువలోనికి తీసుకు రావడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా ? 1987లో అప్పటి ప్రభుత్వం ప్రైవేటు ప్రాక్టీసును బ్యాన్ చేసి, నిషేధం పెట్టడం వల్ల, గడచిన 18 సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఎంత వరకూ లభ్యమైంది ?
ఉ.10.50

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లకు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకొనే విధంగా అనుమతులు ఇవ్వాలి. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పేదవారు ఇదే విషయాన్ని కోరుతున్నారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, పి.హెచ్.సి.లు మారుమూల ప్రాంతాల్లో ఉంటున్న పేదవారు, ఎస్.సి. ఎస్.టి. మరియు బలహీన వర్గాలకు సంబంధించిన వారికి కనీస సౌకర్యాలు లేకుండా, డాక్టర్లు అక్కడకు వెళ్లే నేపద్యం లేకుండా ఉన్న సందర్భంలో, తప్పకుండా వారికి వైద్యం అందించే అవకాశం వస్తుంది. అందుకని ఈ హెల్త్ సెక్టర్‌లో పూర్తి స్థాయిలో రిఫామ్స్ తీసుకువస్తే తప్ప, వసతులు పూర్తి స్థాయిలో కల్పిస్తే తప్ప, మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలను అందించలేము. దీని విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేను మంత్రిగార్ని కోరుతున్నాను. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మాదిరిగా 'డే క్లీనిక్స్' విషయమై కూడా మంత్రి గారు ఆలోచించాలని కోరుతునాము. వీటి వల్ల ప్రాథమిక ఆరోగ్యం, ఆసుపత్రుల్లో మెడికల్ సర్వీసులు, టీచింగ్ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా పోయి, ఈనాడు మంచి కార్యక్రమాలు తీసుకొనే విధంగా ఉంటుంది. ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుంది. ప్రజలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలను తీసుకురావచ్చని తెలియజేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- 1987వ సంవత్సరంలో కీ.శే. ఎన్.టి.రామారావు గారి ప్రభుత్వం, ప్రైవేటు ప్రాక్టీస్‌పై అధ్యయనం చేసి ప్రైవేటు ప్రాక్టీసుని నిషేధించింది. పేద ప్రజలు ప్రయివేటు ప్రాక్టీస్ ఉండాలని కోరుతున్నట్లు ఇంతకు ముందు శ్రీధర్ బాబు గారుచెప్పారు. వాస్తవంగా, చూస్తే పి.హెచ్.సిల్లో డాక్టర్ల విధులు వేరుగా ఉంటాయి. ఫ్యామిలీ వెల్ఫేర్, అంటువ్యాధులు వచ్చిన సందర్భాల్లో, నేషనల్ ప్రోగ్రామ్స్ కానీ, మలేరియా కంట్రోల్, ఫైలేరియా కంట్రోల్, ఎయిడ్స్ కంట్రోల్ వంటి విషయాలపై ప్రజలను ఎడ్యుకేట్ చేసి, అన్ని కార్యక్రమాలను చేపట్టే బాధ్యత వీరికి ఉంటుంది. అప్పుడప్పుడు ఈ ఎపిడమిక్స్ అవుట్ బ్రేక్ అయినప్పుడు సబ్ సెంటర్లను, గ్రామలను విజిట్‌చేయాల్సి ఉంటుంది. ప్రయివేటు ప్రాక్టీస్‌కి అనుమతిస్తే, ఆ సమయానికి, ఆ ప్రదేశములో రావాలనే కోరిక ఉన్నా వారు, వేరే ప్రాంతంలో ఉండడం వల్ల రాలేకపోతారు. కాబట్టి ఈ ప్రోగ్రామ్స్ దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ పి.హెచ్.సి.లకు చెందిన డాక్టర్లకు పెయిడ్ క్లీనిక్స్ పోతే సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని, కాబట్టి ప్రైవేటు ప్రాక్టీస్‌కి అనుమతి ఇవ్వవద్దని కోరుతున్నాను. డాక్టర్లకు జీతాలను పెంచాలనుకొంటే పెంచండి. నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్ అధికంగా ఇవ్వండి. అభ్యంతరం లేదు. టీచింగ్ ఆసుపత్రుల్లో ఉన్న డాక్టర్లకు యూ.జి.సి. స్కేల్ ఇచ్చి 'నిమ్స్' తరహాలో పే స్కేల్స్ ఇస్తే వారు సంతోషంగా పేద ప్రజలకు సేవచేస్తారని తెలియజేస్తున్నాను. మళ్లీ ఈ జీ.ఓ.ని తిరగదోడి పరిస్థితులను తేవద్దని మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :-అధ్యక్షా, అనుభవజ్ఞులైన ఆరోగ్య శాఖ మంత్రి గారు, ఆరోగ్య శాఖలో సంస్కరణలు తెస్తూ, శాఖను ప్రక్షళన చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను బట్టి తెలుస్తోంది. ప్రభుత్వ డాక్టర్ల 'ప్రైవేటు ప్రాక్టీస్' కు సంబంధించి కొంత చర్చ జరిగింది, ఇంకా కొంత చర్చ జరగాల్సిన అవసరం ఉంది. పి.హెచ్.సి.ల్లో డాక్టర్లు, సిబ్బంది ఉండడం లేదు. ప్రయివేటు ప్రాక్టీసుకి సంబంధించి, ప్రాథమిక ఆరోగ్య స్థాయిలో ఉంటే తప్పు ఏమీ లేదని నా అభిప్రాయం. టీచింగ్ స్టాఫ్‌కి సంబంధించి, యూ.జీ.సి.

స్కేల్ అమలు చేయాలని, డిస్ట్రిక్ట్ మరియు ఇతర ఆసుపత్రులకు సంబంధించిన విషయాలపై కొంత చర్చ జరిగి, ప్రజలకు సౌలభ్యంగా ఉండేట్లు నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

డా. సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట) :- అధ్యక్షా, వాస్తవంగా డాక్టర్స్ వృత్తి పవిత్రమైంది. ఈ వృత్తితో అందరికి సేవ చేసే అవకాశం వారికి ఉంది. ఈ రోజు మారుమూల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లో ఈ మధ్య వెయ్యి మంది డాక్టర్లని ప్రభుత్వం నియమించింది. అయితే, చాలా మంది జాయిన్ కాలేదు. డాక్టర్లు పట్టణాలకే పరిమితమౌతున్న సందర్భంలో, ప్రయివేటు ప్రాక్టీస్‌కి పర్మిషన్ ఇస్తే వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తూ, అక్కడ ఉండే మండల హెడ్ క్వార్టర్స్‌లో, పెద్ద పద్ద గ్రామాల్లో పి.హెచ్.సి.ల్లో ఉండి వారు ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. ఏన్నో రకాలైన వసతులు అందించి, ప్రైవేటు ప్రాక్టీస్‌కి అనుమతి ఇస్తే ప్రజలకు ప్రభుత్వానికి కూడా బాగుటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇప్పటి వరకు గత రెండు, మూడు మాసాలుగా చాలాసార్లు డాక్టర్ అర్హత కలిగి ఉన్న శాసనసభ్యులను కలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. ప్రతిపక్ష పార్టీల్లో ముఖ్యంగా డాక్టరైన వారి సలహాలు తీసుకొంటున్నాను. పార్టీల ఆలోచనను కూడా తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాను. వైద్య సేవా రం గంలో ఉన్న ప్రముఖుల యొక్క అభిప్రాయాలను, మా ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారు మొన్ననే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రిప్రజంటేటీవ్‌లతోనూ, సీనియర్ డాక్టర్లతోనూ, ఫ్యాకల్టీలతోనూ సుదీర్ఘంగా చర్చిస్తున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితి తృప్తిగా ఉందని చెప్పడం లేదు. గతంలో జనార్ధనరెడ్డి గారు గానీ, ఇతరత్రా, ప్రభుత్వంలో ఎవరు ఉన్నా కానీ కొన్ని ప్రయత్నాలు చేశారు. ఆసుపత్రుల వాతావరణాన్ని మెరుగుపరచాలి. డాక్టర్ల సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న భావంతో 1983వ సంవత్సరంలో పెద్దలు ఎన్.టి.రామారావు గారు ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీస్‌పై టోటల్ బ్యాన్ పెట్టారు. దాదాపు నాలుగు సంవత్సరాల పాటు కోర్టులోనూ, బయటా వివాదం జరిగింది. 1987వ సంవత్సరంలో ఒక జి.ఓ. జారీ చేశారు. 1987ముందు రిక్రూట్ అయిన వారికి బ్యాన్ ఉంటుంది కానీ, నాన్‌ప్రాక్టీసింగ్ అలవెన్స్ ఇస్తామని, 1987 తరువాత రిక్రూట్ అయిన వారికి నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్‌ఇవ్వలేమని, బాన్ మాత్రం ఉంటుందని చెప్పారు. డాక్టర్లు అనేక సార్లు ప్రభుత్వానికి రిప్రజంట్ చేయడం జరిగింది. 2002వ సంవత్సరంలో అప్పుడు ఉన్న ప్రభుత్వం దీని విషయమై కొంత ఆలోచన చేసింది. ప్రయివేటు ప్రాక్టీస్ అనుమతిస్తే, ఎంత మేరకు అనుమతించాలి అన్న దానిపై సమగ్రమైన ఆలోచన చేసేందుకు క్యాబినెట్ సబ్ కమిటిని కాన్‌స్టిట్యూట్ చేశారు. వారు 4.5.2002న క్యాబినెట్ సబ్ కమిటి చేసిన రికమండేషన్ లోని ఒక పోర్షన్‌ని చదివి వినిపిస్తాను. "The discrimination of pre 1987 and post 1987 doctors in regard to private practice and payment of NPPA should be done away keeping in view the ground realities including the need to treat all doctors in the department equably and on the principles of equal work and equal pay. "

ఉ.11.00

ఒక రెకమెండేషన్ పాస్ చేశారు. అయితే దాని మీద ఆనాటి గవర్నమెంట్ ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం తొందరపడి ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం చేయలేదు. అందరితో ఈ విషయమై ఎంతో చర్చించడం జరిగింది. ఇప్పుడు నాగం జనార్దన రెడ్డి గారు ఇంతకు ముందు ఉన్న దానిని కొనసాగించండని చెప్పారు. పిహెచ్‌సిలలో పని చేసే డాక్టర్సుకు అనేక విధులు ఉన్నాయి. వాటిని వారు నిర్వహించలేకపోతున్నారు, కాబట్టి వారికి మీరు ప్రైవేట్ ప్రాక్టీసుకు అనుమతి ఇచ్చినట్లయితే, తమ వృత్తిపై ఎక్కువ శ్రద్ధ చూపుతారనే మాట చెప్పారు. మరొక మాట, పెద్దలు వెంకట రెడ్డి గారు, మిగిలిన సభ్యులు కూడా ఈ విషయమే చెప్పారు. మొన్న సభ్యులు నగేష్ గారు కూడా ఈ విషయమై మాట్లాడారు. ఈ విషయంలో డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్సు ఉన్నాయి. జనార్దనరెడ్డి గారికి, మిగిలిన వారికి నేను మనవి చేసేదేమంటే, మేము దీనిని ప్రెస్టీజియస్ ఇష్యూగా తీసుకుని మీరు బ్యాన్ పెట్టారు కదాని మేము తీసివేయడం, మేము పెట్టామని మీరు ఏదో

అనడం, లేదా ఇంకేదో చేస్తామని కాదు. ఏదైనా మంచి పని చేస్తే , ఆ పని మేము చేసినా, ఇంకెవరు చేసినా మా సహకారం అందజేయడానికే మేము ఉన్నాం తప్ప , ఇది ఎవరికీ ప్రిస్టేజియస్ అని అనుకోనక్కరలేదు.

మేము నూటికి నూరు పాళ్లు నిజంగా 1000 మంది డాక్టర్సుకు రెగ్యులర్ పే స్కేల్సు ఇచ్చి అపాయింట్ చేయాలనుకున్నాము. అంతకు ముందు కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్ జరిగేవి. ఆ విధంగా ప్రయోజనం లేదనుకున్నాము. కారణం, ఆ విధంగా డాక్టర్సు కాంట్రాక్టు మీద పని చేస్తూ ఉంటే మానసికంగా వారు ఇంత చదువు చదివి, ఇంత క్వాలిఫికేషన్ సంపాదించిన తర్వాత ఈ విధంగా డైలీ వేజ్ కాంట్రాక్ట్‌మీద పని చేస్తున్నామనే బాధ, న్యూనతా భావన వారిలో ఉంటుంది. దానితో వారు బాగా పని చేయలేరు అని తలచాము. అందువల్ల మన రాజశేఖర రెడ్డి గారు తాను రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత 1000 మంది డాక్టర్సును పే స్కేల్సు మీద రిక్రూట్ చేయవలసిందిగా చెప్పారు. ఆ విధంగా పే స్కేల్సు మీద రిక్రూట్ చేయడానికి మేము ప్రయత్నిస్తున్నాము. అయినప్పటికీ కూడా ఎక్కడా ఆ వెకెన్సీలు ఫిలప్ కావడం లేదు. ఒకవేళ ఎక్కడైనా కాగితాల మీద ఫిలప్ అయి, 10 మంది డాక్టర్సును అపాయింట్‌మెంట్ ఆర్డర్సు ఇచ్చినప్పటికీ, అందులో ఆరుగురు మాత్రమే ఆర్డర్సు తీసుకున్నారు. ఆ తీసుకున్న ఆరుగురిలో నలుగురు తమను సికింద్రాబాదుకో, వైజాగ్‌కో పోస్టు వేయవలసిందిగా అడుగుతున్నారు. ఇది చాలా తీవ్రమైన సమస్యగా ఉంది.

దీని అంతరార్థం ఏమంటే పిహెచ్‌సి ఎక్కడైతే ఉందో అక్కడ డాక్టరు నివాసం ఉండే విధంగా వాతావరణాన్ని మనం తీసుకు రావాలి. అతనికి ఇస్తున్న పే స్కేలు అధికంగా లేని మాటను మనం అందరం అంగీకరిస్తున్న మాట వాస్తవం . అందుకే ఇందాక జనార్ధన రెడ్డి గారు మాట్లాడుతూ, పే స్కేల్సు రివైజు చేయమని మాతో చెప్పారు. పే స్కేల్సు రివైజు చేస్తే డాక్టర్సు అక్కడ తప్పకుండా ఉంటారని, మీరు మీ అనుభవ రీత్యా అనుకుంటున్నారా? ఎన్‌పిపిఎ మూడువేల రూపాయలో , ఎంతో కొంత ఏజెన్సీ ఏరియా ఎలవెన్సుగా ఇస్తున్నారు. ఇప్పుడు ఏజెన్సీ ఏరియాలలో 153 పోస్టులు అతి కష్టం మీద ఫిలప్ అయి, నెలకు రూ.3 వేల ఏజెన్సీ ఎలొవెన్సు ఇస్తున్నామంటే, పిహెచ్‌సిలలో డాక్టర్సుగా చేరిన వారు ఉన్నారు. అయితే, ఈ రోజుకి మన శాసన సభ సమావేశాలు ప్రారంభమై వారం రోజులైంది. ఇప్పటికే , ఆ విధంగా డాక్టర్సుగా జాయిన్ అయిన వారు తమకు పట్టణాలలో అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ నా దగ్గరకు రెండు కేసులు వచ్చాయి. పదేళ్ల బాండు రాశాము, రూ.3 వేల అలవెన్సు తీసుకుంటున్నారు. ఆ విధంగా నోటిఫైడ్ ఏరియాలో రిక్రూట్ అయ్యారు. అయినా కూడా వారికి రోశయ్య గారూ మీరు సహాయం చెయ్యండని నలుగురు ఎమ్మెల్యేలు నన్ను అడుగుతున్నారు. సికిందరాబాదు, వైజాగ్‌లలో వారిని వెయ్యండని అంటున్నారు. ఇలా ఉన్నటువంటి వాస్తవాలను దయచేసి అందరూ అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. ఈ విషయమై సదుద్దేశంతో , సరిగా ఆలోచించి, తగు విధంగా చర్యలు తీసుకోవాలి.

మొన్న మిత్రులు కిషన్ రెడ్డి గారిని పిలిచి, ఇతరులను అందరిని పిలిచి ఈ విషయమై అడుగుతున్నాను. జనార్ధన రెడ్డి గారు కూడా వైద్యుడు. తాను వైద్యునిగా ప్రాక్టీస్ చేసిన అనుభవం కలిగి ఉన్న వారు. ఇదివరకు మేమేదో బ్యాన్ అన్నాం కదా. మరి మేమిప్పుడు బ్యాన్ కాదు అనే మాట వారు అనడం కొంచె ం కష్టంగా ఉంటుంది. నేను వారి నుండి అలాంటి మాట వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. ఇదొక్కటే కాదు, త్వరలో చాలా సంస్కరణలు తీసుకురావాలని మేము కోరుకుంటున్నాం. గాంధీ హాస్పిటల్‌ని మనం రూ.117 కోట్లు ఖర్చు పెట్టి కట్టాము. అది అత్యంత మోడరన్ హాస్పిటల్. అందులో 9 లిఫ్టులు పెట్టాము. అయితే, అందులో 8 లిఫ్టులు పని చేయడం లేదు. వాటిని చూచే వారెవరూ లేరు. Cath Lab, X-Ray Machines పని చేయడం లేదు. ఏళ్ల తరబడి మనం దీనికి ఏ మేరకు ఖర్చు పెట్టామో అందరికీ తెలుసు. అయినప్పటికీ, అక్కడ పరిస్థితులను ఇలాగే ఉండటం అనేది సరికాదు. మనం ఖచ్చితంగా కొన్ని మార్పులు తీసుకురావాలి. ఆ మార్పులు చేయడంలో మీరు పొలిటికల్ రీజన్సుతో విభేదించి, చేయడం మంచిది కాదు. మన అందరం కలిసి పని చేద్దాం. మన అందరి లక్ష్యం ఒకటే. మీ లక్ష్యం, నా లక్ష్యం కూడ. ముఖ్యమంత్రి గారి

ఆతృత మేరకు మంచి వైద్య సేవలు ప్రజానీకానికి అందించాలని. దానికి కావలసిన వాతావరణం మనం కల్పిద్దాం. అందుకు అవసరమైన ఎక్సర్‌సైజును ప్రభుత్వం తరఫున చేస్తున్నాము. The Government will make a Policy Statement. ఆ విధంగా ఒక డెసిషన్ తీసుకున్నాము. మొన్న సాయంకాలం ఏలూరు ఇండియన్ మెడికల్ ఏసోసియేషన్ స్టేట్ లెవెల్ కాన్ఫరెన్సులో వాళ్లు అక్కడ కూడా సందర్భవశాత్తూ, దీని గురించి అనేక మంది మిత్రులు మాట్లాడటం జరిగింది. అవకాశం దొరికినప్పుడల్లా ప్రజా ప్రతినిధులు, డాక్టర్సు రిటైర్ అయిన వారు , మేధావులు అందరి సలహాలను మనం తీసుకున్నాము. గవర్నమెంట్ ఏదో బ్లైండ్‌గా, వన్‌సైడెడ్‌గా, మొండిగా ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోదు. హెచ్చుమంది అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో అది తప్పదు అని దయచేసి సభ్యులు దీనిని గమనించాలని సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ప్రైయివేట్ ప్రాక్టీసు విషయంలో ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. 370 జిఓ ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు 1987 నుంచి చదివి పాస్ అయిన డాక్టర్సు ప్రైయివేటు ప్రాక్టీసు చేసుకోవచ్చుననీ, ఆ తర్వాత పాస్ అయిన వారికి ఆ విధంగా ప్రాక్టీసు చేసుకునే అవకాశం లేకుండా, ఎన్‌పిపిఎ విషయంలో తెలుగు దేశం ప్రభుత్వం ఘోరమైన అన్యాయం చేసింది. దాని వల్ల ప్రజలు అందరూ దారణమైన పరిస్థితిని అనుభవిస్తున్నారని , ఈ విషయం ఇప్పుడే కాదు గత అసెంబ్లీ సమావేశాలలో కూడా మేము చెప్పాం . దయచేసి మీ అబ్జెక్షన్సు ఉంటే చెప్పండి కానీ నేను ఒక్కటే కోరుతున్నాను. పిహెచ్‌సి డాక్టర్సుకు ఖచ్చితంగా ప్రైయివేటు ప్రాక్టీసు చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలి అఖిల పక్షాలను పిలచి ఈ విషయం అడిగితే 9 పార్టీల వారు ఇందుకు ఒప్పుకున్నాము. ఇది ఎందుకు కావాలనుకుంటున్నామంటే దాదాపు 80 శాతం ఆర్‌ఎమ్‌పి డాక్టర్సు గ్రామాలలో ఉంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం 140 పట్టణాలలో రాష్ట్రం మొత్తం మీద డాక్టర్సును కేంద్రీ కృత వైద్య సేవలు అందజేస్తున్నారు. కాబట్టి ఆ డాక్టర్సుకు ప్రభుత్వం హాస్పటల్స్‌లో సేవచేసే సమయం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకూ , లేక 4.00 గంటల వరకో డ్యూటీ సమయం పెట్టి ఆ తర్వాత వారు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకునే అవకాశం ఎందుకు కల్పించరు? ఎందుకు లేదు? వ్యవసాయదారుడు వ్యవసాయం చేసుకుంటూ, ఎమ్మెల్యేగా సేవ చేస్తున్నాడు, మంత్రిగా ఉండి, ముఖ్యమంత్రిగా ఉండి వ్యవసాయం చేస్తున్నారు. కోడెల శివ ప్రసాద్ గారు, నాగం జనార్ధన రెడ్డి గారు డాక్టర్సుగా ప్రాక్టీసు చేస్తున్నారు. అదే విధంగా ఉద్యోగం చేస్తున్న డాక్టర్సు ఖచ్చితంగా ప్రైయివేటు ప్రాక్టీసు చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా టీచింగ్ హాస్పటల్స్‌లో పనిచేసే వారికి మనం యుజిసి స్కేల్సు ఇవ్వాలని , మెజారిటీ సభ్యులం కోరాము. దాని తర్వాత , డాక్టర్సు రూ. 10 వేలు, 15 వేలు సంపాదించుకునే వారు ఉన్నారు. వారికి కనీసం కారు కొనుక్కునే పరిస్థితి లేదు. వారికి ఈ నాడు వస్తున్న ఆ సంపాదన ఈ నాడు కారు పెట్రోలుకు కూడా సరిపోదు. వాస్తవాలను గమనంలోకి తీసుకున్నట్లయితే ప్రైయివెటైజేషన్, గ్లోబలైజేషన్ అంటున్న ఈ సమయంలో ఈ డాక్టర్సు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నాగేశ్వర రెడ్డి గారు, వెంకట్రావు వంటి వారెవరో రోజుకు డాక్టర్సుగా రూ. లక్షలు సంపాదిస్తున్నారు అనుకోవచ్చు. అందరూ అదే విధంగా సంపాదిస్తున్నారు అనుకోవద్దు సార్. గ్రామాలలో ఉన్నటువంటి డాక్టర్సు ఎవరూ కూడా ఈనాడు కారు కొనుక్కునే పరిస్థితి లేదు. ప్రైయివేటు విద్యాసంస్థలు పెట్టినప్పుడు, ఆ ఇన్‌స్టిట్యూట్స్ నుంచి పదవ తరగతి పాస్ కాని వ్యక్తి కూడా బాగా సంపాదించి, కారు కొనుక్కునే పరిస్థితి ఈ రోజు ఉంది పిల్లలను బాగా చదివించుకునే పరిస్థితిలో వారు ఉన్నారు. కానీ ఈ రోజు గ్రామాలలో పని చేస్తున్న డాక్టర్సు తమ పిల్లలను చదివించుకునే పరిస్థితి లేదు. ఒక డాక్టరు కావాలంటే 33 , 35 సంవత్సరాల వయసు అవుతుంది. ఆ విధంగా అంత కష్టపడి డాక్టరు చదివిన ఆ వ్యక్తికి ప్రయివేటుగా ప్రాక్టీసు పెట్టుకునే అవకాశం పిహెచ్‌సి లలో ఖచ్చితంగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. దివాకర్‌రావు (లక్సెట్టిపేట) : అధ్యక్షా గవర్నమెంట్ డాక్టరుకు ప్రైయివేటు ప్రాక్టీసు పెట్టుకునే అవకాశం ఇస్తే బాగుంటుంది. ఒక సందర్భంలో మన మాజీ మంత్రి గారు దీనిని వ్యతిరేకించడం అందరికీ చాలా బాధగా ఉంది. గ్రామాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు డాక్టర్సు పోరు. వెళ్లిన వారు కూడా అవసరమైతే లీవు పెడుతున్నారు, లేదా మరీ అవసరం అయితే రిజైన్ కూడా చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి ఒక మంచి కార్యక్రమం తీసుకుంటే , కాంగ్రెసు వారు అన్నారు, కాబట్టి వారిని విమర్శించడం మంచిది కాదు. ఒక చిన్న సూచన. ఈ రోజు ప్రైయివేటు ప్రాక్టీసు చేసుకునేందుకు ఈ డాక్టర్సుకు అనుమతి ఇస్తే బాగుంటుంది. అప్పుడే వారు ఖచ్చితంగా గ్రామాలలో డాక్టర్సుగా ప్రజలకు తమ సేవలను అందచేసే అవకాశం ఉంటుంది. స్పీకరు గారూ, మా దగ్గర ఆదిలాబాద్ జిల్లాలో మేము ఎంత ప్రయత్నం చేసినా హాస్పటల్‌లో డాక్టరు రాలేదు. ఈ రోజు కూడా అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంచిర్యాల ఏరియాలో 100 కు పైగా ప్రైయివేటు హాస్పటల్స్ ఉన్నాయి. గవర్నమెంటు హాస్పటల్‌లో ఆర్థోపెడిక్ డాక్టరు గత ఒకటిన్నర సంవత్సరాలుగా లేడు. ఇక్కడకు రమ్మని అడిగితే ఎవరూ రాలేదు. ప్రైయివేటు హాస్పటలుకు వెళ్లి ఆ డాక్టరును పర్సనల్‌గా పోయి రావలసిందిగా మేము అడిగినప్పటికీ , కాంట్రాక్టుకు పని చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. మా సూచన ఏమంటే స్పెసిఫిక్‌గా డాక్టరు లేరు కాబట్టి అలాంటి వారిని గవర్నమెంటు డాక్టరుగా వేసుకుని అతనికి ప్రైయివేటుగా ప్రాక్టీసు పెట్టుకునే అవకాశం కల్పించినట్లయితే బాగుంటుంది.
ఉ.11.10

ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెసిఫిక్‌గా కాంట్రాక్టు బేసెస్‌లో చేసినట్లైతే, ప్రభుత్వ ఆసుపత్రిలలో పేదలకు ట్రీట్‌మెంటు చేసే అవకాశం కల్గుతుంది. ఆ కాంట్రాక్టు బేసెస్ వాళ్లకు తక్కువ ఫీజ్ ఇచ్చే పద్ధతిలో పేదలకు అవకాశం కల్పించాలి. 2 సంవత్సరాల నుంచి వేలాదిమంది ప్రయివేటు ఆసుపత్రులకు పోవడంవల్ల చాలా ఇబ్బంది కల్గుతుంది.ఆ అవకాశం కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎస్. శైల జనాథ్ (సింగనమల): అధ్యక్షా, ఈ ప్రయివేటు ప్రాక్టీస్ అనే మాట వినిపించడం కాదు అల్‌రెడీ కొన్ని స్టేట్సులో ప్రాక్టీస్ చేస్తున్నారు. డాక్టర్సు సాధారణ అందరి ప్రభుత్వ ఉద్యోగులుగా అనుకోవద్దండీ. అనంతపూర్ మెడికల్ కాలేజిలో 42 మందికి పోస్టింగ్ ఇస్తే 42 మంది జాయిన్ కా ని పరిస్థితి ఉన్నది. కర్నాటకలో 4 గంటల తరువాత వాళ్లు ఓన్ ప్రాక్టీస్ చేసుకొనే అవకాశం వున్నది. అట్లాగే మధ్యప్రదేశ్‌లో వున్నది. మహారాష్ట్రలో లిమిటెడ్ ప్రాక్టీస్ చేసే అవకాశం వున్నది. దీనివల్ల నూటికి నూరు భాగాలు రూరల్ ప్రాంతంలో హస్పటల్సులో వైద్యులు ఉంటారని హామీ లేకపోయినా, 80 శాతం మంది ఉన్నట్లు లెక్కలు తెలియచేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టంగా చెప్పాలి. గతంలో ప్రభుత్వ వైద్యులు స్ట్రైక్ చేసినప్పుడు సానుకూలంగా పరిశీలించారు. 87 డిస్‌క్రిషన్స్ తీసి వేస్తాము అని ఫర్దర్ సిటింగ్‌లో ఆ రోజు హామీ ఇచ్చారు. ఈ రోజు నిధులు పేరుతో పెద్దాయన మాట్లాడడం మంచిది కాదు. నిజంగా ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్సు ప్రభుత్వ ఉద్యోగులలాగా ఉండాలి అంటే ఆకర్ష ణీయంగా లేని జీతాలు ఉన్నాయి. కనీసం ప్రయివేటు ప్రాక్టీస్ ఎలౌ చేస్తే ఖచ్చితంగా 80 శాతం మంది రూరల్ ప్రాంతాలలో వుంటారు. కాబట్టి ఆ విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగామేము ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు చాలా ఉదారంగా వైద్యం అందించే ఆందోళనతో మాట్లాడినా సుస్పష్టంగా ప్రజలకు అర్థం అవుతుంది . నేను అనేది ఏమంటే సంస్కరణలకు గతంలో ప్రభుత్వం ఒప్పుకొంది . ఈ సంస్కరణలు రెండు ఫేజ్‌లు, మొదట ఫేజ్ తీసుకొని మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కట్టినారు. ఈ రెండవ ఫేజ్‌కు సంబంధించి అప్పు 800 కోట్ల రూపాయలు రావడానికి వీలుందని పత్రికల్లో చూసినాము. దాంట్లో ఉన్నటువంటి చరిత్ర ప్రకారంగా చేశారు. అడిషనల్‌గా ప్రభుత్వ సహాయం నోచుకోదు. ప్రయివేటుపరం కాబోతుంది అనేటటువంటి ఒక ఆలోచన వున్నది. ఆ సంస్కరణలకు లోబడి లేదా ఉదారమైన వైద్యం లేకపోతే ప్రజలను పరిగణ నలోకి తీసుకొని ప్రజలకు వైద్యం అందించాలనే

చెబుతున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి ప్రయివేటు ప్రాక్టీస్ అంటే కొంత కష్టం వస్తుంది అంటున్నారు. మంత్రిగారు ఈ రోజు మీటింగ్ పెడుతున్నట్లు వున్నది.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్):అధ్యక్షా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రోశయ్యగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇప్పటికే 4,5 సార్లు అన్ని పార్టీలను పిల్చి వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టవలసిన సంస్కరణల గురించి సవివరంగా వారు మాట్లాడడం జరిగింది. ఏ రకమైన బేషజాలకుపోకుండా మీరు మంచి సలహా చెప్పండి తప్పకుండా స్వీకరిస్తామని చెప్పడం కూడా జరిగింది. నిజంగా మనందరి తరుపున వారిని అభినందిస్తున్నాను. ప్రజలయొక్క క్షేమం దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం వున్నది. ప్రయివేటు ప్రాక్టీస్ లేకపోతే ప్రజల సంక్షేమం దృష్టిలోపెట్టుకొని నిర్ణయాలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, రోజు ఉదయం 8.30 గంటలకు అసెంబ్లీకి వస్తాను, అసెంబ్లీఅయిపోయే దాకా కూర్చొంటున్నాను. మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఇటీవల టివిలు పెట్టినారు ఊళ్లకు పోయినప్పుడు నీవు ఎందుకు మాట్లాడడం లేదని మమ్ములను అడుగుతున్నారు ఆ అవస్థ కూడా ఉన్నది. కాయగూరల నుంచి ఇంతసేపు మాట్లాడినారు, పంటలు చెడిపోయిన రైతుల గురించి మాట్లాడ లేదు. ఇది మంచి సమస్య దీనికి మాకు అవకాశం ఇవ్వండి, ఇవ్వకపోతే ఎట్లా? మేము మారు మూల ప్రాంతాలలో ఉన్నాము. మాకు నక్సలైట్స ప్రాబ్లమ్ ఉన్నది మీ అందరికి తెలుసు. మా దగ్గరకు జగిత్యాల నుంచి డాక్టర్ వచ్చి రెండు గంటలు కూర్చొని పోతున్నాడు. ప్రయివేటు ప్రాక్టీస్ ఇంతవరకు లేని దాని మీద లీగలైజ్ చేయడం మన కార్యక్రమం. అందరు ప్రయివేటు ప్రాక్టీస్ చేసుకుంటున్నారు. కాబట్టి మా గ్రామాలకు డాక్టర్స్ రావాలంటే ప్రయివేటు ప్రాక్టీస్‌కు అనుమతించవలసిన అవసరం ఉన్నది. గతంలో తెలుగు దేశం ప్రభుత్వంలో రాయికల్ అనే గ్రామంలో పిహెచ్ సెంటర్ బిల్డింగ్‌కు 42 లక్షల రూపాయలు ఇచ్చారు. బిల్డింగ్ కట్టిన తరువాత ప్రభుత్వం రద్దు అయినపోయిన తరువాత మళ్లీ 42 లక్షల రూపాయలు ఇచ్చారు. కోటి రూపాయలతో బిల్డింగ్ కట్టినారు. పిహెచ్ సెంటర్లో డాక్టర్ లేరు, స్టాఫ్ లేరు.

శ్రీ కె.పార్ధసారధి (ఉయ్యూరు):అధ్యక్షా, గవర్నమెంటు డాక్టర్ ప్రయివేటు ప్రాక్టీస్ ఎలా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వున్నది. దానిని మేము వ్యతిరేకించడం లేదు. బిలో పావర్టీలైన్ వాళ్లకి తప్పకుండా ఉచిత వైద్యం అందించాల్సిన అవసరం వున్నది . ప్రతి డాక్టరుకు ప్రయివేటు ప్రాక్టీస్ వున్నది కాబట్టి ఎవరు వచ్చినా సరే సాయంత్రం ప్రయివేటు ప్రాక్టీస్ టైమ్‌లో రమ్మన మని చేప్పే పరిస్థితి వున్నది. కాబట్టి బిపిఎల్ ఫ్యామిలి, పేద వారికి ఎట్టి పరిస్థితిలోను ఉచిత వైద్యం అందించే బాధ్యత ప్రజాప్రభుత్వం పైన వున్నది. ప్రతి గవర్నమెంటు ఆసుపత్రిలో ఇసిజి మిషన్సు పనిచేయకుండా చేయించి బ్లాక్‌మెయిలింగ్ ట్యాక్టీస్‌తో కొంతమంది ఆనందిస్తున్నారు. వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలలి, అవి పని చేయడం లేదని వైద్యం మొత్తం ప్రయివేటుకు అప్పగిస్తామనడం అది తప్పు.

డా.డి. వెంకటేశ్వరరావు (పర్చూరు): అధ్యక్షా, సమస్య డాక్టర్ అక్కడ ఉండడంలేదు, మనం పోస్టు చేసినా కూడా వెళ్లడం లే దు అనేటటువంటి ప్రధానమైన సమస్య. దాని నుంచి ఉత్పన్నమైనటువంటి దానిని రూపు మాపడానికి ప్రయివేటు ప్రాక్టీస్ ఏదన్నా ఇస్తే వాళ్లు ఉంటారని చెప్పబడుతున్నారు. ప్రయివేటులో చాలా జీతబత్యాలు ఉండడంవల్ల లేకపోతే ప్రయివేటు ఎక్కువగా రావడంవల్ల ఇవాళ ప్రభుత్వ ఉద్యోగులు ఉండడంలేదు. జబ్బు ఇది అయితే మందు వేరే వెయ్యడం ఇక్కడ జరుగుతున్న వ్యవహారం . ముఖ్యమంత్రిగారు డాక్టరే, నేను డాక్టర్‌నే. ఇవాళ ఇంటర్ మీడియట్‌లో అత్యధికంగా మార్కులు వచ్చిన, ఫస్టు క్లాస్ స్టూడెంట్సు అందరు కూడా ఎంబిబిఎస్ చదువుతున్నారు. ఈ సంవత్సరం 45 లక్షల రూపాయలు పెట్టి చదివిస్తున్నారు. ఇవాళ పిహెచ్‌సిలలో గ్రామాలకు వెళ్లి , లేకపోతే 5, 10 వేల రూపాయలకు ఉద్యోగం ఎందుకు చేస్తారు. మనం ఎన్ని ఊహించినా కూడా వాళ్లు వెళ్లినా కూడా చేయలేరు. ఇవాళ ఇంటర్ మీడియట్‌లో ర్యాంక్ వచ్చినటువంటి వాళ్లు ఆప్పు

చేసుకుంటారు. వాళ్లు గ్రామాలో ఉండడానికి వెళతారా? వెళ్లరు. ఈ సమస్యకు పరిష్కారం ఎట్లా? గ్రామలో పిహెచ్‌సి స్థాయిలో బేసిక్ లేకపోతే తాలుకా స్థాయిలో ఒక డాక్టర్ పనిచేయాలంటే ఈ నాడు లక్షల ఖర్చు పెట్టి చదివితే , అక్క డ వచ్చేటటువంటి జబ్బులు డైయేరియా, ఫీవర్, హెడ్‌ఏక్, మలేరియా, కామన్‌గా ఉంటాయి. వీటికి ఒక ఇంటర్ మీడియట్ డాక్టర్ ఉండాలి. దానిని పిహెచ్‌సి డాక్టర్ అంటారో బేసిక్ డాక్టర్ అంటారో కానీ 4 సంవత్సరాల కోర్సు ఏదయినా కనిపెట్టి ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో చేయాల్సిన అవసరం ఉన్నది. అయితే కేంద్ర పరిధిలో లేకుంటే కూడా మనం కోర్సును తయారు చేసి ప్రతి జిల్లాకు ఒక కాలేజి ఏర్పాటు చేయాలి. దీనికి పెద్దగాఖర్చుపెట్టాల్సిన అవసరం లేదు. 4 సంవత్సరాలలో 2 సంవత్సరాలు ప్రాక్టీస్ ఆసుపత్రిలో కనుక చేయిస్తే తప్పకుండా పిహెచ్‌సిలో కామన్‌గా డాక్టర్ అనే వాడు దొరకడానికి అవకాశం వుంటుంది. అటువంటి డాక్టర్‌ను మన శాలరీతో పోస్టు చేయండి. పిహెచ్‌సిలలో అటువంటి వ్యవస్థ గురించి. ఒకసారి ఆలోచించండి. మనకు, దేశానికి మార్గదర్శకత్వం అవుతుంది. తప్పకుండా ఇటువంటి డాక్టర్సు కోకొల్లలుగా కావాలి, 20,30 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఏదో రాజకీయం కోసమని నేను మాట్లాడటంలేదు. ఒక్కసారి మనం ప్రైవేట్ ప్రాక్టీస్ ఎలౌ చేసిన తరువాత నియంత్రణ ఎట్లా ఉంటుంది? అధ్యక్షా, సాధారణంగా పి.హెచ్.సి.లలో జాతీయ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలలో తీసుకునే ప్రోగ్రామ్స్ ఉంటాయి. వారికి రోజు మొత్తమే సరిపోదు. 5 గంటలనుండి ప్రైవేట్ ప్రాక్టీస్ ఎలౌ చేస్తామని అంటున్నారు. 5 గంటలకు ఆ డాక్టర్ ఎక్కడ ఏ ఊర్లో ఉన్నప్పటికీ అంతకుముందు ఎవరికైనా అపాయింట్‌మెంట్ ఇచ్చి ఉంటే ప్రైవేట్ ప్రాక్టీస్‌కు వెళ్లాలనే ఆలోచన ఉంటుందిగాని మరొక ధ్యాస ఉండదు. అందువలననే దీనిని మీరు మరొక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. 1987లో కేబినెట్ సబ్‌కమిటి వేసిన మాట వాస్తవమే. ఎన్.పి.పి.ఎ. విషయంలో వేశాముగాని ప్రైవేట్ ప్రాక్టీస్ విషయంలో కాదు. ఎన్.పి.పి.ఎ.ను డిస్‌క్రిమినేట్ చేయకూడదు, 1987 ముందు ఉన్నవారికి దానిని ఇస్తూ 1987 తరువాత వారికి ఇవ్వకుండా ఉండటం కరెక్ట్ కాదని ఆనాడు కేబినెట్ సబ్‌కమిటి నిర్ణయం తీసుకోవటం జరిగింది. అదేవిధంగా మంత్రిగారితో, ముఖ్యమంత్రిగారితో విజ్ఞప్తిచేస్తున్నాను. డాక్టర్స్‌కు ఇన్‌సెంటివ్స్ ఇవ్వండి. రిమోట్ ఏరియాస్‌లో పనిచేసే డాక్టర్స్‌కు జీతాలు పెంచండి. నలభై, యాభై, అరవై లక్షలకు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ సీట్లు సంపాదిస్తున్నారు. 50% వరకు సీట్లను ఇన్‌సర్వీస్‌వారికి రిజర్వ్‌చేయండి. అప్పుడు ఈ సీట్లన్నీ ఫిల్ అయ్యే అవకాశం ఉన్నది. ఆనాడు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ట్రైబల్ హెల్త్ సర్వీస్ పేరుతో ఒక సర్వీస్ క్రియేట్‌చేస్తే ఆనాడు 257 మంది జాయిన్ అయ్యారు. వారికి ఇన్‌సెంటివ్స్ ఇచ్చాము. పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో రెండు సంవత్సరాలే చేసినప్పటికీ వారికి ఆనాడు అర్హత ఇచ్చాము. ఆవిధంగా ఇన్‌సెంటివ్స్ ఇచ్చి ఎంకరేజ్ చేశాము. ఈనాడు ప్రైవేట్ ప్రాక్టీస్‌ను ఎలౌ చేయటం చేస్తే చాలా తప్పు చేసినట్లు అవుతుంది. దయచేసి ఆలోచించండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, ప్రతిఒక్కరికీ వైద్యసేవలు అందించాలనేది ప్రభుత్వ ఆలోచన. నేను మారుమూల ప్రాంతంనుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. గత 6 సంవత్సరాలుగా మా ప్రాంతానికి సంబంధించి మంథని, మాధేపూర్‌లలో ఉన్న రెండు పెద్ద హాస్పటల్స్, అదేవిధంగా 5 పి.హెచ్.సి.లలో డాక్టర్స్ కొరతగురించి పలుమార్లు రిప్రజెంట్ చేయటం జరిగింది. ఆ ఆవేదనతోనే ఈనాడు మేము చెబుతున్నాము. పెద్దలు రత్నాకరరావుగారు చెప్పినట్లు మాగ్జిమమ్ ప్రభుత్వ డాక్టర్లు అనాథరైజ్డ్‌గా ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రభుత్వపరంగా సబ్‌సెంటర్స్‌లో వారి సేవలను కూడా ఉపయోగించుకుంటున్నాము. ఏదోవిధంగా రిఫామ్స్ తీసుకువచ్చి వైద్యసేవలు అందించే విధంగా ప్రయత్నించాలి. రెండవ విషయం ఏమంటే ఈనాడు ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ మరియు ప్రభుత్వ మెడికల్ కాలేజెస్‌లో చదువుతున్న విద్యార్ధినీ విద్యార్ధులకు, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తున్న విద్యార్ధినీ విద్యార్ధులకు సంబంధించి ప్రభుత్వం ఒక ఆలోచన చేయాలి. ప్రత్యేకంగా ఒక మ్యాన్‌డేటరి ప్రొవిజన్‌పెట్టి ఎవరైతే రెసిడెంట్ డాక్టర్స్ ఉన్నారో వారు ప్రైమరి హెల్త్ సెంటర్స్ లేక వైద్య విధాన పరిషత్ హాస్పటల్స్‌లో మూడు సంవత్సరాలు ఖచ్చితంగా పనిచేయాలనే మ్యాన్‌డేటరి నిబంధన పెట్టాలి. అప్పుడే డాక్టర్స్ అందుబాటులో ఉంటారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, చాలామంది అమూల్యమైన సలహాలను ఇచ్చారు. ఇప్పటికే చాలాసార్లు ఈ సలహాలు తీసుకున్నాము. ఈ సలహాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని ప్రభుత్వం అనుకుంటోంది. గౌరవనీయులైన జనార్దనరెడ్డిగారు ఒక మాట చెప్పారు. పి.హెచ్.సి.లలో డాక్టర్స్ విధులు చాలా ఉన్నాయి, అనేకమైన ప్రోగ్రామ్స్‌కు డాక్టర్స్ అటెండ్ అవ్వాలి అని చెప్పారు. అవి ఈ రోజు ఉన్నాయి, రేపూ ఉంటాయి. ఈనాడు మనం కాగితంపైన బ్యాన్ అన్న తరువాత వారు ఏమేరకు ఈవిధులు సంతృప్తికరంగా చేస్తున్నారో మీ మనస్సుతో ఆలోచించి ఒక్క మాట చెప్పండి. కాగితంపై ఉన్నప్పటికీ చేయటంలేదు. అయితే బ్యాన్ ఎత్తివేసి వారి ఇష్టం వచ్చినట్లు చేసుకోమని చెప్పటం కాదు. స్పష్టమైన నిబంధనలు కొన్ని రూపొందించి ఆ నిబంధనలకు లోబడి హాస్పటల్ వర్కింగ్ అవర్స్ అయిన తరువాత పి.హెచ్.సి. ఉన్నచోటే కన్సల్టేషన్‌వలే పెట్టుకోవచ్చు అనే మాట చెబితే బాగుంటుందనే ఆలోచన వచ్చింది. ఆ డాక్టర్ వేరుగా మరొక హాస్పటల్‌పెట్టి ఈ రోగులందరినీ తీసుకువెళ్లకూడదనేది కూడా ఉన్నది. జనార్దనరెడ్డిగారు లేక ఆవిధంగా ఆలోచించే మరెవరికైనా ఒక మనవి. ఆలోచన చేయండి. ఇప్పటివరకు కాగితంపైన బ్యాన్ ఉన్నప్పటికీ పి.హెచ్.సి.లలో ఉన్నటువంటి డాక్టర్స్ అనేకమంది ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారా, లేదా? గుండెమీద చేయివేసుకుని ఆలోచిద్దాము. ఏ ఒక్కరిమీదైనా చర్య తీసుకోగలిగామా? తీసుకోలేదు, కాబట్టి ఇది తప్పని నేను అనను. మనందరం కలిసి సమిష్టిగా బాధ్యత తీసుకుందాం, ఆలోచనచేద్దాము. కొంతమంది కాన్షస్‌నెస్ కలిగిన డాక్టర్లు ఏమంటున్నారంటే ప్రైవేట్ ప్రాక్టీస్ బ్యాన్ అని ఉన్నప్పటికీ, మేము దానిని ఇగ్నోర్‌చేసి ప్రాక్టీస్‌చేస్తున్నాము, మా మనసుకు కూడా అది చికాకు కలిగిస్తుంది, మా ఆత్మగౌరవం కూడా నిలబడాలంటే మీరు ఆలోచించండి, పి.హెచ్.సి.లలో మా విధులు సక్రమంగా నిర్వర్తించిన తరువాత మిగిలిన సమయం వృథాగా గడిపే కార్యక్రమం కాకుండా చేయాలని చెబుతున్నారు. అధ్యక్షా, జనార్దనరెడ్డిగారు చెప్పినా, నేను చెప్పినప్పటికీ డాక్టర్స్‌కు కూడా కొన్ని పనిగంటలు ఉంటాయి. ఎమర్జన్సీ కేసు ఉంటే నైట్స్ అయినప్పటికీ తప్పనిసరిగా రావాలి. ఏ డాక్టర్ అయినప్పటికీ, ప్రైవేట్ డాక్టర్ అయినప్పటికీ ఎక్కడైనా కేసు ఉందంటే పరిగెత్తుకువస్తారు. కనుక మన డాక్టర్స్‌కు కూడా ఆ మినహాయింపులు ఇవ్వకుండా చూడాలనే ఆలోచన చేస్తున్నాము. దీనిపై సుదీర్ఘంగా ఆలోచించాము. డాక్టర్లు అయినటువంటి మన 22 మంది శాసనసభ్యులను కూర్చోబెట్టి మాట్లాడాము. ఒకటి, రెండు తప్ప మిగిలిన అందరిలోనూ ఒక రకమైన కన్‌సెన్సెస్ వచ్చింది. దీనిపై త్వరలో ఒక నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నాము. ప్రాపర్ గైడ్‌లైన్స్ ఇచ్చి నిర్ణయం తీసుకుంటాము. ఇది ఒక్కటే కాదు. టీచింగ్ హాస్పటల్స్‌లో ఎట్లా ఉండాలి, హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఎట్లా ఉండాలనే దానిపై ఆలోచన చేస్తున్నాము. ఒక నిర్ణయం తరువాత మరొక నిర్ణయం తీసుకుంటాము. తొలుత పార్టీలకు అతీతంగా అందరూ కూడా పి.హెచ్.సి.లలో ఉన్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని, వారిపై ఉన్న ఆంక్షలను తొలగించి వారికి అవకాశం కలిగిద్దామని చెప్పారు. వారందరి సలహా ప్రభుత్వం స్వీకరించి త్వరలోనే తదనుగుణమైన ఉత్తర్వులు ఇవ్వాలని అనుకుంటున్నాము.

MR. SPEAKER: Short Notice Questions are postponed. Now Tea Break for 10 minutes.

(Then the House adjourned at 11.27 AM for tea)

(The House re-assembled at 11.40 a.m. after Tea-Break)

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

A copy of the 41st Annual Report of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2002, in compliance with Section 619(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను)(సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SMT. N.RAJYALAKSHMI, MINISTER FOR SCHOOL EDUCATION: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005."

(Pause)

The motion was carried and the Bill was introduced.

( తెలుగుదేశం సభ్యులు మరియు సి పి ఐ సభ్యులు జీరో అవర్‌ను టేకప్ చెయ్యాలని కోరసాగారు.)

MR.SPEAKER: We will take it up tomorrow.

DR. G.VIJAYA RAMA RAO: Sir, it is a convention and custom to have Zero Hour daily.

MR.SPEAKER: We will take it up. Please take your seats. అవునండీ. ఇప్పుడు పదకొండున్నర దాటి పోయింది. We have to take up other agenda. పైగా త్రీనాట్ ఫోర్లు కూడా వున్నాయి. అవసరాన్ని బట్టిఎప్పటికప్పుడు కొన్ని పోస్ట్‌పోన్ చేయవలసివస్తుంది. ప్రతి ఒకటీ కావాలంటే ఎట్లా?

DR. G.VIJAYARAMA RAO: It is also part of the business Sir.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI N.RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE ON BEHALF OF MINISTER FOR COMMERCIAL TAXES): Sir, on behalf of the Minister for Commercial Taxes, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005."

(Pause)

The motion was carried and the Bill was introduced.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలుకలిగించు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SMT. P.SABITHA, MINISTER FOR MINES AND GEOLOGY: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005."

(Pause)

The motion was carried and the Bill was introduced.

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow, the 13th December, 2005 in the evening sitting:

1. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, the Andhra Pradesh Rural Development and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas Acts (Amendments) Bill, 2005. (L.A. Bill No.37/2005),

2. The Andhra Pradesh Tax on Professions, Trades and Callings and Employments (Amendment) Bill, 2005. (L.A. Bill No.38/2005),

3. The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005. (L.A. Bill No.39/2005),

4. The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005. (L.A. Bill No.41/2005),

5. Sri Padmavathi Mahila Viswavidyalam (Amendment) Bill, 2005. (L.A. Bill No.42/2005), and

6. The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005. (L.A. Bill No.44/2005).

The amendments to the Bills will be received up to 10.30 a.m. tomorrow the 13th December, 2005.

## జీరో అవర్

ఇప్పుడు జీరో అవర్ టేకప్ చేద్దాము. రాజారావు గారూ మీరు రైజ్ చెయ్యండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అభ్యంతరాలు)

MR.SPEAKER: This has been decided. Please take your seats. We have decided it.

శ్రీ ఎల్.రాజారావ్ (పాడేరు): అధ్యక్షా, అధ్యక్షా, పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డ్స్, అంత్యోదయ రేషన్ కార్డ్స్ త్వరలోనే మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీఇచ్చింది. కాని నేటి వరకు ఆ హామీ నెరవేర్చలేకపోయింది. రేషన్ కార్డ్స్ మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేసింది. దీనివల్ల కనీసం ఆహారం అందుబాటులో లేకపోవడం వల్ల రోగాల బారిన పడి వేలాదిమంది ప్రజలు చనిపోవడం జరిగింది. ముఖ్యంగా మా విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో చాలా మంది పేద ప్రజలు ఇప్పటికే వేలాదిగా చనిపోయారు. అధ్యక్షా, భారత రాజ్యాంగం ఆర్టికల్ 22 ప్రకారం ప్రతి మనిషికి జీవించే హక్కుంది. ఆవిధంగా దీనివల్ల ప్రజలకున్న జీవించే హక్కు కు భంగం కలుగుతున్నది. అందువల్ల ఇటువంటి తీవ్రమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఈ విధంగా ప్రాణ నష్టం జరగకుండా వుండడానికి కాను పేద ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డ్స్, అంత్యోదయ కార్డ్స్ మంజూరు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం )

## సభా కార్యక్రమము

MR.SPEAKER: After Zero Hour, I will let you know. Let him complete it.

MR.SPEAKER: I will make the issue very clear. జీరో అవర్‌లో గత రెండుసార్లు తెలుగుదేశం పార్టీ రైజ్ చేయడం జరిగినప్పుడు You pressed for a reply from the Government. The Government could not come forward with a reply. The Zero Hour could not be taken up in the House. జీరో అవర్‌ను ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ స్టార్ట్ చెయ్యాలన్న సాంప్రదాయం వుండడం వల్ల మిగతా ప్రతిపక్ష పార్టీలకు అవకాశం రాని పరిస్థితి వుంది. Since there are about ten political parties, all partiesకి కూడా అవకాశం కల్పించవలసి వుంది.ఆ ఉద్దేశంతోనే We have decided to shift it to see that everybody will get a chance. Basing on the strength this has been decided. This is what I have decided.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో కొన్ని పద్ధతులున్నాయి. కొన్ని కాన్స్టిట్యూషన్ ప్రకారం వస్తే కొన్ని సాంప్రదాయాలను మనం ఏర్పరచుకున్నాము. పార్లమెంటులో కాని, అసెంబ్లీలో కాని ఒక పద్ధతి ప్రకారం మనం ఇష్యూస్ టేకప్ చేస్తున్నాము. రూలింగ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్‌పైన ప్రభుత్వాన్ని రన్ చేస్తే ప్రధాన ప్రతిపక్షం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను ఈ హౌస్‌లో తేవాల్సిన అవసరముంది. మిగతా ప్రతిపక్షాలు కూడా ఈ సమస్యల్ని ఈ హౌస్‌లో తీసుకొస్తాయి. మేము ప్రధాన ప్రతిపక్షంగా కొన్ని సార్లు ప్రభుత్వాన్ని సమాధానాలు చెప్పాలని గట్టిగా అడుగుతున్నందువల్ల ప్రభుత్వం దానికి సమాధానాలు చెప్పలేదన్న కారణంగా మేము ప్రభుత్వాన్ని పట్టుపట్టడం వలన మిగతా ప్రతిపక్ష పార్టీలకు అవకాశం రావడం లేదని, అందువల్ల జీరో అవర్‌లో ప్రధాన ప్రతిపక్షమైన మాకు అవకాశమివ్వకుండామిగతా ప్రతిపక్ష పార్టీలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. ఈ విధంగా చేయడం వల్ల మీరు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అవకాశాలను మీరు డైల్యూట్ చేయడం మంచిది కాదు. ప్రజాస్వామ్య పద్ధతులను హుందాగా నడుపుకోవాలి. ఈ విషయాన్ని మీకే వదిలిపెడుతున్నాము. ఇది మా పార్టీకి ఆమోదయోగ్యం కాదు. కావాలంటే మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. దీనిపై ఏమి చేయాలన్నది అప్పుడు ఆలోచిస్తాము.

MR.SPEAKER: As far as the Zero Hour is concerned, basically we run it as per the conventions and practices because there is no such rule as Zero Hour. It is only to facilitate the members to bring to the notice of the House the matters of immediate occurrence అటువంటి సందర్భాలలో గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలను గవర్నమెంటు నోట్ చేసుకోవడమన్నది ఒక సాంప్రదాయం. May be you feel that the matter is of utmost importance and you feel the Government should react to it. The Government may not be prepared to react to it, as the conventions also do not allow that. కాని కొన్ని సందర్భాలలో మన గౌరవ సభ్యులలో కొన్ని పార్టీలకు సంబంధించిన కొంతమందికి ఒక్కసారి కూడా ఇష్యూస్‌నురెయిజ్ చేయడానికి అవకాశం రాని పరిస్థితి కూడా వుంది. My intention is not to dilute any political party. It is to ensure that more parties speak of their issues during Zero Hour. మీరు చెప్పిన దానిలో భేదాభిప్రాయాలు లేవు. అందువల్ల మీరు చెప్పింది కూడా I will keep it in view. There is no dispute in the matter. As Speaker, I am trying to ensure that all the political parties get an opportunity in the Zero Hour. Now, Atchan Naidu Garu.

SRI T.DEVENDER GOUD: Sir, it is not the question of who is getting the first opportunity. తమరు కూడా ఆలోచన చేయాలి. అధ్యక్షా. మేజర్ పొలిటికల్ పార్టీగా ఈ రోజు మేము ఇక్కడున్నాము. జీరో అవర్‌లో ప్రధాన ప్రతిపక్షం

స్టార్ట్ చేయడమనేది మొదటి నుంచి ఈ హౌస్‌లో ఒక సాంప్రదాయంగా వస్తున్నది. మేము రెండుసార్లు ప్రభుత్వాన్ని సమాధానం కోసం గట్టిగా పట్టుపట్టామని దానివల్ల ఇతర ప్రతిపక్షాలకు అవకాశం రావడం లేదని చెప్పడం సరియైనపద్ధతి కాదు.

MR.SPEAKER: It was suggested by the other parties.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఈ విధంగా చేయడమనేది మంచి సాంప్రదాయం కూడా కాదు అధ్యక్షా.

ఉ.11.50

మేము ఇన్‌సిస్ట్ చేస్తాం, ఖచ్చితంగా అడుగుతాం . ఒక్కొక్కసారి మీరు ఎలా చేస్తున్నారు, మరొకసారి ఎలా చేయడం లేదు. దాన్ని మేము క్వశ్చన్ చేయడం లేదు. సమస్యను బట్టి మేము ఇంపార్టెంట్ అని భావిస్తే ఖచ్చితంగా దాని గురించి ప్రెస్ చేస్తున్నాం . ఆవిధంగా ప్రెస్ చేస్తున్నారు కాబట్టే మీకు జీరో అవర్‌లో ముందుగా అవకాశం ఇవ్వడం లేదనడం అన్యాయం . ఎజెండాను ఈవి ధంగా గవర్నమెంటు ఫిక్స్ చేసినా, స్పీకర్‌గారు ఫిక్స్ చేసినా చాలా అన్యాయం . Today, I want to make it very clear. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు వార్తా దినపత్రికలో ఒక ఆర్టికల్ వ్రాశారు. ........

MR. SPEAKER : The Chair has made it very clear. మీకు అవకాశం ఇవ్వకూడదని కాదు. నేను చెప్పేదే మంటే All parties will get an opportunity. అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం వస్తుంది. కొన్నిసార్లు మీకు ముందు రావచ్చు, కొన్ని సార్లు చివరకు రావచ్చు, అంతేగాని మీకు అవకాశం ఇవ్వకూడదని కాదు. We will take it up. I have allowed Achannaidu on Zero Hour. Please complete. Don't get into much technicalities. Leader of the Opposition has expressed his opinion. Yes, it is well taken. Please take your seat. I have called Achannaidu, let him complete. I am trying to ensure that every party gets an opportunity. Leader of the Opposition has expressed his opinion, it is well taken అని చెప్పాను కదా! Your point is well taken Chandrababu Naidu garu. I am not disputing it. మీరు ఎక్స్‌ప్రెస్ చేసిన పాయింట్ is well taken అని చెప్పాను కదా !

## జీరో అవర్

### (కొనసాగింపు)

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం)ః అధ్యక్షా, రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందినటువంటి పది లక్షల కుటుంబాలు గొర్రెల పెంపకం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. మనకందరికీ తెలుసు, మొన్న సభలో కూడా దీనిపై చర్చ చేయడం జరిగింది. గత నాలుగైదు మాసాలలో పడిన వర్షాల వల్ల బాగా వ్యాధులు వచ్చి ఈ రాష్ట్రంలో పదకొండు లక్షల గొర్రెలు చనిపోవడం జరిగింది. మొన్న అసెంబ్లీలో ఒక ప్రశ్న వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ, 1.75 లక్షల గొర్రెలు మాత్రమే చనిపోయాయి, అది ఒక శాతం మాత్రమే కదా, ఎందుకు దాని మీద ఇంత రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి గారికి బలహీన వర్గాలన్నా, ఈ గొర్రెల పెంపకందార్ల గురించి మాట్లాడితే చాలా చికాకు వేస్తుంటుంది. బలహీన వర్గాలంటే ఎందుకు ఆయనకంత కోపమో నాకు అర్థం కావడం లేదు. దయచేసి ఈ విషయం మీద ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో 11 లక్షల గొర్రెలు చనిపోతే ప్రభుత్వం తప్పుడు నివేదికలతో కేవలం 1.75 లక్షలు మాత్రమే చనిపో యాయని చెప్పడం జరిగింది. కావున గ్రామ స్థాయి, మండల స్థాయిల నుంచి డీటెయిల్డ్‌గా ఈ విషయం మీద సర్వే చేయించా లని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు ః సార్, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, వారి కోరిక మేరకు సర్వే చేయించి తగిన సమాధానం పంపిస్తామని తెలియజేస్తున్నాను.

(ఈదశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు ఇంకా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరుతున్నారు.)

MR. SPEAKER : You have already conveyed the message. Minister has taken note of it, kindly conclude .

శ్రీ కె. అచ్చన్నాయుడు ః సార్, రాష్ట్రంలో 11 లక్షల గొర్రెలు చనిపోయాయి. గ్రామ స్థాయిలో సర్వే చేయించి వాటికి తగిన విధంగా నష్ట పరిహారం ఇవ్వాలి. రెండు – ఈరోజు ప్రభుత్వమే గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయించవలసిన అవసరం ఉంది. మూడు –ఎవరి గొర్రెలైతే చనిపోయాయో వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా ఈ అసెంబ్లీలో ఈ విషయంపై చర్చ జరిగిన తర్వాత కూడా ప్రభుత్వం ఏమాత్రం కూడా చర్యలు తీసుకోలేదు. దీనిపై ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి పది లక్షల కుటుంబాలు హైదరాబాదు నడిబొడ్డులో భారీ ర్యాలీ తీస్తున్నారు. మొన్న అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాతైనా న్యాయం చేస్తారని వాళ్లంతా ఎదురు చూశారు, కాని ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈనాడు వాళ్ల పిల్లలతో సహా వచ్చి హైదరాబాదు నడిబొడ్డులో భారీ ర్యాలీ తీస్తున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు ః అధ్యక్షా, తప్పకుండా వారు ఇచ్చిన సలహాను పాటిస్తాం, విషయాన్ని పరిశీలించి ఏరకమైన సహాయ సహకారాలు అందించాలో ప్రభుత్వపరంగా ఆలోచించి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, 30 లక్షల గీత కార్మికులకు సంబంధించిన సమస్య ఇది. ఎక్సైజ్ మినిష్టర్‌గారు ఈ విషయంపై ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. జీ.ఓ. 767 వచ్చిన తర్వాత వెయ్యి షాపులు రద్దయ్యాయి. ఇది ఎంత దారుణం అధ్యక్షా ! కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లుంది ఇది. చెట్లకు సంబంధించి 50 కిలో మీటర్లని చెబితే 150 సొసైటీలు రద్దయిపోయాయి. వైన్‌కు అత్యంత గిరాకీ ఏర్పడింది. విపరీతంగా వైన్ తాగిస్తున్నారు పేదలతో . పేద వాళ్లయిన గీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పేదల నోళ్లుగొట్టి ప్రభుత్వం తన ఖజానా నింపుకుంటోంది. గీత కార్మికులు ఎవరైనా చనిపోతే అటువంటి వారికి రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు, అది దిక్కూదివానం లేకుండా పోయింది. హాలియాలో కల్తీ కల్లు పేరుతో షాపులన్నింటినీ మూసేసే పరిస్థితి వచ్చింది. ట్యాడీ పాలసీ అక్టోబర్ నుంచి ఉండేది, ఎందుకంటే కల్లు రావడం అప్పుడు మొదలవుతుంది. కాని దాన్ని జనవరికి మార్చారు. దీన్ని వెంటనే సరిజేయవలసిన అవసరం వుంది. గీత కార్మికులకు కమిషనర్ ఒక పెద్ద యమ కింకరుడులా తయారయ్యాడు. వారి పరిస్థితి గురించి ఆలోచించే పరిస్థితిలో లేరాయన. అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్న గీత కార్మికులు ఈరోజు కమిషనరేట్‌ను ముట్టడి చేసి ఆందోళన చేస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధపడుతున్నారు. అన్ని రకాలుగా వారికి అన్నం పెట్టే వృత్తి అది . ఆ వృత్తి నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఇప్పటికైనా రియాక్ట్ అవమని చెప్పండి సార్.

శ్రీ కొణతా ల రామకృష్ణ ః అధ్యక్షా, ట్యాడీ పాలసీ గురించి చర్చ జరుగుతోంది. తొందరలో ఈ పాలసీని కూడా అమలు చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించిన సమాధానం గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు ః అధ్యక్షా, ఇది గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . దాదాపు రాష్ట్రంలో ఒక మూడు లక్షల మహిళలకు సంబంధించిన ప్రధానాంశం ఇది. మన రాష్ట్రంలో ప్రతి నెలా పొదుపు చేసుకుని రివాల్వింగ్ ఫండ్‌కు ఎలిజిబిలిటీ పొందిన 20వేల మహిళా గ్రూపులు గత ఆరు నెలల నుంచి రివాల్వింగ్ ఫండు పొందకుండా దాని కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్య కాలంలో అధికారులను అడిగితే – మేము పావులా వడ్డీకి రుణాలు ఇస్తున్నాం కదా, ఇక రివాల్వింగ్ ఫండ్ ఇచ్చేది లేదు, దీని మీద ప్రభుత్వం పునరాలోచిస్తోందని చెప్పారు. పావులా వడ్డీకి రుణాలు పొందే వారికి రివాల్వింగ్ ఫండ్ ఇవ్వమని చెప్పారు. ప్రభుత్వం ఈ సందర్భంగా గమనించవలసింది ఏమంటే, ఈ 20 వేల గ్రూపుల వారందరూ కూడా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. సమాజంలో బాగా అట్టడుగున ఉన్న వారందరూ తర్వాతి దశలో గ్రూపుల్లో చేరారు. ముందు దశలో బాగా డబ్బున్న వారు, సామాజిక స్పృహ ఉన్న వారు గ్రూపుల్లో చేరి రివాల్వింగ్ ఫండ్ పొందారు. దారిద్ర్య రేఖకు దిగువన వున్న బిసి, ఎస్,ఎస్‌టి లకు చెందిన 20వేల గ్రూపుల మహిళలు ప్రతి నెలా పొదుపు చేసుకుని గత ఆరు నెలల నుంచి రివాల్వింగ్ ఫండ్ గురించి ఎదురుచూస్తూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పావులా వడ్డీకి రుణాలు ఇస్తున్నాం కాబట్టి రివాల్వింగ్ ఫండ్ ఇవ్వమని చెప్పడం చాలా అన్యాయం . ఒక చేత్తో ఇచ్చి మరొక చేత్తో లాక్కున్నట్లుగా ఉంటుంది. కొన్ని గ్రూపులకు పావులా వడ్డీతోబాటు రివాల్వింగ్ ఫండ్ కూడా ఇచ్చి, కొన్ని గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వమని చెప్పడం సరైనది కాదు. దానికి పెద్ద డబ్బు కూడా కాదు, ఇది మూడు లక్షల మహిళలకు సంబంధించిన విషయం, రూ. 25 కోట్లు రిలీజ్ చేస్తే వారికి కూడా రివాల్వింగ్ ఫండ్ వస్తుంది, కావున ప్రభుత్వం తప్పకుండా ఈ విషయం మీద సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాను, దానికి సమాధానం పంపుతామని తెలియజేస్తున్నాను.

మ.12.00

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించింది. వందలాది మంది జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి లెక్చరర్లు ఛలో అసెంబ్లీకి వచ్చారు. అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లకు ప్రత్యేక అర్హత పరీక్ష ద్వారా సర్వీసు క్రమబద్ధీకరణకు సంబంధించింది. 2000 సంవత్సరం అక్టోబర్ 9వ తేదిన ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ. నెం 142/ హయ్యర్ ఎడ్యుకేషన్ మరియు జి.ఒ. నెం 143/ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధారంగా నాటి నుండి నేటి వరకు వివిధ ప్రభుత్వం డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్ల నియామకం జరిగింది. వారికి మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు. వారికి వెంటనే జీతాలు ఇవ్వాలి. కాంట్రాక్టు లెక్చరర్ల నియామకం నిర్దేశించబడిన నియమాల మేరకు కాలేజి డెవలప్‌మెంట్ కమిటీ, సంబంధిత సబ్జక్టు నిపుణులు, దగ్గరలో కల కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల ప్రిన్సిపల్ సభ్యులుగా కల ఒక త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూల ద్వారా నియామకం జరిగింది. కాంట్రాక్టు లెక్చరర్ల నియామకం సందర్భంలో అత్యున్నత విద్యార్హతలు కలిగి వుండి, గత అనుభవం గల వారిని కళాశాలలో పది నెలల కాలం పాటు బోధించిటకు నెలకు గౌరవ వేతనం డిగ్రీ కళాశాలల్లో పని చేసే వారికి రు.6,500 మరియు జూనియర్ కళాశాలలో పనిచేసే వారికి రు.5500 చెల్లించడం జరుగుతుంది. పదోన్నతులు మరియు బదిలీల కారణంగా ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో విధులను నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు విద్యా సంవత్సరం పూర్తి కాకముందే తమ ఉపాదిని కోల్పోవాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితులలో కాంట్రాక్టు లెక్చరర్లు అభద్రత మానసిక క్షోభకు గురి అవుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో పని చేస్తున్న రెగ్యులర్ లెక్చరర్లు మరియు కాంట్రాక్టు లెక్చరర్లు ఒకే రకమైన విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ వీరికి చెల్లిస్తున్న వేతనాలు ఎంతో వ్యత్యాసాన్ని కలిగివున్నాయి. వాటిని స్థిరీకరణ చేయాలని కోరుతున్నాము. వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు చాడా వెంకటరెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నోముల నర్సింహయ్యగారు కూడా దీనిని సభ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో లక్షలాది మంది గీత వృత్తిని కొనసాగిస్తున్నారు. వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. సమగ్రమైన ఆప్కారీ చట్టాన్ని గీత వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న బ్రిటిష్, నైజాం కాలం నాటి చట్టము. గీత వృత్తిని కోల్పోయే పరిస్థితి ఉంది. ఇప్పుడు సంవత్సరానికి వంద కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వానికి కల్పిస్తున్న గీత కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఏరులై పారుతున్న గుడుంబా, చీప్ లిక్కర్ విక్రయాలు ప్రోత్సహిస్తూ తరతరాలుగా వస్తున్న గీత వృత్తికి అన్యాయం చేస్తున్నారు.ఈ రోజు 50 కి.మీ. పరిధి ఏదయితే ఉందో దానిని ఉపసంహరించుకోవాలి. కోపరేటివ్ సొసైటీలు అర్బన్ ఏరియాలలో ఉన్న వాటిని పునరుద్ధరించి, కల్లు, గీత పరిశ్రమకు ప్రోత్సాహం కల్పించాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 24.8.1993లో జి.ఒ. నెం .850ని ఇచ్చింది, దాని ద్వారా గీత కార్మికులకు వృద్ధాప్యపు పెన్షన్లు ఇస్తామన్నారు. అది ఇంతవరకు స్టార్ట్ కాలేదు. దానిని పునరుద్ధరించాలని కోరుతున్నాను. గీత కార్మికుల ద్వారా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో 40 శాతం గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: సంబంధిత మినిస్టరుగారికి పంపిస్తాము.

جناب محمد معظم خاں - اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت سے گذارش کرتا ہوں کہ میرے اسمبلی حلقہ میں ملے پلی میں ایک مارکیٹ بنانے کا اعلان کیا گیا تھا لیکن آج تک بھی اس کا کام شروع نہیں کیا گیا - آخیر اس کا کام کب شروع کرنے والے ہیں اسی طریقہ سے نامپلی مارکیٹ کو develop کرنے کی بات کہی گئی تھی لیکن آج تک بھی اس مارکیٹ کو develop نہیں کی گئی - اس مارکیٹ کو چنچل بستی، بنجارہ ہلز اور آصف نگر کے لوگ خریداری کیلئے آتے ہیں یہاں پر کافی ہجوم رہتا ہے اس مارکیٹ کو فوری develop کرنا چاہئے - اس مارکیٹ کے علاوہ اور کوئی مارکیٹ نہیں ہے - یہاں پر میونسپل کارپوریشن کی کافی زمین موجود ہے میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری یہاں پر فوری ایک مارکیٹ بنائی جائے اور ملے پلی میں بھی ایک مارکیٹ بنائی جائے تاکہ عوام کو سہولت ہو-

جناب محمد علی شبیر - معزز رکن نے ان کے حلقہ آصف نگر میں حیدرآباد میونسپل کارپوریشن کی جانب سے ایک مارکیٹ ملے پلی اور ایک مارکیٹ نامپلی میں بنانے کے تعلق سے جو بات کہی ہے میں متعلقہ منسٹر صاحب کے علم میں لاؤنگا تاکہ وہ کاروائی کر سکیں-

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, లా మినిస్టరుగారికి సంబంధించింది. కరీంనగర్, జగిత్యాల, మెట్‌పల్లి, సిరిసిల్లలలో గవర్నమెంట్ ప్లీడర్లు లేరు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఇమ్మీడియట్‌గా అపాయింట్ చేయాలి. కొన్ని చోట్ల జడ్జీలు లేరు. అక్కడ ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కోరుట్లలో కోర్టు స్థాపించాలి. మెట్‌పల్లిలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్కాలర్‌షిప్స్ స్కామ్ కోర్టు వచ్చింది. అక్కడ రెండు సంవత్సరాల నుండి పబ్లిక్ ప్రాసిక్యూటర్సు లేరు. అక్కడ పిపిలను ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు బెంచి హైదరాబాదులో ఏర్పాటు చేయాలని గత శాసన సభ సమావేశాలలో కోరాము. ఇప్పుడైనా దానిని ఏర్పాటు చేయాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ: తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి వి.సునీతా లక్ష్మా రెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, ఇది ఎనర్జీ మినిస్టరు గారికి సంబంధించింది. నర్సాపూర్ నియోజక వర్గంలో ఎలక్ట్రిసిటీ లూజు వైరింగ్ వల్ల చేతికి వచ్చిన చెరుకు తోటలు , పశువుల కొట్టాలు, వరి ధాన్యం తగుల పడిపోతున్నాయి.

అందు వల్ల రైతులకు చాలా నష్టం జరుగుతుంది. ఎలక్ట్రిసిటీ వాళ్లు నష్ట పరిహారం చెల్లించడం లేదు. ఇప్పటికే 6 ఇన్సిడెంట్సు జరిగాయి. మాదాపూర్‌లో ఒక గిరిజనుడి నాలుగు ఎకరాల చెరుకు తోట పూర్తిగా ధగ్ధం అయింది. ఇటువంటి యాక్సిడెంట్సు జరుగుతున్నప్పుడు వారికి పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వారిని ఎంత అడిగినా నష్ట పరిహారం ఇవ్వడం లేదు. యాక్సిడెంట్సు వల్ల పశువులు చనిపోయినా, ఎలక్ట్రిసిటీ షాక్ వల్ల పంటలు నష్టపోయినా నష్టపరిహారం చెల్లించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు సునీతా లక్ష్మారెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. డీటెయిల్సు తీసుకొని డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి చేస్తాము.

డా.ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, మా నియోజక వర్గంలో రైతుల సమస్య. రాజస్థాన్ జై సల్మీర్ తరువాత అతి తక్కువ వర్షపాతం పడేది మా కాన్‌స్టిట్యుయెన్సీలోనే. గత సంవత్సరం వర్షాలు ఎక్కువ అయ్యాయి. అందువల్ల మొత్తం వేరుశెనగ పంట నాశనం అయింది. అందువల్ల ప్రభుత్వం నుండి సహాయం కోరుతున్నాము. శింగనమల చెరువు తిండిగింజలను ఇచ్చేది పక్క చెరువు. ఐదు సంవత్సరాలుగా అది నిండలేదు. జిల్లాకు ఇస్తానన్న అడిషనల్ వాటర్ 10 టిఎమ్‌సిలు వెంటనే ఇవ్వాలి. శింగనమల చెరువుకు వెంటనే నీరిచ్చి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వి హావ్ టేకెన్ నోట్ ఆఫ్ ఇట్ సర్.

## సభా కార్యక్రమము

MR. SPEAKER: We will take up the first 304. We will finish it shortly and then take up the Short Discussion.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇదే విధంగా 3, 4 రోజుల నుండి బిసి వెల్ఫేర్ రాకుండా చేస్తున్నారు. ఈ రోజు వాళ్లు రాలీగా వస్తున్నారు. అన్ని కలెక్టరేట్ల వద్ద బిసి అసోసియేషన్సు వారు ఉన్నారు. గవర్నమెంట్ ప్రియారిటీ ఉన్న బిజినెస్ ముందు చేస్తున్నారు. ప్రతిపక్షం వారికి సంబంధించిన వాటిని వెనుకకు తోస్తు న్నట్టుగా ఉంది.

MR.SPEAKER: Are we going as per agenda or not? ఫ్రైడే రోజు షార్ట్ డిస్కషన్ కంప్లీట్ చేయమని మీరే చెప్పారు.

శ్రీ వై రామకృష్ణుడు: థర్స్‌డే, ఫ్రై డే యాజ్ పర్ షెడ్యూల్ రావాలని అంటే ముందు మైనారిటీ వెల్ఫేర్ అయిపోయిన తరువాత 304 తీసుకుందామని చెప్పారు.

మ.12.10

అధ్యక్షా, మైనారిటీ వెల్ఫేర్ గురించి మూడు రోజులు లాగారు. అప్పుడు 304 తీసుకోలేదు. ఇప్పుడు మా ఇష్యూ వచ్చేసరికి 304 ముందుకు వచ్చింది....

MR. SPEAKER: మనం ఆ రోజు మాట్లాడుకున్నాము. In the BAC itself, it was agreed to take up the short discussion on Minorities Welfare, as it was incomplete. ఆ ఇన్‌కంప్లీట్ షార్ట్ డిస్కషన్ పూర్తి చేసి, 304 టేకప్

చేయమని మీరు సజెస్ట్ చేసారు. In view of the same, initially the incomplete short discussion on Minorities Welfare was taken up for discussion. దానికి కూడా ఫర్ధర్ టైం వేస్ట్ చెయ్యకుండా as per the agenda, we will take up 304 and finish it within half-an-hour and immediately after that we will take up short discussion on Backward Classes Welfare.

శ్రీ వై. రామకృష్ణుడు: ఆరోజు మేము బి.సి. వెల్ఫేర్ చర్చకు తీసుకోవాలని ఇన్‌సిస్ట్ చేస్తే, బి.సి వెల్ఫేర్ మినిస్టర్ గారు లేరు, బాంబే వెళ్లారని తమరే అన్నారు. మినిస్టర్ గారు లేరు కాబట్టి ఇది తీసుకుంటున్నామని అన్నారు. బి.ఎ.సిలో క్యాటగారికల్‌గా చెప్పాము.

MR. SPEAKER: ఈరోజు టేకప్ చేద్దాము. ఈ విధంగా సమయం వేస్ట్ చేయడం మంచిది కాదు. Let us not waste any further time on this. Let me first take up 304 and finish it within half-an-hour and immediately after that I will take up Short Discussion on Backward Classes Welfare.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఎంత సమయం వేస్ట్ చేస్తున్నారో! ఏదో లిటిగేషన్ పెడతారు. ఏది టేకప్ చేస్తే దానిని వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నారు. ఇది సరైనది కాదు. బి.ఎ.సిలో ఒకటి చెప్పడం, ఇక్కడికి వచ్చి మరొకటి. మీరు ఏది తీసుకున్నా ప్రభుత్వం తరపున మాకు ఎటువంటి ఇబ్బంది లేదు.

MR. SPEAKER: Now, let me take up 304 and we will finish it within half-an-hour.

శ్రీ వై. రామకృష్ణుడు: మినిస్టరు గారు చాలా చక్కగా చెబుతున్నారు. హౌస్‌లోకి వచ్చిన తరువాత మీరు ఏది తీసుకోవాలంటే అది తీసుకోండని చెబుతున్నారు. ఇక్కడికి వచ్చిన తరువాత ఎజెండా అంతా తారుమారు అవుతుంది. మమ్మల్ని ప్లాస్టర్స్ వేసుకొని కూర్చోమంటారా?

మిస్టర్ స్పీకర్: అరగంటలో ఫినిష్ చేద్దాము తరువాత బి.సి వెల్ఫేర్‌ను తీసుకుందాము.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## గ్రామీణ ప్రాంతాలు, పురపాలక ప్రాంతాలలో ఆదర్శవంత సమగ్ర నోడల్ అభివృద్ధిని (ఇందిరమ్మ)గురించి

శ్రీ యం. బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) : అధ్యక్షా, ఈరోజు గ్రామీణప్రాంతాలలో, పురపాలక ప్రాంతాలలో ఆదర్శవంత సమగ్ర నోడల్ అభివృద్ధి పథకం, ఇందిరమ్మ గురించి ప్రస్తావించే అవకాశం కల్పించినందుకు తమరికి హృదయ్యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శాంధ్రప్రదేశ్‌గా చేయలన్న తపనతో మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన మహోన్నత కార్యక్రమం ఇందిరమ్మ. ఈ కార్యక్రమం భారతదేశ గ్రామీణాభివృద్ధి చరిత్రలో ఒక మహోన్నత అధ్యయనాన్ని సృష్టిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రతి పేద కుటుంబానికి ఉపాధి, ఒక ఇల్లు, ప్రతి ఇంట్లో ఒక కుళాయి, ఆ కుళాయిలో ప్రతిరోజు నీళ్లు, వీటిని సాధించడమే నా చిరకాల స్వప్నమని ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. వారి యొక్క స్వప్నం నిజం చేయడానికి ఈ రోజు ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఐ అంటే ఇందిర, ఎన్ అంటే నావెల్, డి అంటే డెవలప్‌మెంట్, ఆర్ అంటే రూరల్, ఎ అంటే ఏరియా, యం అంటే మోడల్, యం అంటే మున్సిపల్, ఎ అంటే ఏరియాస్ అంటే ఇంటిగ్రేటెడ్ నావెల్ డెవలప్‌మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మున్సిపల్ ఏరియాస్ అన్న విస్తారమైన భావంతో ఈ సంకేత పథకం ఇందిరమ్మ. భారతదేశంలో గరీబి హటావో అనే నినాదం ఇచ్చి, భారతదేశంలో ఉన్న ప్రజల యొక్క పదజాలాన్ని పేద ప్రజల భవిష్యత్ వైపు ఆలోచింప చేసిన మహోన్నత వ్యక్తి శ్రీమతి ఇందిరా గాంధి గారు. ఆమె భూసంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా లేదంటే ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం ద్వారా అలాగే బ్యాంకుల జాతీయకరణ ద్వారా పేద ప్రజలకు

ఆమె చేసిన సంక్షేమ కార్యక్రమాలు మనందరికీ కూడా తెలుసు. ఈరోజు వరకు కూడా ఆమె పేదల హృదయాలలో అమ్మగా, చిరస్థాయిగా సజీవంగా నిలిచి ఉంది. అప్పుడు ఆమె నాలుగు విషయాలను చెప్పడం జరిగింది. ఒకటి కఠోర పరిశ్రమ, రెండవది ధృడ సంకల్పం, మూడవది నిర్మల దృక్పథం నాలుగవది నిశ్చల క్రమశిక్షణ. ఆమె చెప్పిన అంశాల ఆధారంగా గత ఎన్నికలలో ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిస్థామని చెప్పి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రజలకు చెప్పారు, ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది. ఇందిరా గాంధి వంటి మహోన్నత నాయకురాలు ఈ ప్రపంచంలో అరుదని చెప్పకతప్పదు. ఎందుకంటే ఈ శతాబ్ధంలో ఉన్న మహామనుషులలో ఆమె ఒకరుగా, ప్రపంచ దేశాలన్ని గుర్తించాయి. దేశానికి సేవ చేస్తే అది నాకు గర్వకారణం, నా లోని ప్రతి రక్తపు బొట్టు ఈ దేశాభివృద్ధికి తోడ్పడుతుంది, నాలోని ప్రతి అణువు ఈ దేశాన్ని పటిష్టంగా రూపుదిద్దుతుందని ఇందిరాగాంధి గారు చనిపోయే ముందు భువనేశ్వర్‌లో చెప్పడం జరిగింది. నిరంతరం పేద ప్రజల గురించి, పల్లె ప్రాంతాల గురించి ఆలోచించిన ఇందిరా గాంధి గారి ఆశయసాధన కోసం ఈరోజు మన ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. 1977వ సంవత్సరంలో దివిసీమకి ఉప్పెన వచ్చినప్పుడు ఇందిరాగాంధి గారు రావడం జరిగింది. అప్పుడు అవనిగడ్డ నియోజకవర్గంలో సభలో ఆమె ప్రసంగించినప్పుడు నేను కూడా అక్కడ ఉన్నాను. ఆరోజు ఆమె చెప్పింది. ఒక తల్లి తన యొక్క బిడ్డలలో ఎవరైతే బలహీనుడుగా ఉంటాడో అతని గురించి ఆ తల్లి ఆలోచిస్తుందని, అలాగే సమాజంలో బలహీన వర్గాల గురించి, అట్టడుగు వర్గాల గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఇందిరాగాంధి గారు ఆరోజుచెప్పిన మాటల్ని ఈరోజు రాజశేఖర రెడ్డి గారి పాలనలో తీసుకొస్తున్నారని మనవి చేస్తున్నాను. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అలాగే సంక్షేమ పథకాల విషయంలోనూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలుజరుపుతుంది. అయితే వాటి ప్రవాహం అంతగా కనిపించకపోవడానికి ఒకటే కారణం కనిపిస్తుంది. నిధుల్లో అంతనా పొంతన లేకుండా చెల్లాచెదురుగా ఖర్చు చేయడం. ఏదైనా కార్యక్రమం అమలుజరపడానికి అనేక అంశాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది, అలాగే కార్యక్రమాలను అమలు జరపడానికి గ్రామాలను ఎంపిక చేసుకోవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ఈనాడు వివిధ శాఖల కార్యక్రమాలు గ్రామాల స్థాయికి చేరేసరికి ఏకీకృతం కావలసిన అవసరం ఉంది. కాని అలా జరుగుతున్న దాఖలాలు లేవు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఇవ్వాళ కార్యక్రమాల జరుగుతున్న పరిస్థితులు లేవు. అందుచేత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ప్రత్యేకించి ముఖ్యమంత్రి గారు రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట పర్యటనలలో అటు గ్రామాలలో ఇటు పట్టణాలలో ఆయన విస్తృతంగా పర్యటించడం, ప్రజల యొక్క సమస్యలను తెలుసుకోవడం, ప్రత్యేకించి ప్రజల యొక్క బాధలను గమనించడం, దాని మీద ప్రత్యేకించి గ్రామీణప్రాంతాలలో, బస్తీలలో మౌలికసదుపాయాలు చాలా వెనుకబడి ఉన్నాయని ఆయన స్వయంగా గమనించడం జరిగింది. త్రాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజ్, లింక్ రోడ్లు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తే తప్ప మనం ఆశించే సమగ్రమైన అభివృద్ధి సాధ్యపడదని ఇవ్వాళ ఈ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలంటే మౌలికసదుపాయాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి గారు భావించి ఈ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది. అలాగే, 2009 నాటికి వైద్యం, మంచినీరు, డ్రైనేజ్ వ్యవస్థ ప్రతి ఇంటికి కరెంట్ అలాగే మరుగుదొడ్లు లేని గ్రామం, ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని అని ఈకార్యక్రమం యొక్క లక్ష్యం. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ పథకం పూర్తి ఐతే మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని ఈ సందర్భంగా నేను చెప్పకతప్పదు. ముఖ్యమంత్రి గారు పదవీస్వకారం చేసే నాటికి రాష్ట్రపరిస్థితి ఏమిటో మీ అందరికీ తెలుసు. 2004, మే 14వ తేదీన ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం చేసారు. దశాబ్ధ కాలంగా అంతకు ముందు ప్రభుత్వం పల్లె సీమల అభివృద్ధికి కృషి చెయ్యలేదు. ప్రత్యేకించి అన్నదాతలుగా పేరొందిన ఆంధ్రదేశంలో, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా పరిపాలన చేయడం, మౌలికసదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలం కావడం మనందరికీ తెలిసిన విషయమే. గ్రామాల అభివృద్ధి అంతా వ్యవసాయభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. నూటికి డబ్బై మంది వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తి నిర్లక్ష్యం తో ఎటువంటి ప్రాజెక్టులు నిర్మాణం చేయ్యకపోవడంతో సాగునీటి సమస్య రావడం, రైతులు అతలాకుతలం అవుతున్న పరిస్థితులలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వాళ్లు చెప్పవచ్చు మేము కూడా చాలా చేసామని, పనికి ఆహార పథకం పెట్టామని చెప్పవచ్చు. ఏమి జరిగిందో ఒకసారి

ఆలోచించాలి. జన్మభూమి కార్యక్రమంలో ఏ విధంగా అవకతవకలు జరిగాయో అందరికీ తెలుసు. దాంట్లో ప్రజలు భాగస్వామ్యం కల్పిస్తామని చెప్పడం, కొంత డబ్బు చెల్లిస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పడం ఆ నిధుల్ని కాంట్రాక్టర్లు చెల్లించి వాళ్ల జేబులు చెల్లించుకున్న సంగతి మనందరికీ తెలుసు. ఈ పనులలో ఎక్కడా నాణ్యత లేదు. ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత రావడం వల్ల ఈరోజు ఆ పక్కన కూర్చున్నారు.

మ.12.20

అలాగే ఏ ప్రభుత్వానికి కూడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వానికి చాలా బియ్యం కూడా వచ్చాయి. కానీ ఆ బియ్యం పనికి ఆహార పథకంలో ఏ విధంగా దుర్వినియోగం చేశారో ఏ విధంగా పచ్చ చొక్కాల వారు జేబులు నింపుకున్నారో, ఏ విధంగా దళారులు బాగుపడ్డారో అన్న సంగతి అందరికీ తెలుసు. ఇవ్వాళ 200 కోట్ల రూపాయల బియ్యం లెక్క తేలని పరిస్థితి ఉంది. ఏ రకంగా అవినీతి కూపంగా గ్రామసీమలు తయారు చేశారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ వారు కాని, విజిలెన్స్ వారు కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు కానీ పది శాతం మాత్రమే పనికి ఆహార పథకం పనులను ఎంపిక చేసి వాటిని పరిశీలిస్తే దాదాపు రు.7211 కోట్ల విలువైన పనులలో అవకతవకలు జరిగాయని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ వారు చెప్పడం జరిగింది. అలాగే విజిలెన్స్ వారు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు అన్నీ కూడా అవకతవకలు జరిగాయని బయటపెట్టడం జరిగింది. ప్రభుత్వం యొక్క కార్యక్రమాలను ఏ విధంగా అమలు చేశారో, ఏ విధంగా దుర్వినియోగం చేశారో అన్నది ఇవ్వాళ స్పష్టంగా కనిపిస్తున్నది. దాని వల్ల ఇవ్వాళ గ్రామాలలో ఎక్కడా కూడా సమగ్రమైన అభివృద్ధి చోటు చేసుకోని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత మళ్లీ గ్రామీణ అర్థిక వ్యవస్థను పరిపుష్టి చేయాలనే భావంతో ఉన్నారు. ఇవ్వాళ వ్యవసాయం మీద ఈ రాష్ట్రం అధారపడి ఉంది. వ్యవసాయం మీద ఇవ్వాళ గ్రామం యొక్క అభివృద్ధి కానీ, గ్రామ ప్రజల యొక్క సౌభాగ్యం కానీ ఆధారపడి ఉంది అన్న భావంతో జల యజ్ఞం కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగింది. దాదాపు రు.40, 60 వేల కోట్లతో 30 మేజర్ ప్రాజెక్టులు, చిన్న ప్రాజెక్టులు నిర్మాణం చేసి దానిలో అదనంగా 65 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా రూపకల్పన చేయడం జరిగింది. ఇవ్వాళ అదృష్టవశాత్తు ప్రకృతి కూడా సహకరించింది. చక్కటి పంటలు పండాయి. సంతోషిస్తున్నాము. అలాగే గ్రామాల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక పక్క జల యజ్ఞంతో ఈ సాగునీటి వ్యవస్థను సక్రమ పద్ధతిలో తీసుకు వచ్చి అదనంగా సాగు నీరు ఇవ్వడానికి సాగునీరు భూములను స్థిరీకరణ చేసి ఆ రకంగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తూనే మరో పక్క గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కలుగజేయాలనే దృక్పథంతో ఇప్పటికే దాదాపు 6.54 లక్షల ఇళ్లను పేదలకు నిర్మించడం జరిగింది. 1994 నుంచి ఇప్పటివరకు 55 లక్షల గృహాలను ఈ రాష్ట్రంలో నిర్మిస్తే ఒక సంవత్సరంలోనే 6.54 లక్షల ఇళ్లను నిర్మించిన ఘనత ఇవ్వాళ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కింది. ఈ 5 సంవత్సరాలలో 40 లక్షల ఇళ్లను నిర్మాణం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

ప్రత్యేకించి ఈ ఇందిరమ్మ పథకంలో గృహనిర్మాణానికి ప్రధాన్యతనిచ్చి పేద కుంటుంబాల వారికి ప్రతి ఒక్కరికీ కూడా ఇళ్లను నిర్మించి పెట్టాలనే ఆలోచనతో ఇవ్వాళ ముందుకు సాగుతున్న సంగతి కూడా మన అందరికీ తెలిసిన విషయమే. అలాగే ఇందిరాగాంధీ గారికి అత్యంత ప్రీతికరమైన కార్యక్రమం భూసంస్కరణలు. ఈ రాష్ట్రంలో భూ పంపిణీ కార్యమ్రం గతంలో జరిగింది. అయితే తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని అటక ఎక్కించింది. రాజశేఖర రెడ్డి గారు భూ పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున టేకప్ చేసి దాదాపు 3.23 లక్షల ఎకరాలను పేదవారికి పంపిణీ చేయించడం జరిగింది. పేద ప్రజలకు ఇళ్లు కట్టాలి, అలాగే భూములను పంచాలి అన్న మహత్తరమైన కార్యక్రమాన్ని ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది.

(శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అలాగే సమాజంలో చాలామంది వృద్ధులు ఉన్నారు. అది అతీ గతీ లేని పరిస్థితి. వృద్ధుల పెన్షన్ 75 నుంచి 100 రూపాయలకు పెంచి 50 వేల మందికి అదనంగా పెన్షన్స్ ఇచ్చిన సంగతి కూడా గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. వీటితోబాటు ఇవ్వాళ ఇందిరమ్మ ప్రవేశపెట్టిన పథకాలు కూడా ప్రత్యేకించి గృహనిర్మాణమే కాకుండా మంచినీటి సౌకర్యం కలిగించాలని ముందుకు పోతున్నాము. ప్రతి గ్రామానికి తాగునీరు అందించే విధంగా మొన్న వేసవిలో శాసనసభ్యులందరికీ ప్రజా పథం అనే కార్యక్రమాన్ని ఇచ్చి అక్కడున్న గ్రామాలకు పంపించి గ్రామాలలో తాగునీటి సమస్యలను పరిశీలించి ప్రతి ఒక్కరికీ వేసవిలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేయాలనే ఒక మహత్తరమైన కార్యక్రమం ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.రక్షిత మంచినీటి పథకాలు పెట్టి దాని ద్వారా గ్రామాలకు మంచినీరు అందించాలని ఒక మహోన్నతమైన ఆశయంతో ఉంది. తాగునీరు, సాగునీరు అన్నది చాలా అవసరమైన విషయం. ఈ తాగునీటి వ్యవస్థను, డ్రైనేజీ విషయాలను కూడా ఇవ్వాళ ఈ పథకాలలో చేపడుతున్నారు. అంతే కాకుండా పారిశుద్ధ్య సమస్య చాలా పెద్ద ఎత్తున ఉన్న సమస్య. అందరికీ తెలిసిన విషయమే. సరైన పారిశుద్ధ్య పరిస్థితులు, డ్రైనేజీ సరిగా లేని పరిస్థితి ఉంది. పారిశుద్ధ్యానికి సంబంధించి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండే విధంగా ఈ ఇందిరమ్మ పథకంలో అమలు చేయడం జరుగుతోంది. అలాగే మహిళలకు విముక్తి కలిగించే విధంగా సమాజంలో ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగింది అని నేను మనవి చేస్తున్నాను. అలాగే గ్రామాలలో పట్టణాలలో కాలకృత్యాలకు సరైన మరుగుదొడ్లు లేకపోవడం వల్ల మన అందరికీ తెలుసు. అందువల్ల సరైన సౌకర్యాలు లభించాలని గ్రామాలలో ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను పరిపుష్టం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టిన సంగతి కూడా గుర్తుంచుకోవాలని చెప్పి ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

అన్నిటికన్నా ప్రధానమైన సమస్యలు చాలా ఉన్నాయి. ఇళ్ల స్థలాలు. ఇళ్ల స్థల సేకరణ జరగవలసిన అవసరం ఉంది. ఎందుకంటే చాలా గ్రామాలలో ఇవ్వాళ ఇళ్ల నిర్మాణం చేయాలనుకున్నప్పుడు గతంలో చాలా చోట్ల స్థలాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. గతంలో చాలా చోట్ల ఇళ్లు పల్లపు ప్రాంతాలలో ఉండడం వల్ల ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేక బీడుబారిన భూములు మనకు గ్రామాలలో దర్శనమిస్తున్నాయి. ఈ ఇళ్ల స్థలాలను ఉపయోగించుకునే విధంగా కార్యక్రమం తీసుకోవలసిన అవసరం ఉంది. దానికి లెవలింగ్ చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడైతే ఇళ్ల స్థలాలు ఇచ్చామో అక్కడ కావలసిన రహదారులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇవ్వాళ అభివృద్ధి అంటే గ్రామాల యొక్క ఆర్థిక సామాజిక భౌతిక స్థితిగతులు పెరగడమే అభివృద్ధి. అవసరాలు ఏవి అగ్రస్థానంలో ఉంటే దానిని తీర్చడమే అభివృద్ధి. ప్రాధాన్యతా క్రమాన్ని గుర్తించి వాటిని నెరవేర్చడం అభివృద్ధి. ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నది. దానిలో భాగంగానే ఇందిరమ్మ పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మొదటినుంచీ కూడా స్వతంత్ర ఉద్యమ కాలం నుంచీ కూడా గ్రామాల గురించి ఆలోచించిన పార్టీ. ఒక పక్క స్వతంత్ర పోరాటం చేస్తూ మరొక పక్క గాంధీజీ 18 అంశాల నిర్మాణ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధికి ప్రజల చైతన్యానికి కృషి చేసిన విషయం తెలిసిందే.

దేశంలో మొట్టమొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు 1947లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఫిర్కా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ పెట్టిన సంగతి మనం ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి. అలాగే మన మొట్టమొదటి ప్రధానమంత్రి నవభారత రత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు 1952 అక్టోబరు 2 న సమాజాభివృద్ధి పథకం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ప్రవేశ పెట్టారు. ఈ దేశంలో పంచవర్ష ప్రణాళికల ద్వారా గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేయడం జరిగింది. 1975 లో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రవేశ పెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని శ్రీమతి ఇందిరాగాంధీ ఆశించారు. అలాగే రాజీవ్ గాంధీ టెక్నాలజీ మిషన్లు పెట్టి ఆధునికీకరణకు కారకులయ్యారు. రాజీవ్ గాంధీ గారి టైమ్‌లో ఢిల్లీ నుంచి నేరుగా పంచాయితీలకు నిధులు పంపిన సంగతి మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. 73 రాజ్యాంగ సవరణ ద్వారా

పంచాయితీలకు పరిపుష్టి కలిగించిన ఘనత రాజీవ్ గాంధీగారికే దక్కింది. ఆనాటి నుంచి కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టింది. ప్రధానమంత్రి సడక్ యోజన, స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్ యోజన, సంపూర్ణ గ్రామ స్వరాజ్ యోజన, నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్, అంత్యోదయ అన్న యోజన, మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్, యాక్సిలేటర్ రూరల్ వాటర్ సప్లయ్ ప్రోగ్రామ్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ పోగ్రామ్, ఇంటిగ్రేటెడ్ రూరల్ ఎనర్జీ ప్రోగ్రామ్. ప్రధానమంత్రి గ్రామీణ యోజన కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామీణాభివృద్ధికి అనేక నిధులు కూడా అందుతున్నాయి.
మ.12.30

అయితే ఈ నిధులు పొంతన లేకుండా చెల్లాచెదురుగా ఖర్చు చేయడంతో దీని ప్రభావం కళ్ళముందు కనబడని పరిస్థితి వుందనేది మనం గుర్తు వుంచుకోవాలి. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకృతంగా గ్రామీణాభివృద్ధికి కొత్త దిశలో, కొత్త ఆలోచనతో దేశంలో మహోన్నత విప్లవం సాధించడానికి , అందుకు మన రాష్ట్రం మార్గదర్శకం కావడానికి ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి అందరూ మద్దతు యివ్వవలసిన అవసరం వుంది. ప్రతిపక్షాల వారు కొన్ని విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ ప్రాంతాలలోనే అమలుచేస్తున్నారని అనడం సబబు కాదు. ఈనాడు నగరంలోని ఏ వార్డు తీసుకున్నా , గ్రామాన్ని పరిధిగా తీసుకున్నా ఆయా గ్రామాలలో నగరాలలో అన్ని రాజకీయ పార్టీల వారు వుంటారు. కాంగ్రెస్‌పార్టీతోబాటు తెలుగుదేశం పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీలు, తెలంగాణాలో టిఆర్‌యస్ వున్నాయి. అన్ని పార్టీలు లేకుండా ఏగ్రామం ఏ వార్డు వుండవని మనవిచేస్తున్నాను. దీనికి సంబంధించి కుశంకలు లేకుండా మూడేళ్లలో అన్ని గ్రామాలు , పట్టణాలను అరమరికలు లేకుండా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. గృహనిర్మాణం విషయంలో శాసనసభ్యులకు, యిన్‌ఛార్జ్ మినిష్టర్స్‌కు ముఖ్యమంత్రిగారు ఇళ్లు శాంక్షన్ చేస్తున్నారు. నిజమైన పేదలకు సహాయం అందాలనే భావనతో , రాజకీయాలతో సంబంధం లేకుండా పేదవారు ఏవరున్నా వారందరికి ఇళ్లు మంజూరు చేయాలనే మహత్తర సంకల్పంతో ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీన్ని అభినందించవలసింది పోయి విమర్శించడం దారుణం . ఇందిరమ్మ పథకం ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి భుజం భుజం కలిపి , ప్రభుత్వానికి అండగా నిలబడి మన రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, భారతదేశం మొత్తానికే మన రాష్ట్రం ఆదర్శం కావాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా,

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మాకు అవకాశం యివ్వండి.

చైర్మన్: ముందు మంత్రిగారు రిప్లయ్ యిస్తారు. మీరు ఒకరిద్దరు క్లారిఫికేషన్స్ అడగవచ్చు. ఇది చర్చ కాదు.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు కూడా తీసుకోండి. ఇది యింపార్టెంట్ యిస్యూ.

చైర్మన్: 304 మీద వారు చెబుతారు, వీరు అడుగుతారు.

శ్రీ పై. రామకృష్ణుడు: నేను మీతో అంగీకరిస్తున్నాను. గవర్నమెంట్ దీన్ని ప్రధాన యిస్యూగా తెచ్చారు. మేము మాట్లాడకుండా కేవలం క్లారిఫికేషన్స్ అడగమనడం కరెక్ట్ కాదు. అన్ని నియోజకవర్గాలలో అన్యాయం జరిగింది. వారి యిష్టం వచ్చినట్లు చేశారు. మేము చెప్పవలసిన అవసరం వుంది. సప్లిమెంటరీస్, క్లారిఫికేషన్స్‌తో అయ్యే యిస్యూ కాదు. ఈ యిస్యూ

మీద డిస్కస్ చేయాలని స్పీకర్ గారు వున్నప్పుడే రెయిజ్ చేశాము. అన్ని పార్టీల వారు డిస్కస్ చేసిన తరువాత జవాబు చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: క్లారిఫికేషన్స్ సందర్భంగా చెబుతాను. మీకు అన్యాయం జరుగుతే చెప్పండి, క్లారిఫై చేస్తాను.

ఛైర్మన్: పద్ధతి ప్రకారం వారు రిప్లయ్ యిస్తారు. తరువాత మీరు క్లారిఫికేషన్ అడగండి. దీనిపై డిస్కషన్ ఎలౌ చేయను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా , మాకు అవకాశం కావాలి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, బిఎసి నిర్ణయాలకు భిన్నంగా రామకృష్ణుడు గారు మాట్లాడుతున్నారు. మీరు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు, ఖచ్చితంగా మాట్లాడండి. బిఎసిలో మీరు నిర్ణయం తీసుకున్నారు. ఇష్యూకి ప్రాధాన్యత వుంటే, స్పీకర్‌గారు ఎలౌచేస్తే మాట్లాడండి. ప్రతిసారి రూల్స్ డీవియేట్ చేయడం మంచి పద్ధతి కాదు సర్.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, నా పేరు యిచ్చాను.

ఛైర్మన్: 80మంది పేర్లు యిస్తే అందరూ మాట్లాడవలసిందేనా? ఒకరు మాట్లాడతారు. దానికి రిప్లయ్ యిస్తారు. తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి. ముందు రిప్లయ్ యివ్వనివ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్క నిముషం .

ఛైర్మన్: వన్ మినిట్, వన్ మినిట్ అంటూ హాఫ్ యాన్ అవర్ చేస్తారు. మంత్రిగారి రిప్లయ్ తరువాతనే క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అందరి చేత మాట్లాడించి తరువాత రిప్లయ్ యివ్వమనండి.ఇది యింపార్టెంట్ సబ్జెక్ట్. దీని మీద మాట్లాడడానికి మాకు వాయిస్ లేదా?

ఛైర్మన్: నేను పాత వాడిని, పాత పద్ధతులు చెబుతున్నాను. సరే మాట్లాడండి.

శ్రీ జి. యస్. యస్. శౌజీ (సోంపేట): అధ్యక్షా, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. మంత్రిగారి సమాదానం తరువాత క్లారిఫికేషన్స్ అడగండి అన్నారు అధ్యక్షా. ఒక విధంగా మంత్రిగారి సమాధానం బుద్ధప్రసాద్ స్పీచ్ ద్వారా విన్నాము. వారు చెప్పిందంతా మంత్రిగారి సమాధానమే. మా సందేహాలను దయచేసి మీరు ఆకళింపు చేసుకొని, తగిన సమాధానం యిప్పిస్తారని ఆశిస్తున్నాము. ఇందిరమ్మ పేరుతో ప్రకటించబడిన మరొక పథకం ఇది. ఈ పథకం వివరాలు అన్నీ బుద్ధప్రసాద్ చెప్పారు. వంద రూపాయలకు విద్యుత్ కనెక్షన్, ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, మంచినీరు, ప్రాథమిక వసతులు, పారిశుధ్యం, డ్రైనేజ్, 90 శాతం గ్రామాలకు తారు రోడ్లు, ప్రాథమిక విద్య, పెన్షన్స్ యివన్నీ యివ్వడం జరుగుతుంది. ఇప్పటికే ఈ పథకాలలో కొన్నింటికి ఇందిరమ్మ పేరు, కొన్నింటికి రాజీవ్ గాంధీ పేరు పెట్టి వున్నారు. ఆపథకాలతోబాటు మరికొన్ని కలిపి ఇప్పుడు ఈ పేరు పెట్టారు. సబ్జెక్ట్‌తో సంబంధం వుందో లేదో గాని ఇందిరమ్మ పేరుతో సంబంధం వుంది కాబట్టి నేను ఒక క్లారిఫికేషన్

అడుగుతున్నాను. మంత్రిగారు తప్పక సమాధానం చెప్పాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ పేరుతో ఎన్ని కార్యక్రమాలు పెట్టారో చెప్పమని అడుగుతే ఒక్కరు కూడా చెప్పకపోవచ్చు. అసలు విషయం కూడా చెబుతానండీ, చెప్పనని కాదు. ఈ పథకం తాలూకు వుద్దేశం దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారిని పూర్తి స్థాయిలో ఒకేసారి బయటకు తీసుకురావడానికి ' అరచేతిలో వైకుంఠం' చూపడం .అది గాలిలో మేడలు కట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఖర్చు అంచనాలను గురించి కూడా ఒకసారి గమనించండి అధ్యక్షా. ఖర్చు అంచనా రు. 23 వేల కోట్లుగా చెప్పారు. ఖర్చు అంచనా రు. 23 వేల కోట్లు కాగా రు. 19 వేల కోట్లు అందుబాటులో వుంటుందని నోట్‌లో యిచ్చారు. ఈ అంచనాలేవీ యింకా ప్రాథమిక స్థాయిలో మొదలుకాలేదు. జిల్లా కలెక్టర్లకు జీవో ద్వారా ఆదేశాలు యిచ్చారు. కలెక్టర్లను పూర్తి స్థాయిలో అంచనా వేయండని అన్నారు. ప్రాథమిక అంచనా రు.23 వేల కోట్లు. ఇదింకా ఎన్ని రెట్లు పెరుగుతుందో , బహుశా బడ్జెట్ సెషన్ నాటికి పూర్తి వివరాలు వస్తాయనుకుంటాను. ఆ విషయం మంత్రిగారు చెప్పాలి. బడ్జెటరీ ప్రొవిజన్ కు సంబంధించి 8వ తేదీ నాడు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు స్టేట్‌మెంట్ యిచ్చారు. 9వ తేదీన హిందూలో స్టేట్‌మెంట్ వచ్చింది.
మ.12.40

ఏ కార్యక్రమం అయినా, ఏ పథకం అయినా, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేయాలే తప్ప, వేరే విధంగా చేస్తే, ఆ ఫలితాలు రావు, డబ్బులు చెట్లకు కాయవు అన్న విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రధానమంత్రిగారే అన్నారు. అది కూడా ఇక్కడ చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పేద ప్రజల కనీస అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ అందమైన కలలతో కూడిన కార్యక్రమాన్ని తొమ్మిది ప్రకటనలతో ప్రారంభించారు. మీకూ తెలుసు. గ్రామీణ ప్రాంతాల్లో మనం చంటిపిల్లలను లాలించడానికి ఒక కార్యక్రమం చేస్తూ ఉంటాము. చిన్న పిల్లల అరచేయి తీసుకుని, చేయి అంటే అది మీ గుర్తు కూడా, ఇది అన్నం, ఇది పప్పు, ఇది నెయ్యి, ఇది చారు అంటూ గుడి గుడి గుంజం సంతకు దారేది అని అంటాము. అదే మాదిరిగా ఈ తొమ్మిది కార్యక్రమాలన్నీ కలిపి ఒక గిన్నెలో కలిపి మీ చేతిలో పెట్టేసామని చెప్పడానికి తప్ప మరొకటి కాదు అన్నది వాస్తవము. ఈరోజున నేను చెపుతున్న ఈ మాటలు భవిష్యత్తులో, ఎక్కువ కాలం కాదు, మీరు అధికారంలో ఉండగానే ఋజువు అవుతుందనే విషయాన్ని కూడా ఈ రోజు సభకు తెలియచేస్తున్నాను.

ఇకపోతే, ఈ కార్యక్రమాల గురించి కాలాన్ని నిర్ణయించారు. దాని గురించి .......

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి. ఎంతసేపు?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )
ఆయన మాట్లాడుతారండీ? మీరెందుకు అడుగుతారు.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి : సార్, నేను కొన్ని పాయింట్లు వ్రాసుకున్నాను. నేను తరచూ మాట్లాడే వ్యక్తిని కాదు అన్న సంగతి మీకు తెలుసు కూడా. కాబట్టి నేను వ్రాసుకున్న పాయింట్లు చెప్పడానికి ఎంత సమయం పడుతుందే అంచనా వేయలేను. కాబట్టి నా పాయింట్లను చెప్పడానికి అవకాశం దయచేసి కల్పించవలసిందిగా కోరుతున్నాను. నేను పదే పదే మాట్లాడుతుంటే, ఎంత టైమ్ పడుతుందో అంచనా వేసుకోగలను. అయితే నేను పదే పదే మాట్లాడే వ్యక్తిని కాదు అన్న విషయం మీకూ తెలుసు కాబట్టి నేను చెప్పే ఈ పాయింట్లను చెప్పడానికి అవకాశం కల్పించవలసిందిగా మిమ్మల్ని వినయపూర్వకంగా కోరుతున్నాను. నేను అనవసరంగా వేరే విషయాల జోలికి వెళ్లను. ఎందుకంటే మరి ఇందాక బుద్ధప్రసాద్‌గారు రాజీవ్‌గాంధీ ప్రోగ్రామ్‌ల వరకు వెళ్లిపోయారు. నేను ఇందిరమ్మ పథకం వరకే పరిమితమై మాట్లాడుతాను.

అధ్యక్షా, పథకం యొక్క కాల నిర్ణయం గురించి ఒకసారి మీరు ఆలోచించాలి. కాల నిర్ణయం అంటే దానియొక్క సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించండి. ఈ పథకానికి మూడు సంవత్సరాల కాలం పెట్టారు. అంటే దీనియొక్క ఆంతర్యం ఏమిటో ఒకసారి ఆలోచించండి. రాజశేఖర్‌రెడ్డిగారు భారీ కార్యక్రమాలు చేపడుతూ, మేము 20 సంవత్సరాలు ఉంటామని చెపుతుంటారు, మేము ఆ ప్రకటనలు చూస్తూ ఉంటాము. అధికారంలోకి వచ్చారు. ........

(అధికార పక్షం నుండి అంతరాయం )

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ తాలూకు కాల నిర్ణయం మీకు తెలుసును అయిదు సంవత్సరాలని చెప్పి. కాబట్టి నీటిపారుదల ప్రాజెక్టులు తీసుకున్నారు, వాటిని అయిదు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచిపోయింది. కాబట్టి ఇందిరమ్మ పథకానికి మూడు సంవత్సరాల కాల పరిమితి పెట్టారు. ఇంకొక సంవత్సరం పోతే ఇంకొక కార్యక్రమం వస్తుంది, దానికి రెండు సంవత్సరాలు అంటారు. ఆ తరువాత ఒక సంవత్సరం అంటారు. కాబట్టి మూడు సంవత్సరాల్లో ఈ కార్యక్రమం యొక్క సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించమనండి. సాధ్యం కానే కాదు......

(అంతరాయం )

అవును చంద్రబాబునాయుడుగారూ చెప్పారు. అయితే ఆయన అయిదు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు అని చెప్పలేదు. 20 సంవత్సరాల కార్యక్రమమే ఆయన చెప్పారు. ఆ విధంగా 20 సంవత్సరాలపాటు ఉండటానికి ప్రయత్నం చేశాము. అయితే మేము ఉండలేకపోయాము. మీరు ఇప్పుడు 20 సంవత్సరాలు ఉంటామని చెప్పి మీరు ప్రకటించి, అయిదు సంవత్సరాలు అంటున్నారు, మూడు సంవత్సరాలు అంటున్నారు, రెండు సంవత్సరాలు అంటున్నారు. ఖచ్చితంగా రేపొద్దున ఈ కార్యక్రమం సాధ్యమవుతుందనే విషయం వాస్తవం కాదనే విషయాన్ని మీరు ఒకసారి ఆలోచించండి. అంటే ఈ అయిదు సంవత్సరాల కార్యక్రమం కాని, మూడు సంవత్సరాల కార్యక్రమం కాని, రెండు సంవత్సరాల కార్యక్రమం గాని ఇవన్నీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న కార్యక్రమాలే తప్ప మరొకటి కాదు అన్నది వాస్తవమైన విషయము.......

(అధికార పక్షం నుండి అంతరాయం )

అధ్యక్షా, మీరు కూడా సీనియర్ లెజిస్లేటర్. గౌ.మంత్రిగారు నోట్ ఇస్తూ, అందులో బడ్జెటరీ ప్రొవిజన్ కూడా చెప్పారు. రెండే రెండు లైన్లు ఉన్నాయి. చదివి వినిపిస్తాను. ప్రభుత్వం ప్రతి సంవత్సరం తరువాత సంవత్సరం వేసే బడ్జెట్ కేటాయింపులన్నీ ఖర్చు చేయడం మినహా చివరలో వారు ఏమి సాధించగల్గుతున్నారు అన్న విషయంతో ప్రభుత్వం సంతృప్తి చెందడం లేదు అన్న విషయం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టక తెలిసింది పాపం. మంచిదే. సంతోషం. అయితే ఈ కార్యక్రమం కింద మీరు డబ్బును ఏ విధంగా మీట్ అవుతారు? అంటే మీరు మిగిలిన గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేయడం మానేస్తారా భవిష్యత్తులో? మీరు ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఈ కార్యక్రమాలు చేయబోతున్నారా? అంటే ఇప్పుడే ఏదైతే మంచినీరు తదితర కార్యక్రమాలు గురించి బుద్ధ ప్రసాద్‌గారు చెప్పారో, ఆ కార్యక్రమాలు మిగిలిన గ్రామాల్లో ఏవీ జరగవన్న మాట. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని మూడవ వంతు జనాభా ప్రాతిపదికగా తీసుకుని గ్రామాల్ని ఎంపిక చేశారు. చేసినపుడు ఈ మూడు సంవత్సరాల్లో మిగిలిన గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉంటుంది? మూడు సంవత్సరాలు అని ఎందుకు అంటున్నారు మీరు? ఈ సంవత్సరం ఎలాగో గడిచిపోయింది. కాబట్టి ఈ సంవత్సరం కాదు. కాబట్టి ఎంపిక చేయబడిన గ్రామాల్నే చూసుకుని మీరు ముందుకు వెళ్లతారు. కాబట్టి బడ్జెట్ కేటాయింపు విషయం చూస్తే, బుద్ధ ప్రసాద్‌గారు ఇళ్ల కేటాయింపు గురించి చెప్పారు,ఆ ఇళ్లు గాని, మిగిలిన కార్యక్రమాలు గాని నిలిపివేసి, ఆ ఆర్థిక సంవత్సరంలో కేవలం మూడవ వంతు గ్రామాల్లోనే మీరు ఈ కార్యక్రమాలు చేపడతారా అన్న విషయాన్ని దయచేసి మంత్రిగారు స్పష్టం చేయవలసి ఉంది. ఇది చాలా ఘోరమైన విషయము. అదేదో కాకులను కొట్టి, గద్దలకు వేసినట్లుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందరూ ఇప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. రేపొద్దున వాస్తవాలను

తెలుసుకుంటారు. ఈ జి.ఓ. ప్రకారం కార్యక్రమాన్ని అమలుచేయడం ప్రారంభించిన తరువాత వాస్తవ పరిస్థితులు మన శాసనసభ్యులందరికీ తెలుస్తుంది......

ఛైర్మన్ : మీరు సబ్ కమిటీ మీటింగుల మాదిరిగా చేస్తే ఎట్లా?

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి : అధ్యక్షా, ప్రభుత్వం 360 నంబరు జి.ఓ.ను ఇచ్చింది. దీని ద్వారా జిల్లా, మండల స్థాయిల్లో కమిటీలను వేశారు. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఛైర్మన్, మండల స్థాయిలో ఎం.పి.పి.లను వేశారు. సంతోషమే. అయితే వాళ్ల అధికారాలేమిటి? వాళ్ల పరిమితులేమిటి అన్నది ఇందులో లేనే లేదు. నేను ముఖ్యంగా జి.ఓ.కు సంబంధించి, కమిటీలకు సంబంధించి ప్రశ్నించదలచుకున్నాను. అసలు ఎంపిక నిర్ణయాన్ని ఎవరు చేస్తారు? దానికి ప్రాతిపదిక ఏమిటి? దాని నియమ నిబంధనలు ఏమిటి ఈ గ్రామాల ఎంపికకు సంబంధించి. బహుశా వారు ఒక మాట చెప్పవచ్చు. మూడు సంవత్సరాలపాటు జరిగే కార్యక్రమం కాబట్టి ఏది ముందు, ఏది తరువాత తీసుకున్నా, మీకు వచ్చిన నష్టం ఏమిటి అని. ఆ విధంగా అది సాధ్యం కానే కాదు అని నేను చెప్పదలచుకున్నాను. అసలు ఎంపిక విధానాన్ని ఎవరు చేశారు? జి.ఓ. ప్రకారం జిల్లాల వారీగా శాసనసభ్యులే చేశారా? సంతోషం. ఏ శాసనసభ్యులు చేశారు? అన్ని పార్టీల శాసనసభ్యులు చేశారా? లేకపోతే కేవలం ఒక పార్టీకి సంబంధించిన శాసనసభ్యులే చేశారా అనేది స్పష్టం చేయాలి. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దీనికి ఫైనల్ అథారిటీ జి.ఓ. ప్రకారం. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు అంటే, ఆ జిల్లాకు సంబంధించిన వ్యక్తి కాదు, కాబట్టి ఆయనకు ఎవరో ఒకరు ఇన్‌ఫర్మేషన్ ఫీడింగ్ చేయాలి. ఆ ఫీడింగ్ అన్నది అధికారులు చేశారా? అక్కడ ఉన్న రాజకీయ పార్టీ కార్యకర్తలు చేశారా? ఒకసారి మీరు ఆలోచించాలని కోరుతున్నాను. అధికారులే చేసి ఉంటే, దానికి ప్రాతిపదిక ఏమిటి? జనరల్‌గా ప్రాతిపదిక అంటే మీకు తెలియంది కాదు, ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా, జనరల్‌గా ఎస్సీ, ఎస్టీ, బి.సి. జనాభాతోపాటు, వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని చేయాలని క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇస్తారు. ఆ విధంగా కాకుండా ఈ గ్రామాల ఎంపిక ఏ విధంగా జరిగింది? నేను ఒక పేపర్లో చూశాను. పేపర్లు అంటే మన ముఖ్యమంత్రిగారికి రెండు పేపర్లు పడవు. కాబట్టి ఆ పేపర్లు గురించి నేను ప్రస్తావించడం లేదు అందులో క్లియర్‌గా వచ్చినప్పటికీ..........

(అధికార పక్షం నుండి అంతరాయం )

" ప్రజాశక్తి " అనే పేపరులో ఈ కార్యక్రమానికి సంబంధించి వ్రాశారు. " గ్రామాల వార్డుల ఎంపికలో వివక్షత ",
మ.12.50

ఆ ప్రాంతాలకు అన్యాయం. సంపన్నుల వీధులలోనే రోడ్డు సౌకర్యాలు. రాష్ట్రం అంతటా పక్షపాతమే. సర్కారు తీరుపై సర్వత్రా నిరసనే. 'ప్రజాశక్తి' పత్రికలో ఈ రోజు వచ్చింది చెబుతున్నాను అధ్యక్షా. మిగిలిన పేపర్సు కాదు. మిత్రపక్షమైన పార్టీ కూడా ఈ కార్యక్రమాల పట్ల ఏ విధంగా ఆందోళన చెందుతున్నదో మీ దృష్టికి తెస్తున్నాను.

ఈ గ్రామాల ఎంపిక జరిగిందా లేదా అధ్యక్షా? నోట్ ప్రకారం జరిగింది. మంత్రి గారు తెలియజేశారు. నోట్ ప్రకారం జరిగి ఉంటే జిల్లా స్థాయిలో ఎవరు ప్రకటించాలి? జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సంతకంతో వచ్చింది కాబట్టి ఇన్‌ఛార్జి మంత్రి గారి పేపరు ప్రకటన అయినా రావాలి. ఈ రోజు వరకూ రాలేదు. లేదూ, ఆ జిల్లాలో ఉన్న మంత్రి, మా జిల్లాలో ధర్మాన ప్రసాదరావు గారు. వారి పేరుతోనైనా పేపరు ప్రకటన రావాలి. అది ఈనాటికీ రాలేదు. ఆ తర్వాత జిల్లా కలెక్టరు గారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఈ గ్రామాలను ఎంపిక చేసినా ఆ జిల్లా కలెక్టరు ప్రకటన ఇవ్వాలి. అవునంటారా కాదంటారా? అయితే ఈ నాటికీ మా జిల్లాలో ఏ విధమైన ప్రకటనా ఆ ఇద్దరు మంత్రుల నుంచి గాని, జిల్లా కలెక్టరు నుంచి గాని రాలేదు. అయితే ఒక మండలానికి సంబంధించి అధికార పార్టీ మనుష్యులు తమ విజ్ఞప్తి మేరకు ఎంపిక చేసినందుకు మేము మంత్రులకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు

చెబుతున్నామని ప్రకటన ఆ గ్రామాల నుంచి వచ్చింది. ఆ గ్రామాలు అవునా కాదా? మంత్రి గారి లిస్టులో ఈ గ్రామాలు ఉంటే రైటే. ఇంతవరకూ శాసన సభ్యులకు ఫలానా గ్రామాలు సమాచారం నిమిత్తం " For information " తెలియజేయలేదు. శాసన సభ్యులకు తెలియజేయలేదు. మమ్మల్ని అడగలేదు, అది అలా ఉంచండి. అసలు దీనికి గైడ్‌లైన్సు ఏమిటి? స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. నాకు సమయాన్ని కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నా సందేహాలను తీర్చే బాధ్యత మీరు వహించాల్సిందిగా కోరుతూ సెలవు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రి గారు ఇచ్చిన నోట్ ఒకసారి చూస్తే దీని లక్ష్యం గాని, ఉద్దేశ్యం గాని చాలా బాగుంది. ఇది నేతిబీరకాయ లాగా ఉంది. లక్ష్యానికి సంబంధించి చాలా బాగుంది. పారదర్శక పద్ధతిలో గ్రామాలు, మునిసిపాలిటీల సమగ్రాభివృద్ధి అయ్యేట్లు చేసేది, అంటే పారదర్శక పద్ధతి అంటే, గ్రామ పంచాయతీలు, మండల వ్యవస్థ, జిల్లా పరిషత్తు. కనీసం వాళ్ల ర్యాంకింగు తీసుకోమని. ఆ మండలాలు, జిల్లాలు ఎక్కడ వెనుకబాటుతనం ఉందో, ఏ విషయం అడుగుతున్నారో, అణగారిన లేక రోడ్డు లేని ప్రాంతాలు, సంపూర్ణ ప్రమాణాలు లేని గ్రామాలు వీటిని ర్యాంకింగు చేయమని చెప్పాల్సిన అవసరం ఉంది. ఇది చేయడంలో ప్రభుత్వానికి మరి ఏం కల వచ్చిందో తెలియదు గానీ అటు పోయినట్లు కనబడడం లేదు. పారదర్శకం అంటే, ఇంటి పేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల కంపూ అంటే ఎట్లా? నోటితో పారదర్శకత అంటున్నారు. చేసిన పని అట్లా లేదు. రెండవ వైపు, దీని కంటే ముందు ఒక అంశం గురించి చెప్పాలి.

మీరు రాజీవ్ గాంధీ పేర పల్లెబాట పెట్టారు. చాలా బాగుంది. రాజీవ్ గాంధీ నగర బాట పెట్టారు. స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని అన్నారు. రాజీవ్ గాంధీని మీరు తిడుతున్నారో, దీవిస్తున్నారో గాని, 73-74 రాజ్యాంగ సవరణకి స్ఫూర్తి ఎవరు? రాజీవ్ గాంధీ గారు. ఒకపక్క ఆ పేరుతో కార్యక్రమాలు పెడుతూ, మరొకవైపు ఇందిరాగాంధీ పథకంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్తులు కనీసం వీటిలో చర్చించకుండా గ్రామాల అభివృద్ధికి సంబంధించి ర్యాంకింగు తీసుకోకుండా గ్రామాలను తెప్పించామంటే, హైదరాబాదులో కూర్చుంటే మునిసిపాలిటీలు, ఆదర్శ గ్రామాలు తెలుస్తాయా? ఇది ఎంత బాధాకరమైన విషయం? నోడల్ సిస్టం పెట్టారు. అప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉండి ఇది ఎంత దుర్మార్గం అన్నారు. దీనిని ఎండగట్టాలన్నారు. మరి మీరిప్పుడు చేస్తున్నది ఏమిటి? నోడల్ వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ అధికారాలను మింగేసిందే. ఆదర్శ గ్రామాలను ఏ విధంగా ఎంపిక చేశారు? గ్రామ స్థాయిలో ఉండే అధికారాలను ఏ విధంగా మింగేస్తున్నారు? ఇదేనా ప్రజాస్వామ్యం? పైకి ఇందిరాగాంధీ పథకం అని పేరు పెట్టారు. రాజీవ్ గాంధీ ఆశయాలను వమ్ము చేస్తూ, ఇందిరా గాంధీ పేరు పెట్టి, నోటితో మాట్లాడుతూ, నొసటితో వెక్కిరిస్తున్నారు. ఇది గమనించాలి. ఇప్పటికైనా లొసుగులను సవరించాలి.

మండలాలలో జాతీయ రహదారి మీద గ్రామాలను తీసుకున్నారు. బాగా అభివృద్ధి చెందిన గ్రామాలను తీసుకున్నారు. జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జి మంత్రి, ఎమ్మెల్యే రాసి ఇస్తే అది ప్రజాభిప్రాయం అవుతుందా? కింది స్థాయి నుంచి మనం చర్చిద్దాం. గ్రామ స్థాయి నుంచి, జిల్లాలు, మండలాల స్థాయి నుంచి, జడ్‌పి నుంచి డిఆర్‌సిలో చర్చిస్తే సరిపోతుంది. మేమే అన్నీ చేశామని చెప్పుకోడానికి, చెట్టు ఎక్కక ముందు ఒకలాగ, ఎక్కేక ఒకలాగా మాట్లాడినట్లుగా ఉంది. ఖచ్చితంగా మాట్లాడవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ ఒక్క విషయం. ఈ రోజు గాంధీ గారు జాతిపిత. వారి ఆశయాలకు మేము ఉన్నామని చెబుతున్నారు. ఖద్దరు మీరు విడవలేదు. టోపీలు పెడుతున్నారు. ఆయన చెప్పింది ఏమిటి? గ్రామీణ స్వరాజ్యం కావాలని అన్నారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నారు. గ్రామాలలో స్థానిక సంస్థలకు సంపూర్ణ అధికారాలు కావాలని అన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత సత్యమో ఆదర్శ గ్రామాలలో అంత సత్యం ఉంది. ఇది సరైనది కాదు. మీకు ఈ రోజు వ్యతిరేకులు వేళ్ల మీద లెక్కబెట్టవచ్చు. అయినపుడు మీరు చర్చించడానికి లేరంటే ఏం కొంపలు మునిగిపోయాయని? మునిసిపాలిటీలు గాని, వార్డులు గాని, ఆదర్శ గ్రామాలు గాని వీటిల్లో ప్రజాస్వామ్యం ఉంటుందని భావించాం. అలా లేనపుడు ఏ రకంగా సిగ్నల్సు పోతాయి?

అధ్యక్షా, ఈ రోజు అభివృద్ధి విషయంలో కర్ణాటకలో ర్యాంకింగు ఇచ్చారు. ర్యాంకింగు అంటే వైద్యం, విద్య, రహదారులు, నీటిపారుదల వంటి అనేక అంశాలను పరిశీలన చేసి ఒక ర్యాంకింగు ఇచ్చి, వెనుకబడి ఉన్న గ్రామాలను సౌకర్యాలు లేనివిగా ర్యాంకింగు చెయ్యండి. అలా చేసిన నాడు పాత ప్రభుత్వం చేసిన దాని కంటే కొత్తగా ఉన్న విధానాలని అంటారు. ప్రజలు హర్షిస్తారు. లేకుంటే ఎట్లా?

మూడు సంవత్సరాల వరకూ ఎంతో కొంత అవసరం ఉన్న గ్రామాలకు అవసరాలను అదనంగా ఇస్తూ అవసరం లేకుండా, మండల కేంద్రాలు కూడా ఆదర్శగ్రామాలలో ఉన్నాయి. ఏ రకంగా ఓన్ చేసుకుంటారు? ఇంటీరియర్ గ్రామాలను పక్కన పెట్టేసారు. మంత్రి గారికి అర్థం కావడం లేదు. ఒక విషయం. పంచాయతీరాజ్ మంత్రిగారికి మేము విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, అన్ని రకాల అభివృద్ధి జరగాలంటే, అందరి సలహాలు వచ్చేట్లు చూడండి. ప్రభుత్వాన్ని అటువైపు డ్రైవ్ చెయ్యండి. వన్‌సైడెడ్‌గా చేసుకుంటూ పోదామంటే, అలా గతంలో వన్‌సైడెడ్‌గా వెళ్లిన వారికి ఏ తీర్పు ఇచ్చారో అదే గుణపాఠం మీకూ తప్పదు. అది వచ్చి తీరుతుంది.

నేను అడిగేది ఒక్కటే. పంచాయతీరాజ్ మంత్రి గారూ, జిల్లాల వారీగా ర్యాంకింగు తీసుకోండి. హడ్కో పరిస్థితి ఏమిటి? మీకు నచ్చితే ఏదైనా పెడతారు. నచ్చకపోతే మీ ఇష్టం. నాబ్కో లోను మీ స్వంత ఎస్టేటు నుంచి ఇస్తున్నారా?
మ.1.00

ప్రజల మీద వేసే భారం మేము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలు పన్నులు చెల్లించాలి . మళ్లీ రేపు వేయబోయే భారం మోయాలి . ర్యాంకింగ్ ఇచ్చి అభివృద్ధి విషయం ఆలోచించాలి తప్ప మీ ఇష్టం వచ్చినట్లు చేస్తే మేము కూడా ఏంచేయాలో ఒక నిర్ణయం తీసుకుంటాము . అవసరం అయితే సెక్రటేరియట్ ముందు ధర్నా చేసే కార్యక్రమం చేయవలసి ఉంటుంది .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల నూతన సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నోట్‌పై పంచాయతీ రాజ్ మినిస్టరుగారు ఇచ్చిన సమాధానంలో వారు సమగ్ర కేంద్రీకృత విధానం అమలుజరపాలని ఆలోచిస్తున్నారు . ఇప్పటివరకు సమగ్ర కేంద్రీకృత విధానం లేదు . మహాత్మాగాంధీ ఏమి చెప్పారు ? గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్నారు . పల్లెలు పట్నాలుగా మారినప్పుడు ప్రజల కలలు నిజం అవుతాయని అన్నారు . స్వాతంత్ర్యం వచ్చి 59 సంవత్సరాలు గడిచింది . గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు నోడల్, జన్మభూమి కార్యక్రమాలలో మైక్రో సర్వే చేసి గ్రామాలలో బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన నూతన పద్ధతులు సర్వే చేశారు . ఏమి జరిగింది ? అవి బుట్టదాఖలు చేశారు . కోటి వరాలు పోయాయి . సమగ్ర కేంద్రీకృత గ్రామీణ విధానం పేరుతో ఏకీకృత సెంట్రలైజ్డు విధానం ప్రవేశపెడితే ఇక్కడ హైదరాబాద్ నుండి గ్రామాలకు అభివృద్ధి అనే పరిస్థితి వస్తుంది . స్థానిక సంస్థలకు 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా రావలసిన హక్కులు గత ప్రభుత్వాలు కాగితాల మీదకు తెచ్చాయి . మీరు అమలుచేస్తారు అనుకుంటే అదికూడా కావడంలేదు . ఎంపిక జరుగుతున్న పరిస్థితి చూస్తే చాలా అన్యాయంగా ఉంది, ఇది చాలా బాధాకరం . అసలు ఇన్‌చార్జీ మినిస్టరు ఎక్కడనుండి చేశారు ? ఎలా చేస్తారు ? దానికి సంబంధించిన పరిస్థితి ఏమిటి ? బాగా వెనుకబడిన రిమోట్ గ్రామాలకు ఫస్ట్ ప్రయారిటీ, వాటికంటే కొంత మెరుగ్గా వున్న వాటికి సెకండ్, ఆ తరువాత కొంత అభివృద్ధి చెందిన వాటిని సెలక్ట్ చేస్తే అర్థం ఉండేది . ఇది ప్రజాస్వామ్య కేంద్రీకరణ విధానంలో వికేంద్రీకరణ విధానం కావాలి . మనం కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నాము . గత ప్రభుత్వాల, పార్టీల పరిస్థితి ఏమిటి ? కేంద్రీకృత విధానం అమలుచేయడంలో నియంతృత్వ పోకడలు అవలంబిస్తే రానున్న కాలంలో ప్రజల నుండి ఇబ్బంది తప్పదు . ఇటీవల నా నియోజకవర్గంలో జనరల్‌బాడీ మీటింగ్ పెడితే మారుమూల గ్రామాల నుండి వచ్చి ధర్నా చేశారు . జవాబు ఏమి చెప్పాలో తెలియని పరిస్థితి ఉంది . ఎండివో పంపిన లిస్ట్ ఒకటయితే, ఇక్కడ నుండి వేరే లిస్ట్ రావడం జరిగింది . దీనివలన గ్రామాలలో చీలికలు ఏర్పడి, ఐక్యత లేని పరిస్థితి

వస్తుంది . అందువలన దీనిని స్ఫూర్తితో అమలుపరిస్తే బాగుంటుంది . డబ్బు బాగానే వుంది . ముందు మూడవ వంతు, రెండవ సంవత్సరంలో ఒక వంతు, మూడవ సంవత్సరం పూర్తిగా చేస్తామని అన్నారు, మునిసిపాలిటీలకు అలాగే చేస్తున్నారు . మౌలిక సదుపాయాలకు సంబంధించి మంచి ఆలోచన ఉంది . అమలుచేయడానికి రు . 19,000 కోట్లు ఉంది . ఇంకా రు . 4 వేల కోట్లయితే సరిపోతుంది అంటున్నారు . అని డిపార్ట్‌మెంట్స్‌ను పూల్ చేసి అందులో మూడవవంతు కేంద్రకరించి చేయడంవలన ఫలితాలు సాధించగలము అంటున్నారు . కాదని అనడంలేదు . రు 19 ,000 కోట్లు 23 వేల గ్రామాలకు కావాలి . వీటికి ఇటర్నల్ రోడ్స్, డ్రైనేజ్, సైడ్ డ్రైయిన్స్, సి.సి . రోడ్స్, త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇవన్నీ చేస్తే ఎలా చేయగలుగుతారు ? ఎంపికలోనే లోపాలు చేస్తున్నారు . ఈ రకంగా స్ఫూర్తికి విరుద్ధంగా ఇది రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణకు , ప్రజా ప్రతినిధుల హక్కులు హరించే పద్ధతిలో ఉంది . దీనిపై సమగ్రమైన చర్చ జరపకుండా ఆదరాబాదరా, తొందరపడి, క్షణాలలో ప్రపంచం మునిగిపోతుంది అనేవిధంగా తొందరపడి ఎంపిక చేయడంలో ఆంతర్యం ఏమిటి ? ఎందుకు చేస్తున్నారు ? అభివృద్ధిలో రాజకీయాలు వద్దు అంటారు, మళ్లీ రాజకీయాలు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు . దీనికి సరైన సమాధానం అడుగుతున్నాను . మీరు కూడా ఆలోచించండి . తమరు కూడా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవారే . 7940 గ్రామాలను, ఈ రోజు 1 కోటి 79 లక్షల జనాభాకు సంబంధించి అమలుచేస్తామని అంటున్నారు . కాదని అనడంలేదు . కానీ ఎంపికకు సంబంధించి తొందర పడుతున్నారు . ఆలోచన లేకుండా చేస్తున్నారు . గతంలో అనాలోచితంగా చేసిన దానికి గత ప్రభుత్వం దెబ్బతిన్న విషయం మీకు తెలుసు . ఇందులో మునిగిపోయేది లేదు కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది బాగా పరిశీలించిన తరువాత అమలు చేస్తే మంచిదని తెలియజేస్తున్నాను .

శ్రీ కె . ఈశ్వర్ (మేడారం) : అధ్యక్షా, ఆదర్శగ్రామాల అభివృద్ధి, ఇందిరమ్మ కార్యక్రమంపై ప్రభుత్వం తీసుకున్న హర్షణీయమైన కార్యక్రమం తీసుకున్నది . స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కూడా ఎన్నోపార్టీలు, ప్రభుత్వంలోకి వచ్చి ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నా గ్రామీణ వ్యవస్థ బాగుపడలేదు . కానీ ఈ నాడు తీసుకున్న కార్యక్రమాన్ని చాలా చక్కని కార్యక్రమంగా నేను భావిస్తున్నా ను . ఇందులో ఎన్నో అనుమానాలకు కూడా తావు వుంది . గ్రామాలను అభివృద్ధి పంచే దిశగా తీసుకున్న కార్యక్రమాలను స్పష్టం చేయవలసిన అవసరం ఉంది . ఇందులో రు . 23 వేల కోట్లతో ఎంపిక చేసిన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని చెబుతున్నారు . గత ప్రభుత్వాలు కూడా కేంద్రప్రభుత్వం ద్వారా వస్తున్న వాటికి కార్యరూపం తీసుకుని చేసిన జన్మభూమి కార్యక్రమం పూర్తిగా ప్రజాదరణ లేకుండా పోయిన విషయం మనకు తెలుసు . నేను ఒక ప్రశ్న సూటిగా అడుగుతున్నాను . ఈ 2005-06 సరత్సరంలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఏమైనా బడ్జెట్‌లో కేటాయింపు ఉందా ? ఈ కార్యక్రమం ఏ విధంగా చేస్తారనే విషయం స్పష్టం చేయాలి . ఇంతవరకు గ్రామాలలో ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు, అందులో గృహనిర్మాణం, త్రాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్, ఆరోగ్యం, అంగన్‌వాడి, ప్రాథమిక విద్య వీటన్నింటిలో ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా వీటికి న్యాయం చేయడంలో సఫలీకృతం కాలేదు . గృహనిర్మాణానికి సంబంధించి చేసిన కేటాయింపులు 50 శాతం ఎస్‌సిలకు ఇచ్చాము . కాని వారు వాటిని నిర్మించుకునే పరిస్థితి లేదు . ఇందులో ఏమన్నా మార్పు చేస్తారా లేదా యథావిధిగా కొనసాగిస్తారా అనే విషయం స్పష్టం చేయాలి . త్రాగునీటికి సంబంధించి అనేకా గ్రామాలలో పూర్తిస్థాయిలో ఆ ఏర్పాటు జరగలేదు . కొన్ని చోట్ల వాటర్ సోర్స్ కూడా లేదు . వాటర్ సోర్స్ ఉన్నచోట ప్రభుత్వం సదుపాయాలు కలిగించలేదు . ఇది కాకుండా ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాలు కూడా చాలా వున్నాయి . వీటిని గురించి సమగ్రమైన ఆలోచన చేస్తే తలపెట్టిన కార్యక్రమం పూర్తింగా సఫలీకృతం అయే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను . అదేవిధంగా ఆరోగ్యానికి సంబంధించి ఏ ప్రభుత్వం కూడా గ్రామీణప్రాంతాలలో ఉన్నవారికి ఆరోగ్యం అందించి అవకాశం ఇవ్వడంలేదు . గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పి . హెచ్ . సిలు పనిచేయడంలేదు . పి . హెచ్ . సిలు ఉంటే స్టాఫ్ గానీ డాక్టర్లు గానీ లేని పరిస్థితి

ఉంది . గ్రామీ ణ ప్రాంతాలలో రైతులు పనులకు వె ళ్లే సమయంలో ఉదయం రెండుగంటలు, సాయంత్రం 2 గంటలు పనిచేస్తే రైతులు ఇంటికి వచ్చే సమయానికి డాక్టర్లు అందుబాటులో లేని పరిస్థితి ఉంది .
మ.1.10

కాబట్టి గ్రామాల సంపూర్ణ వికాసానికి, అభివృద్ధికీ దోహద పడేది వైద్య రంగం. 24 గంటల పాటూ వైద్య సదుపాయం అందించిన నాడు మనం తలపెట్టిన కార్యక్రమం విజయవంత మవుతుంది.

ఇక గ్రామాల ఎంపిక విషయంలో పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా చేయడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన విధానాల ప్రకారం మారు మూల గ్రామాలను, ఇంత వరకు అభివృద్ధి చెందని గ్రామాలను, జనాభా తక్కువగా వున్న గ్రామాలను ఎంపిక చేయవలసి వుండగా, ఏకపక్షంగా ఈ గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. ఇది సరియైంది కాదు. అక్కడ వున్న స్థానిక ప్రజాప్రతినిధులకు ఐడియా వుంటుంది కాబట్టి వారి సలహాలను కూడా తీసుకోవలసి వుండగా, ఇంతవరకూ తీసుకోలేదు.

ఒక మంచి ఉద్దేశ్యంతో చేపట్టబడిన కార్యక్రమం చక్కని, ఆశించిన ఫలితాలను ఇవ్వాలంటే, సరియైన నిబంధనలను మొదట్లోనే పాటించకపోతే మనం నిర్దేశించుకున్న ఫలితాలు రావు. అందువల్ల క్షుణ్ణంగా చర్చించి సరియైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. గ్రామాలలో కాని, పట్టణ ప్రాంతాలలో మునిసిపాలిటీ వార్డులలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు, కౌన్సిలర్లూ వున్న ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగింది, ఇది సరియైంది కాదు. అభివృద్ధి అనేది మొత్తం అన్ని ప్రాంతాలకూ సంబంధించిన విషయం కాబట్టి ఈ విషయంలో సమగ్రమైన ఆలోచన చేసి, మళ్లీ నిర్ణయాలను తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రవేశపెట్టబడిన ఇందిరమ్మ గ్రామీణ ప్రాంతాల నమూనా, పట్టణ ప్రాంతాలలో నూతన సమగ్ర అభివృద్ధి అనే కార్యక్రమాలను చూసిన తరువాత, మనకు స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైన తరువాత కూడా ఇటువంటి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నామంటే, మన ప్రజాస్వామ్య వ్యవస్థకు, పార్లమెంటరీ వ్యవస్థకూ నిజంగా అవమానమేనని చెబుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైన తరువాత కూడా ఇంకా మన గ్రామాలు అభివృద్ధి చెందలేదు. మీరు ఇచ్చిన నోట్‌లో అనేకమైన కార్యక్రమాలను పొందుపరిచారు. వాటిని విజయవంతంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామంటే, ఈ 58 సంవత్సరాలుగా మనం ఖర్చు చేస్తున్న డబ్బు ఎక్కడకి పోయింది, మనం రూపొందించుకున్న పథకాలు ఎక్కడకు పోయాయి, పథకాలు ఏమై పోయాయని మనకు మనమే ప్రశ్నించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైన తరువాత నేడు కొన్ని గ్రామాలను మాత్రమే ఎంపిక చేసుకుని, వాటి అభివృద్ధికి మాత్రమే ఒక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకున్నామని చెప్పారు. అయితే ఎప్పటిలోగా ఈ పథకాలు పూర్తవుతాయి ? 58 సంవత్సరాలుగా మన లక్ష్యం నెరవేరనపుడు 2006-07 సంవత్సరం లోపల మనం అనుకున్న లక్ష్యాలను మనం నెరవేర్చగలమా ? మన రాజకీయ వ్యవస్థకూ, పరిపాలనా వ్యవస్థకూ చిత్తశుద్ధి వుంటే, మన గ్రామీణాభివృద్ధిని గురించి ఆలోచించుకోవాలి.

మనం 20 పాయింట్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాము. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, జన్మభూమి కార్యక్రమం పెట్టారు. ఇప్పుడు మీరు వచ్చి, ఇందిరమ్మ పథకం అంటున్నారు. ఇవన్నీ చిత్తశుద్ధి లేకుండా ప్రవేశపెడితే, వాటి వల్ల ఉపయోగం వుండదు. గ్రామాలలో వున్న స్థానిక సంస్థలను బలోపేతం చేయకుండా, వాటిని పరిపుష్టం చేయకుండా, వాటికి సంపూర్ణమైన అధికారాలను ఇవ్వకుండా ఏ పథకాలను రూపొందించి నప్పటికీ, గ్రామాల సమగ్రాభివృద్ధి జరగదని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మన స్థానిక సంస్థలకు వున్న కొద్దిపాటి అధికారాలనూ ఇందిరమ్మ పథకం పేరిట హరించి

వేస్తున్నాము. రాజీవ్ గాంధీగారు స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనుకుంటే, ఇందిరమ్మ పేరు మీద ఆ హక్కులను కాల రాస్తున్నాము.

మండల ప్రజా పరిషత్తులు కాని, జిల్లా పరిషత్తులు కాని, ఇక్కడ వున్న స్థానిక శాసన సభ్యులు కాని – వీరి ఎవరి ప్రమేయం లేకుండా గ్రామాలను ఎంపిక చేస్తాము, ఆ గ్రామాలను అభివృద్ధి చేస్తామంటే, ఇదెక్కడి న్యాయమని నేను ప్రశ్నించదలచుకున్నాను. స్థానిక సంస్థలను ప్రక్కన పెట్టి అభివృద్ధి చేయడానికి అవకాశమే వుండదు. స్థానిక శాసన సభ్యులను ఎందుకు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదని నేను ఈ ప్రభుత్వాన్ని సూటిగా అడగదలచుకున్నాను. ఇది స్థానిక సంస్థలనూ, ప్రజలనూ అవమాన పరచడం కాదా ? ఎం.పి.పి.లనూ, జడ్. పి.పి.లనూ ఎందుకు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు, వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా గ్రామాలను ఎందుకు ఎంపిక చేసారని అడగదలచుకున్నాను.

మీరు లక్ష్యాన్ని పెద్దగా పెట్టుకున్నారు. మరి గ్రామాల ఎంపికలోనే పొరపాట్లు చేసినపుడు మరి ఆ లక్ష్యాన్ని ఎట్లా చేరుకుంటారు ? ఇది రాజకీయం చేయడం కాదా ? మనం రాజకీయాలు చేస్తూ పోతే, మన గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయి ? ఇందిరమ్మ పేరు మీద పెద్ద పెద్ద పథకాలు తీసుకుని, గ్రామాలను పెద్ద ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తామని చెబుతూ, గ్రామాల ఎంపికలోనే రాజకీయాలు జోక్యం చేసుకుంటే, ఆ గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయనే విషయం గురించి మనం ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ప్రభుత్వ కార్యక్రమాలను యాంత్రికంగా అమలు చేయాలనుకుంటే, గత 58 సంవత్సరాలుగా మనం పొరపాటు చేసాము. యాంత్రికంగా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలని అనుకుంటే కనుక, దాని ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడవని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. యాంత్రికంగా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలని మీరు భావించినట్లయితే కనుక అది కేవలం మీ భ్రమ మాత్రమే అవుతుందని గత 58 సంవత్సరాల మన దేశ చరిత్ర చెబుతోంది, గత 58 సంవత్సరాలుగా మన గ్రామాల అభివృద్ధికి సంబంధించిన వాస్తవ విషయాలు చెబుతున్నాయి.

కాబట్టి స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైన తరువాత ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టి గ్రామాలను అభివృద్ధి చేద్దామనుకుంటే, మనం వాస్తవాలను గమనించాలని కోరుతున్నాను. స్థానిక సంస్థల ప్రమేయంతో, వాటి ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి జరగవలసిన అవసరం ఎంతైనా వుంది. స్థానిక సంస్థల ఆలోచనలను, లక్ష్యాలనూ నీరుగార్చ కూడదను.....

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ఒక్క నిమిషం . కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని అంటున్నారు. కాని గవర్నమెంట్ ఒక కంటిన్యువస్ ప్రాసెస్. కిషన్ రెడ్డి గారిని నేను అడిగేది ఏమిటంటే, ' ఫీల్ గుడ్ ' అన్నారు. మరి ఆ రోజు ఆ డైలాగ్స్ ఎందుకు చెప్పారు ?

శ్రీ జి.కిషన్ రెడ్డి : నేను కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ అని అనలేదు. ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించి బ్యూరోక్రసీ చేస్తున్న విషయాలను గురించి మాట్లాడాను తప్ప ఈ ప్రభుత్వమనీ, ఆ ప్రభుత్వ మని నేను చెప్పలేదు.

ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అనేక మౌలికమైన విషయాలను ఈ పథకాలలో పెట్టారు. దీనికి సంబంధించి, అసెంబ్లీలో చర్చ పెట్టాము. ఇంకా ఎక్స్‌పర్ట్‌లతో కాని, రాజకీయ పక్షాలతో కాని, అఖిల పక్ష సమావేశాలను కాని ఏర్పాటు చేసి చర్చించి, జిల్లా స్థాయిలో కాని, మండల స్థాయిలో కాని, ఇంప్లిమెంట్ చేయడానికి అందరిని భాగస్వాములను

చేయాలి. ఉపాధి కల్పన, అక్షరాస్యత, సాంఘిక దురాచారాలు, సామాజిక న్యాయం, సామాజిక చైతన్యం, – ఈ రకమైన విషయాలను ఇందులో పొందుపరచి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.

ఎట్టి పరిస్థితులలోనూ, ఈగ్రామాల ఎంపికలో కాని, వార్డుల ఎంపికలో కాని, స్థానిక సంస్థలకు ప్రాధాన్యతనివ్వాలి, వాటికి ప్రాముఖ్యత నివ్వవలసిన అవసరం ఎంతైనా వుందని, తద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డి ః అధ్యక్షా, ' గ్రామీణ ప్రాంతాలలో నూతన సమగ్రాభివృద్ధి పథకం ' కార్యక్రమాన్ని పూర్తిగా ఆహ్వానిస్తున్నాము. ముఖ్యంగా ప్రతిపక్ష సోదరులు దీనికి ఇందిరమ్మ పేరు పెట్టినందుకు దీనిని వ్యతిరేకిస్తున్నారో, లేకపోతే గ్రామాలు అభివృద్ధి కాకూడదని వ్యతిరేకిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. గత 9 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో గ్రామాలను పూర్తిగా గాలికి వదిలేసారు. ఈ రోజు......

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

చైర్మన్ ః ఒకరు మాట్లాడేటపుడు మరొకరు మాట్లాడ కూడదు. ( శ్రీ పి.శశిధర్ రెడ్డితో ) మీరు దయచేసి సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అవండి.

శ్రీ పి.శశిధర్ రెడ్డి ః ఇందిరమ్మ పేరు పెట్టినందుకే దీనిని వ్యతిరేకిస్తున్నారు తప్ప, ......

చైర్మన్ ః మీరు సబ్జక్ట్ మీద పాజిటివ్‌గా మాట్లాడండి.

శ్రీ పి.శశిధర్ రెడ్డి ః నేను ఏమి మాట్లాడినా పాజిటివ్‌గానే మాట్లాడతాను.

మ.1.20

గత 9 సంవత్సరాల పాలనలో వారు (తెలుగుదేశం)గ్రామాలను, రైతులను గాలికి వదిలేశారు. రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయుటకు చేస్తున్న ఈ పథకాన్ని వారు వ్యతిరేకించడమన్నది హాస్యాస్పదంగా ఉంది. గతంలో 9సంవత్సరాలు మీ ప్రభుత్వం అధికారంలో ఉండి చిన్న చిన్న పథకాలను ప్రవేశపట్టింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నూటికి నూరు శాతం పథకాలను ప్రవేశపెట్టింది.

(అంతరాయం)

ఈ పథకాల ద్వారా గ్రామాల్లోని పేదలకు, నిరుపేదలకు, లబ్దిదారులకు, నిర్వాసితులకు, ఇళ్లు లేని వారు, ఏ పార్టీ వారైనా సరే అన్ని వర్గాల కోసం ఇళ్లు కేటాయిస్తున్నది. మీ హయాంలో పాత గోడలకు పూతలు పూసి, ఉన్న వాడికే ముడేసి ఇళ్లు ఇచ్చిన వైనం అందరికీ తెలుసు. ఈ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఒక్కో గ్రామాన్ని సమగ్రంగా ఒక యూనిట్‌గా తీసుకొని 7 ప్రధానాంశాలను దృష్టిలో పెట్టుకొని చేస్తోంది. ప్రతి సంవత్సరం 1/3, వచ్చే సంవత్సరం 1/3 మరో సంవత్సరం 1/3 అలా నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలు అయిపోతాయి. దీనికి వారు ఇంత రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. 'ఇందిరమ్మ' పథకాన్ని మేము పూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :–'Integrated Novel Development in Rural Areas and model Municipal Arieas" that is Indiramma. ఇందిరమ్మ అంటేనే మనకు గుర్తు వచ్చేది 'రోటి కప్డా అవుర్ మకాన్' . అదే స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారు జలయజ్ఞం మొదలు పెట్టారు. మీరు గతంలో పది సంవత్సరాలపాటు పరిపాలన చేశారు. మీకు ఎప్పుడైనా నదుల అనుసంధానం గురించి ఆలోచన వచ్చిందా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు జలయజ్ఞమే కాకుండా, గ్రామాలు బాగుండాలని, ఇందిరమ్మ ఆశయం నెరవేర్చాలని Housing, Drinking water Supply, Sanitation- Individual Sanitary Latrines and Drainage System, Link Roads, Power Connections - Habitations and Households, Health Services including HIV/AIDS awareness and prevention అని చెప్పి 9 కార్యక్రమాలు వారు ఈ రోజు తీసుకోవడం జరిగింది. ఇంతకు ముందు శివాజీ గారు మాట్లాడుతూ, ఏరకంగా గ్రామాలను సెలక్ట్ చేశారో నాకు అర్థం కావడం లేదని అన్నారు. ఈ 9 పూర్తిగా saturation is the criteria అనేపద్ధతిలో చేస్తున్నామంటే ఈ రాష్ట్రంలో, ఏ గ్రామమైనా శ్యాచురేషన్ అయిందా, ఈ 9 అంశాలకు పూర్తి ప్రాధాన్యత సాధించిందా అని అడుగుతున్నాను. ఏ ఒక్క గ్రామంలో జరగలేదు. ఎక్కడైనా జరిగిందని మీరు అంటే చెప్పండి. మండలాలు తీసుకొన్నామని అన్నారు. మండలాలే కాదు, మునిసిపాలిటీలు కూడా తీసుకొన్నాము. పేద వాడు ఉన్న వాడు కేవలం పల్లెల్లోనే కాదు, కుగ్రామాల్లోనూ, మండల హెడ్ క్వార్టర్స్, మునిసిపాలిటీల్లోనూ ఉన్నారు. ఇంకా ఒక్క కార్పోరేషనే మిగిలి ఉంది. దాని సంగతి కూడా ఆలోచిస్తున్నారని అనుకొంటున్నాను. మాకు ఆ ఊరు, ఈ ఊరు అని లేదు.

(అంతరాయం)

వినవయ్యా.... అన్ని గ్రామాలు ఒకేమాట. శివాజి గారు మాట్లాడుతూ, ఇది పప్పు, ఇది నెయ్యి, ఇది అన్నం అన్ని కలుపుకొని తినాలి అని అన్నారు. మాకు అటువంటి భ్రమలు లేవు. కాబట్టి, రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలను సంపూర్ణంగా ఈ 9 సబ్జక్టులలో పూర్తిగా సాధించాలని మాకు లేదు. కాబటి, మాకు ఆర్థిక వనరులపై స్పృహ ఉంది. కాబట్టి, ఈ సంవత్సరం 30%, వచ్చే సంవత్సరం 35%, ఆ తరువాత 35%గా మూడు సంవత్సరాలుగా తీసుకొంటున్నాము. నాలుగువేల కోట్ల రూపాయలు ఎక్కడ నుండి తెస్తారని అడిగారు. ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నప్పుడు, ప్రధాన ప్రతిపక్షం వారు '' కరంటు వైర్లపైన గుడ్డలు ఆరేసుకోడానికి తప్పతే ఎందుకు పనికి రావు'' అన్నారు. ఇప్పుడు ఏమంటారు. ఆ వెర్లు పట్టుకొంటారా? మా ముఖ్య మంత్రి గారిది, మాది ఒక్కటే మాట. Where there is a will there is a way అనే పద్ధతి వెళుతున్నాము. మాకు సేవ చేయాలని, ఇందిరమ్మ ఆశయం నెరవేరాలనేకృత నిశ్చయంతో పోతున్నాము. మీ మెప్పు కోసమో, మరొకరి మెప్పు కోసమో మేము చేయడం లేదు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని గ్రహించి తన ఋణం తీర్చుకోవాలని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. మీరు ఎన్ని ఇళ్లు ఇచ్చారు. ఆ ఇచ్చిన ఇళ్ల విషయంలో లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా జరిగింది. అబ్బబ్బా అంటే నాలుగు లక్షల ఇళ్లు మీరు ఇచ్చారు. మేము అలా కాదు. మీరు ఇచ్చిన ఇళ్లు కూడా ఎవరికి ఇచ్చారు. ఎస్.సి.,ఎస్.టి. బి.సి., ఓ.సి. అన్నారు. కానీ ఈ రోజు పద్ధతి అది కాదు. ఈ రోజు 40లక్షల ఇళ్లుఈ బి.పి.ఎల్. లోపు ఉన్న వారికి, అర్హులైన వారికి సుమారు 40లక్షల మంది ఈ రాష్ట్రంలో ఉన్నారు. వీరందరికి ఇస్తే రూ. 10వేల కోట్లు ఖర్చౌతుంది. ఈ 40 లక్షలు కూడా కులం, మతం, పార్టీ అన్న భేదం లేకుండా అందరికి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ వాడైనా సరే, పేదవాడైనా సరే ఇళ్లు లేని వారికి అర్హులైన వారు వస్తే అందరికి ఇవ్వాలనే సత్ సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. మీ హయాంలో ఎమ్.ఎల్.ఏ.ల చుట్టూ తిరగడం, అధికారుల చుట్టూ తిరగడం, తిరిగిన తరువాత కూడా కొంత మందికి సర్దుబాటు చేయడం, కులాలు, మతాలు, పార్టీ అంటూ మీరు చేశారు. ఈ రోజు అటువంటివి లేవు. వర్గ విచక్షణ లేకుండా, పేద వారికి పార్టీ రహితంగా ఇవ్వాలని చేస్తున్నాము. ఈ రోజు మేము అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ ప్రజలతో మీటింగ్స్ పెడుతున్నాము. ఆ సందర్భంలో అక్కడకు వచ్చిన ప్రజలను, రైతులను 'అగ్రికల్చర్ కనెక్షన్స్‌కి విద్యుత్ సరఫరా నిమిత్తం డబ్బు చెల్లిస్తున్నారా, విద్యుత్ సరఫగా ఉచితంగా జరుగుతోందా, జరగకపోతే వ్యవసాయదారుడు చెయ్యిఎత్తాలని' మేమంటే ఒక్కరు కూడా చెయ్యి ఎత్తలేదు. అదేవిధంగా ఈ రోజు హౌసింగ్ కార్యక్రమాన్ని తీసుకొంటున్నాము. ఎవరైనా పేద వాడు ఇల్లు లేదనే మాట రావద్దని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. అటువంటి ప్రయత్నాన్ని మీరు హర్షించాల్సింది పోయి, ఆదిలోనే రాళ్ల వేసి ఆపాలని చూస్తున్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతమైతే రాజశేఖరరెడ్డి

గార్కి మంచి పేరు వస్తుందని, మాకు (ప్రతిపక్షాలకు) ముక్తి లేదని, శంకరగిరి మాణ్యాలు పట్టి పోవాల్సి వస్తుందని, అడవులకు వెళ్లాల్సి వస్తుందనే దురుద్దేశ్యంతో మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కాదు.

గతంలో, పెన్షన్స్ విషయంలో నేను కలెక్టర్, ఎమ్.ఆర్.ఓ.లతో మాట్లాడాను. ఎమ్.ఆర్.ఓ.ని పిలిచి 'పేదవాడు, తినడానికి తిండి లేక ఆకలికి అల్లల్లాడి చనిపోతున్నాడు, ఒక పెన్షన్ ఇప్పించవయ్యా' అని చెపితే ఆయన ఏమి చెప్పాడంటే 'ఎవరైనా చనిపోతే మీరు చెప్పండి, వారికి ఇస్తానని అన్నారు.' అంటే గుంతనక్క మాదిరిగా కూర్చొని, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తు ఉండాల్సిన విధంగా ఉండేది. దీనిని రూపు మాపడానికి ప్రయత్నం చేశాము.

(అంతరాయం)

మ.1.30

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ ఉంటే ఆయన యాక్షన్ చేస్తున్నట్లు ఉంది. అయన మంచి యాక్టరే. కానీ నేను మంత్రి గారి దృష్టికి ఒకటి తెస్తున్నాను. ఇందిరా గాంధీ గారు ఒక స్లోగన్ ఇచ్చారు. ' గరీబీ హఠావో 'అన్నారు. ' రోటి, కపడా ఔర్ మకాన్ ' అన్నది ఈ రాష్ట్రానికి ఎన్‌టి. రామారావు గారు ఇచ్చింది. ఈ రోజు ఇందిరా గాంధి గారు ఇచ్చింది కాదు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను అది రోజు ఎన్‌టి రామారావు గారు ఇచ్చిందనో, మా అధినాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి గారు ఇచ్చిందనో నేను చెప్పలేదు. వారికి ఎన్‌టి రామారావు గారి పేరు చెప్పుకునేటువంటి అర్హత ఉందా? ఎన్‌టి రామారావు గారిని వారు ఒక వైపు చెప్పులతో కొట్టారు, బజారుకు ఈడ్చారు. చెప్పులు వేశారు. అలాంటిది వారు ఎన్‌టి రామారావును గురించి అలా మాట్లాడితే ఎలా అధ్యక్షా?

( అంతరాయం )

ఛైర్మన్ : మీరు సబ్జెక్టు మీద మాట్లాడండి. విమర్శలు ఉండకూడదు. ఆ విధంగా మాట్లాడండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఎన్.టి. రామారావు గారు రాక ముందు ఈ రాష్ట్రంలో 400 రూపాయలు ఇచ్చి ఒక అర బస్తా బియ్యం ఇచ్చి గుడిసెలు వేయించిన పార్టీ కాంగ్రెసు పార్టీ. అది ఇళ్లు కట్టించిన పార్టీ కాదు. ఇది ఈ రోజు ప్రజలందరికీ తెలుసు. ఆ రోజు రూ. 6 వేలతో ప్రారంభించి , ఈ రోజు రూ. 25 వేల వరకూ ఇస్తున్నది భారత్ కాదు. తెలుగుదేశం పార్టీ ఎన్‌టి రామారావు గారు ఇప్పించింది. ఇంకెవరో ఇచ్చింది కాదు.

ఇందిరా గాంధీ గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు, వారు బట్టలు మార్చుకునేందుకు గెస్టు హౌస్ కూడా లేని పరిస్థితి కాంగ్రెసు ప్రభుత్వానిది. మరి అలాంటి వారు ఇప్పుడు తాము ఇళ్లను కట్టించామని చెబుతున్నారు. ఆ చెప్పే అధికారం వారికి ఎక్కడ ఉందని అడుగుతున్నాను ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఇందిరా గాంధీ గారు వస్తే అకామిడేషన్ ఉందో లేదో తెలియదు. అయినా ఆ విషయాలను గూర్చి ఇప్పుడు వారు చెబుతున్నారు. ఎన్‌టి రామారావు గారికి జరిగిన సంగతులు ఇక్కడ మనం అందరం చూశాము. వారు చెప్పేది పేపర్లలో రాసింది వినడం తప్ప చూసింది , మరొకటి కాదు.

అధ్యక్షా, హౌసింగ్ విషయంలో కూడా గతంలో శివాజీ గారో, ఎవరో సభ్యులు రెయిజ్ చేశారు. మెరక ప్రాంతంలో లెవెల్ చేయడం, తదితరాల గురించి రూ. 25 వేలు ఉందని, వారు చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు దానికి కూడా

ఒప్పుకున్నారు.  మెరక ప్రాంతంలో సైతం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చోట్ల సరిచేసేందుకు ఒప్పుకుంది. అలాగే, మెరక ప్రాంతాలలో అవసరమైన లెవెల్ చేయడానికి , కావలసిన విధంగా డబ్బు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

అంతేకాదు, అంతకు ముందు ఆ కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఒక్కరికే ఇల్లు ఇచ్చే వారు. అందరికీ ఇల్లు ఇచ్చిన పాపాన ఆ ప్రభుత్వం పోలేదు. ఇప్పుడు ఆ పద్ధతి కాదు. వివాహం అయిన భార్యాభర్తలు అందరికీ, రెండు, మూడు సంసారాలు గానీ ఉంటే ఎంత మంది ఉంటే అంత మందికీ ఆ నాడు ఇళ్లు ఇచ్చే వారు కాదు. ఇప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇళ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

పెంక్షన్సు విషయంలో ఎవరైనా చనిపోతే ఇచ్చారు తప్ప కొత్తగా శాంక్షన్ చేయలేదు. అ నాడు రూ. 75 మాత్రమే ఇచ్చేవారు. ఈ రోజు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెంక్షనును రూ. 100 చేయడం జరిగింది. రేపు ఏప్రిల్ 1 వ తేదీ, 2005 నుండి దానిని రూ. 125 కి పెంచబోతున్నాము. అది కూడా కులాలు, మతాలు వివక్ష లేకుండా పేదలందరికీ ఇవ్వడం జరుగుతుంది.

ఇక పోతే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ కూడా కుల మతాల వివక్ష లేకుండా వృద్ధాప్య పెంక్షన్సు ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది.

అభాగ్యులైన వితంతువులు 18 సంవత్సరాలు పైన ఉన్న వారందరికీ రూ. 125 ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాగే వీవర్సుకు, ఫిజికల్లీ హ్యాండీ కాప్డ్‌కు కూడా ఈ పెంక్షన్ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ స్త్రీ లు చాలా గ్రామాలలో లావెట్రీస్ విషయంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిజంగానే ఇది చాలా అవమాన కరం, చాలా మంది అభాగ్యులు ఎప్పుడు రాత్రి 7, 8 గంటలు అవుతుందా అని ఎదురు చూసి బయటకు వెళ్లేందుకు ఎదురు చూస్తూ ఉన్న పరిస్థితి ఉంది. ఆ విషయాలను గ్రహించిన ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి గారు , ప్రభుత్వం కట్టించి ఇచ్చే ప్రతి ఇంటికీ ఒక లావెట్రీని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో నిర్ణయం చేపట్టడం జరిగింది. ఇందులో కూడా కుల, మత వివక్ష ఏమీ లేకుండా అందరికీ ఈ విధంగా ఏర్పాటు చేస్తున్నారని కూడా మనవి చేస్తున్నాను.

ఇక రోడ్సు విషయంలో, చాలా గ్రామాలలో రోడ్లు సరిగా లేవు. పంచాయతీ హెడ్ క్వార్టర్సులో బిటి రోడ్సు వేయాలని, కనెక్టెడ్ ప్రాంతాల గ్రామాలలో ఒక డబ్ల్యుపిఎమ్ రోడ్డు వేయాలన్న నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది.

ఇక హెల్త్ విషయంలో చాలా చోట్ల హాస్పటల్సు ఉన్నాయి. కానీ అందులో అవసరమైన తగిన స్టాఫ్ లేరు. మందులు లేవు. కొన్ని చోట్ల రూమ్సు కూడా లేవు. అక్కడ సూర్య చంద్రులు నివాసం చేస్తున్నారు. అలాంటి చోట రూములను కట్టాలని, అలాగే మందులను, స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అలాగే ఎయిడ్స్ రోగానికి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం, స్త్రీలలో అవేర్‌నెస్ క్రియేట్ చేయాలన్న ఉద్దేశ్యంతో కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది.

ప్రైయిమరీ ఎడ్యుకేషన్ విషయంలో స్కూల్సు సరిగా లేకపోవడం , స్టాఫ్ రేషియో ప్రకారం లేకపోవడం, తరగతి గదులు లేకపోవడం వంటి విషయాలను ప్రభుత్వం గమనించి స్కూల్సులో గదులను ఏర్పాటు చేయడం, రేషియో ప్రకారం టీచర్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే , ఎలక్ట్రిసిటీ విషయంలో గత ప్రభుత్వం రూ. 400 వసూలు చేస్తే, ఈ ప్రభుత్వం కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్క ఇంటికీ రూ. 100 తో కరెంటు కనెక్షను ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

చాలా చోట్ల ప్రభుత్వం బోర్ వెల్సు వేయడం జరిగింది. అయితే ఆ వెల్సులో నీళ్లు లేవు. నేడు నీరు లేని పరిస్థితులు అక్కడ ఉన్నాయి. ప్రతి మనిషికీ మినిమం 40 లీటర్సు నీరు అవసరమని, దానిని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నది. అందుకు తగు చర్యలు తీసుకుంటున్నది. ఇటువంటి మంచి కార్యక్రమాలకు, మహత్తర కార్యక్రమాలకు మీ అందరూ సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాను. ఏదో విమర్శించాలి కదా అని విమర్శించడం మంచిది కాదు.

సభ్యులు శివాజీ గారు చెప్పినట్లుగా గ్రామాలకు సంబంధించి రెండు సంవత్సరాలలో ఎస్‌జిఆర్‌పై ఫండ్సు, ఎస్ఎల్‌బిసి ఫండ్సు వస్తాయి. వాటి ప్రకారం కార్యక్రమాలను తీసుకోవడం, పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రూ. 4000 కోట్లు సంపాదించడం అంత సులభమైన కార్యక్రమం కాదు. అయినా ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు రూ. 72 వేల కోట్లు రకరకాలుగా తెప్పించి , 65 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకు రావాలన్న సదుద్దేశ్యంతో , దృఢ సంకల్పంతో, కఠోర దీక్షతో పని చేస్తున్నారు. రూ. 4 వేల కోట్ల కొరకు వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ సంవత్సరం రేపు ఏప్రిల్ మాసంలో అప్పుడే రూ. 1500 కోట్లు ఏ విధంగా తీసుకు రావాలని ఆలోచించి, ఏ విధంగా దానిని సమకూర్చాలన్న విషయమై వారు ప్రయత్నాలు చేస్తున్నారు. చాలా వరకు సఫలీకృతమయ్యే అంచనాలు వారి వద్ద ఉన్నాయి. ఊహలు, గాలిలో విహరిస్తూ వారు చేయడం లేదు. ఫిజికల్‌గా, మెంటల్ సౌండ్ తో ఏవిధంగా ఉంటే బాగుంటుందో, ఏ విధంగా చేయాలో ఆలోచించి, ఆ విధంగా చేయాలన్న ఆలోచనతో వారు చేస్తున్నారు. మీరు ఇందులో సంశయించవలసి అవసరం లేదని మనవి చేస్తున్నాను. అలాగే పంచాయతీ రాజ్ విషయంలో కూడా.

మ.1.40

పంచాయితీలకు 73,74 ఎమెండ్‌మెంటు ప్రకారం అధికారాలు ఇవ్వవలసిన అవసరం వున్నది. ఆ పద్ధతిలో ముందుకు కొనసాగుతున్నాము. ఇప్పటికే ప్లానింగ్ బోర్డు పెట్టాము. పోయిన అసెంబ్లీలో ఆమోదించడం కూడా జరిగింది. ఈ పనులు అన్నీ కూడా మేము గ్రామ సభలలోపెట్టి అక్కడ అర్హులైన వారికి అందచేయడం జరుగుతుంది. సౌకర్యాలు కల్పుచేస్తాము తప్పా, కాంగ్రెస్ వాడా, నా వాడా, నా ఫాలోయర్‌రా అనేటటువంటి పద్ధతిలో కొనసాగదు. గతంలో ప్రభుత్వం అలా చేసింది. ఇవాళ ఈ ప్రభుత్వం ఆ రకంగా లేదు. ప్రతి కార్యక్రమం కూడా గ్రామ సభలో పెట్టి ఐడింటిఫై చేసి ఎవరైనా తప్పు చేస్తే ఆ సర్పంచి అక్కడ అధికారులు, వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఖచ్చితంగా గ్రామ సభలో పెట్టి గ్రామ పంచాయితీల ద్వారానే ఈ కార్యక్రమాలు అన్ని కూడా చేస్తామని మరొకమారు మీ ద్వారా వారికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం .

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్ష, ఒక కొత్త స్కీమ్ పెడతామని చెప్పి ప్రభుత్వం ఇదివరకే ప్రకటన చేశారు. దీంట్లో ఒకసారి చూస్తే ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు వుంటే వాళ్లు ఒక స్థాయికి వెళ్లి స్కూలుకు వెళ్లడం అది అంతా చేస్తావుంటే ఆ

కుటుంబ పెద్దకు ఒక ఆలోచన వచ్చింది, మీ ముగ్గురు కడుపు నిండా భోజనం చేయడంలేదు మామూలుగా ఉన్నదాంట్లో సరిదిద్దుకుంటున్నాము, స్కూలు సరిగాపోవడం లేదు కనుక నేను ఒక్కొక్కరిని ఒక్కొక్క సంవత్సరం పాటుగా వంతుల వారిగా ముగ్గరికి పెట్టే భోజనం ఒక్కరికే భోజనం పెట్టి ఆ ఒక్కరినే చదివిస్తా, తరువాత నీ టర్మ్ వస్తుంది అన్నట్లుగా ఒక విధమైన కొత్త ఆలోచన చేసినప్పుడు పంచి పెట్టేదానికి వంతుల వారిగా పెడుతున్నటువంటి ఒక సిస్టమ్. ఈ నాడు గ్రామాలను బాగుపర్చుకోడానికి ప్రభుత్వం చేయవలసినటువంటి కార్యక్రమాలో ఇది ఒక అంతర్ భాగంగా చేస్తున్నాము అనడం ఇది పచ్చి మోసం . మీకు సమగ్రమైన సర్వేలేదని ఈ యొక్క నోట్‌లోనే చెబుతున్నారు. మీకు ఎన్ని ఇళ్లు అవసరం వున్నదో తెలియదు, ఏ గ్రామాల్లో మంచి నీటి కార్యక్రమాలు ఉన్నాయో మీకు తెలియదు. ఎంతమందికి పింఛన్లు అవసరం ఉన్నాయో మీకు తెలియదు. ఇవి ఏమి తెలియకుండా వీటిని మాత్రం మీరు మొదటగా వంతుల వారిగా మేము చేస్తామని చెప్పడానికి కారణం ఏమంటే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టకొని ఏదో రకంగాఒక కొత్త పేరు పెట్టుకొని చేయాలనే దురాలోచన తప్ప ఇంత కంటే ఏమి లేదు. మీయొక్క సెలక్షన్ క్రైటేరియా ఏమిటి? మీరు పూర్తిగా పార్టీ బేసెస్‌లో కాంగ్రేస్ పార్టీ వాళ్లే . మా నియోజక వర్గమే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన గ్రామ సర్పంచులనే తీసుకుంటున్నారు. కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను. మీద గ్గర ఎక్కడ నుంచి నిధులు వస్తాయి ? అన్నీ నిధులు ఒకే దగ్గరకు చేర్చి కొత్తగా చేసింది కాబట్టి ఉన్న నిధులు అన్ని వంతుల వారిగా తీసుకోడానికి చేస్తున్న ప్రయత్నం . కనుక దీంట్లో కంప్లీట్‌గా పొలిటికల్ బేసెస్‌లో సెలక్షన్ చేస్తున్నారు.

డా.ఎన్. జనార్దనరెడ్డి:అధ్యక్షా, గతంలో నేను మంత్రిగా చేశాను రూరల్ డెవలప్‌మెంటులో నాన్‌ప్లాన్ 1158 కోట్ల రూపాయలు,ప్లాన్ క్రింద 1049 కోట్ల రూపాయలు, హౌసింగ్ నాన్ ప్లాన్ 379 కోట్ల రూపాయలు, ప్లాన్‌లో 423 కోట్ల రూపాయలు, అర్బన్ డెవలప్‌మెంటులో నాన్‌ప్లాన్ 502 కోట్ల రూపాయలు వుంటే ప్లాన్ 915 కోట్ల రూపాయలు, వాటర్ సప్లయికి నాన్ ప్లాన్ 65 కోట్ల రూపాయలువుంటే ప్లాన్ 393 కోట్ల రూపాయలు ఉన్నాయి సోషల్ సెక్యూరిటి నాన్‌ప్లాన్ 64 కోట్ల రుపాయలు వుంటే ప్లాన్‌లో 502 కోట్ల రూపాయలు ఉన్నాయి. 3282 కోట్ల రూపాయలు మాత్రమే ప్లాన్‌లో వుంటే ఈ మూడు సంవత్సరాల లోపు ఎక్కడ నుంచి 23 వేల కోట్ల రూపాయలు సంపాదిస్తారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లేని డబ్బులు ఉన్నాయని చూపించి తిమ్మినిబొమ్మని చేస్తున్నారు. పెన్షన్సుకు వాళ్లు చెప్పింది వయోపరిమితి లేకుండా వితంతువులకు పెన్షన్సు వార్షిక ఆదాయం 1800 రూపాయలు అన్నారు. పూర్తిగా మిగిలిన గ్రామాలో బిచ్చం ఎత్తుకొనే వాళ్లకే పెన్షన్సు ఇస్తాము వేరే వాళ్లకి ఇవ్వమని ఆ విధంగా వున్నది. వృద్ధాప్య పెన్షన్సు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పెంచి ఇచ్చినాము. ఈ పెన్షన్సు గ్రామల్లో పరిమితం చేస్తే మిగిలిన గ్రామల్లో వృద్దులంతా బిచ్చం ఎత్తుకోవాలి. ఈ విధంగా ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుంది మీరు ఆలోచించండి కేవలం ఇవి ఎన్నికలు కోసం ఆదర్శవంతం కాకుండా అన్యాయంగా వీళ్ల యొక్క సెలక్షన్సు ఉన్నాయి.

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, మిత్రులు జనార్దనరెడ్డిగారు మాట్లాడుతున్నప్పుడు రెండు విషయాలు ప్రస్తావన చేశారు. పెద్ద ప్రణాళిక పెట్టు కున్నారు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయని అది రిలవెంటు ప్రశ్న. ఈ కార్యక్రమాలు రాజకీయ లబ్దికోసం అంటున్నారు. మంచి పనిచేస్తే రాజకీయ ప్రయోజనం కలసి రావడం అనేది పరిపాటి, మీకు ప్రయోజనం రాకుడదు మంచి పనిచేసినా వెంటరాబకండి ఏ పార్టీ కూడా చెప్పదు. ఫైనాన్సుగా నేను జనార్దనరెడ్డిగారికి ఒక మాట గుర్తు చేస్తున్నాను. గతంలో చంద్రబాబునాయుడు గారు విజన్ 2020 డాక్యుమెంటు తయారు చేసినారు. ఆ ప్రింటు తమరు చూశారో లేదో, నా జన్మలో అంతటిముచ్చటైన వంటి రంగురంగులు పుస్తకం నేను ఎక్కడ చూచి ఎరుగను. టార్గెట్ ఏమి చెప్పారు, 2020 లోపల స్టాండర్డు ప్రైస్ ప్రకారంగా 37 లక్షల కోట్లరూపాయలు ఖర్చు పెడితే , మిగిలిన ప్రైస్ రైజ్ చూసుకుంటే 74 లక్షల కోట్ల రూపాయలు కావాలి. అప్పుడు ఎవరో అడిగారు ఏమయ్యా ఇంత డబ్బు ఎక్కడ నుంచి మీరు తెస్తారని, వేర్ దేరీజ్ విల్ దేర్‌జ్ వే కాబట్టి జనార్దనరెడ్డిగారు మీరు 74 లక్షల కోట్ల రూపాయలు తేగల్గిన సత్తావుంటే మా ముఖ్యమంత్రిగారు, మాకు ఒక 23 వేల కోట్ల రూపాయలలో 19 వేల కోట్ల రూపాయలు రెడీగా వుంటే 4 వేల కోట్ల రూపాయలు తేలేమా,మీకు ఆ సందేహం అక్కరలేదు. ఒక చిత్తశుద్దితో కార్యక్రమం తీసుకున్నాము, ఆ కార్యక్రమంలో లోపాలు వుంటే చెప్పండి.

మ.1.50

డబ్బులకు సంబంధించినంతవరకు ఇబ్బందిలేకుండా డబ్బు ప్రొవైడ్ చేయగలుగుతాము. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి డబ్బు ఎక్కడనుండి తెస్తారని అన్నారు. మీ పీరియడ్‌లో ఇరిగేషన్‌కు ఎంత ఖర్చు అయినది, ఇప్పుడు ఎంత ఖర్చవుతున్నది అనే లోతుల్లోకి వెళితే ఇబ్బందిపడతారు. మేము కూడా బడ్జెట్‌లో ఎంత ఖర్చుపెడుతున్నామనేది చూస్తున్నారు. మేము ఒక కార్యక్రమం తీసుకున్నాము, దానికి కావలసిన రిసోర్సెస్ మొబిలైజ్ చేసుకోవటంపై మా ప్రభుత్వానికి, సభ్యులకు ఒక అవగాహన, ఆలోచన ఉన్నది. మేమేమీ అనాలోచితంగా అంచనాలను వేయటంలేదు. ఈ విషయంలో మీకెటువంటి సందేహం అవసరంలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ర్యాంకింగ్‌ద్వారా ఎంపిక చే స్తే ప్రయోజనం చేకూరుతుంది, ర్యాంకింగ్ లేకపోవటంవలన అవస్థలపాలవుతామంటే ప్రభుత్వం ఆ దిశలో ఆలోచించటం లేదు. ఒక్కసారి పరిశీలించాలని కోరుతున్నాను. మీరు ఎంపికచేసిన దళితవాడలనుండి ప్రారంభించి ప్రయోజనం తీసుకోండి. ఈనాడు పత్రికల్లో వచ్చిన విషయాలు చూస్తే మనం మోడల్‌గా చేసినచోట దళితవాడలు ఉత్తగా ఉన్నట్లు విమర్శ వచ్చింది. అది సరికాదు. ఆ విమర్శ రాకుండా చూడటానికై దళితవాడలకు ప్రయారిటీ ఇచ్చి ఏ పనైనా దళితవాడలనుండి ప్రారంభించి దానిని పూర్తిచేస్తే ప్రయోజనం ఉంటుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎమ్.డి.ఓ.లు ఏవైనా సూచనలు చేస్తే ఇంకా ఇంతకంటే ఎక్కువ ఇబ్బందులున్న గ్రామాలుంటే మండలానికి ఒకటి, రెండు తీసుకోండి. రాజీవ్‌పల్లెబాటలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి. ఉన్నత స్థానంనుండి వచ్చిన వాగ్దానాలు కాబట్టి వాటిని నెరవేర్చేందుకు ప్రయత్నించాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, వీటిలో వివక్షత లేదు. మూడు సంవత్సరాలు రాష్ట్రంలో ఉన్నటువంటి పల్లెసీమలను అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో ముందుకుపోతున్నాము కాబట్టి ఇందులో ముందు, వెనుక అనేదాంట్లో మాకు ప్రాధాన్యం లేదు. నరసింహయ్యగారు పేర్కొన్నటువంటి దళితవాడలు అనే పేరు కూడా మేము పెట్టుకున్న ప్రోగ్రామ్‌లో స్పష్టంగా ఉన్నది. దానిగురించి ఆలోచించవలసిన అవసరం లేదు. ఈ కార్యక్రమాలన్నీ నూటికి నూరుపాళ్లు మన గ్రామసభలలోనే పెట్టి సెలెక్ట్ చేయటం జరుగుతుంది. కాబట్టి ఎవరికీ అన్యాయం జరగదు. కనుక ఇది అభ్యంతరకరంగా ఉండవలసిన అవసరం లేదు. చాలా స్పష్టంగా ఉన్నది. ఎలక్షన్స్ కోసం చేస్తున్నామని అంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా అదే మాట మాట్లాడుతున్నారు. అల్టిమేట్‌గా ఎలక్షన్స్ కోసమే చేస్తున్నామంటున్నారు. ఎన్నో కష్టాలకు ఓర్చి మంచి కార్యక్రమాలు తీసుకుంటున్నాము. మరలా వచ్చే ఎలక్షన్స్‌లో దిగ్విజయాన్ని సొంతంచేసుకునేవరకు ఇటువంటి మంచి కార్యక్రమాలను కొనసాగించాలనుకుంటున్నాము. రేషన్‌కార్డ్‌ల పంపిణీ తీసుకున్నప్పుడు ఎలక్షన్స్ కోసం చేశామన్నారు. ఈరోజుకు కార్డ్‌లు ఇస్తున్నాము. ఇంకా మునిసిపల్ ఎలక్షన్స్ జరుగుతున్నాయా? ఈ ప్రభుత్వం చెప్పింది చేసే ప్రభుత్వం. ఊరకనే మొసలి కన్నీరు కార్చే ప్రభుత్వం కాదు. గతంలో వారు అటువంటి కార్యక్రమాలు చేశారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లాకు వచ్చి రెండుమార్లు హంద్రీ-నీవాకు ఫౌండేషన్ వేశారు. ఏమైనది? అది అట్లాగే ఉండిపోయింది. మరల మా ముఖ్యమంత్రిగారు వచ్చి వాటి ప్రక్కన మరొక ఫౌండేషన్ స్టోన్ వేయటమేకాకుండా ఈరోజు పనులు జరుగుతున్నాయి. ఏ కార్యక్రమమైనా అనాలోచితంగా చెప్పేది లేదు. చెబితే చేస్తాము. అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే సదుద్దేశ్యంతో చేస్తున్నాము. ముందు, వెనుక అనే మాట ఉన్నది తప్ప మరొకటి కాదు. మూడు సంవత్సరాల్లో అన్ని గ్రామాల్లో సంపూర్ణమైన అభివృద్ధి సాధించాలనే కృతనిశ్చయంతో ఉన్నాము. మా ముఖ్యమంత్రిగారు కృతనిశ్చయంతో ఉన్నారు. వారు ఖచ్చితంగా ఆ కార్యక్రమం చేస్తారని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

## ప్రకటన

## శాసన సభ్యులు శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ అరెస్టు, విడుదల గురించి

I am to announce to the House that Sri R. Ravindra Kumar, MLA, was arrested at 12-10 hrs. on 19-12-2005, vide Crime N0. 310/05, under Section-151 CrPC, at Guntur Police Station, while the Member along with others was attempting to take out an unauthorized rally.  Later, he was released on pbail on the same day.

---

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## గ్రామీణ ప్రాంతాలు, పురపాలక ప్రాంతలలో ఆదర్శవంత సమగ్ర నోడల్ అభివృద్ధిని (ఇందిరమ్మ) గురించి

(కొనసాగింపు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:  అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో చేపట్టబోయే పథకానికి ఎటువంటి గైడ్‌లైన్స్ లేవు. ప్రత్యేకంగా రాజకీయ దురుద్దేశ్యంతో కొన్ని గ్రామాలను విడగొట్టి మిగిలిన గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా వాటిని నిర్వీర్యంచేస్తూ తమకు ఇష్టమైన గ్రామాలను, తమ పార్టీకి సంబంధించిన గ్రామాలను సెలెక్ట్‌చేసుకుని అక్కడ మాత్రం తమ పార్టీ కార్యకర్తలకు లాభం కలిగించేందుకై రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న కార్యక్రమమే ఇది. ఇప్పటికైనా లోకల్‌బాడీస్‌కు నిధులు ఇవ్వాలి, గ్రామపంచాయితీలకు నిధులు ఇవ్వాలి.  అన్ని గ్రామపంచాయితీలకు నిధులిచ్చి వాటిని బలోపేతం చేయవలసిన ప్రభుత్వం దానిని ప్రక్కకుపెట్టి పూర్తిగా సెంట్రలైజ్ చేయటానికి ప్రయత్నిస్తున్నది. It is not the decentralisation, it is the centralisation of powers. గ్రామాలను సెలెక్ట్‌చేసేవారు ఎమ్.ఎల్.ఎ.లు, మంత్రులు. ఈవిధానాన్ని మేము తీవ్రంగా నిరసిస్తున్నాము.  ప్రభుత్వం ఎంత చెప్పినప్పటికీ విన్పించుకోకుండా మొండి వైఖరితో అన్‌డెమొక్రటిక్‌గా, స్థానికసంస్థల ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా నిర్ణయాలను తీసుకుని రాజకీయలబ్ది పొందాలనే దురాలోచనతో చూస్తున్నది కాబట్టి ఆ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

CHAIRMAN:  The House is adjourned to meet again at 8.30 AM tomorrow i.e., 13th December, 2005.

**(The House then adjourned at 1-56 PM, to meet again at 8-30 AM on Tuesday, the 13th of December 2005)**

---